# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శుక్రవారము , మార్చి 28, 2003

11వ శా. స. X స. వాల్యూం -- V నంబరు --5

శక సంవత్సరము - 1925, చైత్రం - 7

**FRIDAY, THE 28th MARCH, 2003**
**11 L.A. X S. VOL-- V No. - 5**
**7 - Chaitra , 1925 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| | | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| | | |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| | | |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| | | |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పదవ సమావేశము )
**శుక్రవారము, మార్చి 28, 2003**
**సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

**విషయ సూచిక**

1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము –1)
5. జీరో అవర్
6. అర్జీల సమర్పణ

7. స్పెషల్ మెన్షన్

8. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

    1. విజయనగరం జిల్లాలో తోటపల్లి రిజర్వాయరు నిర్మాణం గురించి
    2. రాష్ట్రంలో ప్రధానమంత్రి గ్రామీణసడక్ యోజన పథకం అమలు గురించి

9. 2003 – 2003వ సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | |
|---|---|---|
| అభ్యర్థన సెం. XXIV (24) | – | అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం |
| అభ్యర్థన సెం. XXI (21) | – | సాంఘిక సంక్షేమం |
| అభ్యర్థన సెం. XVIII (18) | – | గృహ నిర్మాణం |
| అభ్యర్థన సెం. XXII(22) | – | గిరిజన సంక్షేమం |
| అభ్యర్థన సెం. XXIII(23) | – | వెనుక బడిన తరగతుల సంక్షేమం |
| అభ్యర్థన సెం. XXV(25) | – | మహిళ, శిశు, వికలాంగుల సంక్షేమం |
| అభ్యర్థన సెం. V(5) | – | రెవిన్యూ, రిజిస్ట్రేషను మరియు సహాయం |
| అభ్యర్థన సెం. X(10) | – | హోం శాఖ నిర్వహణ |
| అభ్యర్థన సెం. VI(6) | – | ఆబ్కారీ శాఖ నిర్వహణ |
| అభ్యర్థన సెం. VII(7) | – | వాణిజ్య పన్నుల శాఖ నిర్వహణ |
| అభ్యర్థన సెం. VIII(8) | – | రవాణా శాఖ నిర్వహణ |
| అభ్యర్థన సెం. XXXI(31) | – | పంచాయితీరాజ్ |
| అభ్యర్థన సెం. XXXII(32) | – | గ్రామీణాభివృద్ధి |
| అభ్యర్థన సెం. XVII(17) | – | పురపాలన, పట్టణాభివృద్ధి |
| అభ్యర్థన సెం. XIII(13) | – | ఉన్నత విద్య |
| అభ్యర్థన సెం. XVI(16) | – | వైద్య, ఆరోగ్యములు |
| అభ్యర్థన సెం. XII(12) | – | పాఠశాల విద్య |
| అభ్యర్థన సెం. XIV(14) | – | సాంకేతిక విద్య |
| అభ్యర్థన సెం. XV(15) | – | క్రీడలు, యువజన సేవలు |
| అభ్యర్థన సెం. XXXIX(39) | – | ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు |
| అభ్యర్థన సెం. XXIX(29) | – | అడవులు, శాస్త్ర, ంసాంకేతిక విజ్ఞానములు, పర్యావరణం |
| అభ్యర్థన సెం. XXVI(26) | – | మత సంబంధ దేవాదాయముల నిర్వహణ |
| అభ్యర్థన సెం. XXXVII(37) | – | పర్యాటన, కళా సంస్కృతులు |
| అభ్యర్థన సెం. XXXVI(36) | – | పరిశ్రమలు, వాణిజ్యం |
| అభ్యర్థన సెం. XL(40) | – | ప్రభుత్వ రంగ సంస్థలు |
| అభ్యర్థన సెం. XX(20) | – | కార్మిక, ఉపాధి కల్పన |
| అభ్యర్థన సెం. II(2) | – | గవర్నరు మరియు మంత్రి మండలి |
| అభ్యర్థన సెం. IV(4) | – | సాధారణ పరిపాలన, ఎన్నికలు |
| అభ్యర్థన సెం. XIX(19) | – | సమాచార, పౌర సంబంధాలు |
| అభ్యర్థన సెం. III(3) | – | న్యాయ పాలన |
| అభ్యర్థన సెం. I (1) | – | శాసన మండలి |

అభ్యర్థన నెం. IX(9) – విత్త పాలన, ప్రణాళిక, సర్వేలు, గణాంకములు

(ఆమోదించబడినవి)

10. సభా కార్యక్రమము

11. 2002 – 2003సం.నకు వ్యయపు అనుబంధ అంచనాలు

(ఆమోదించబడినవి)

12. ప్రభుత్వ బిల్లు

2001, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంస్థల డిపాజిటర్ల రక్షణ (సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్ నెం.24/2001 ) (శాసనసభ ఆమోదించిన రూపంలో)

(ఆమోదించబడినది)

13. ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయములు

1. వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి వద్ద థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటు గురించి
2. మహబూబ్‌నగర్ జిల్లాలో పెండింగు సాగునీటి ప్రాజెక్టుల గురించి
3. శ్రీకాకుళం జిల్లా హరిశ్చంద్రాపురం నియోజకవర్గంలోని కొత్తపల్లి, దండుగోపాలపురం గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నూతన భవనాల ఏర్పాటు గురించి

----------

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి (మడకసిర)ః మేడమ్,గ్రామ పంచాయతీలలో అధికార వికేంద్రీకరణ జరగడంలేదు .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య (జనగాం)ః చట్టబద్ధంగా మాకు ఉన్న అవకాశం ఇది . అడుగుతున్నాము .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట)ః మేడమ్, చేనేత కార్మికుల గురించి మేము ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి ః మేడమ్, రాజ్యాంగం 73, 74 సవరణ క్రింద సంక్రమించిన అధికారాలు అమలుచేయడంలేదు . స్థానిక సంస్థలకు రావలసిన అధికారాలు రాష్ట్రప్రభుత్వం వారి గుప్పిట్లో పెట్టుకుంది . డబ్బులు ఇవ్వడంలేదు .

శ్రీ ఎన్ వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు)ః మేడమ్, పంచాయతీ వ్యవస్థను పనికిరాకుండా చేస్తున్నారు .

శ్రీ ఎం ధర్మారావు (హన్మకొండ)ః లక్షలాది చేనేత కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు రాష్ట్రప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుతున్నాము .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి ః అధికారాలు ఇస్తామని స్టేట్‌మెంట్ ఇప్పించండి .

శ్రీ ఎన్ వరదరాజులు రెడ్డి ః ఇది రాజ్యాంగం ఇచ్చిన హక్కు మేడమ్ .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి ః మేడమ్ , పంచాయతీ వ్యవస్థ ద్వారానే సమాజశ్రేయస్సు జరుగుతుంది . అన్ని రాష్ట్రాలు అధికారాలు వారికి ఇస్తుంటే, మన రాష్ట్రప్రభుత్వం తీసుకోవడం న్యాయం కాదు . లక్షలాది స్థానిక సంస్థలలో ఎన్నికయిన ప్రజా ప్రతినిధులు అధికారాలు లేకుండా ఉన్నారు మేడమ్ .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః ప్రతిపక్షం విమర్శిస్తున్నారు అనే వారే చేయవచ్చు కదా, వాళ్లు చేయలేదు కాబట్టి మేము విమర్శిస్తున్నాము .

MADAM SPEAKER: Adjournment Motion given notice of by Dr.Y.S.Rajasekhara Reddy and others regarding not delegating powers to the Local Bodies till today and another Adjournment Motion given notice of by Sri N.Indrasena Reddy and others regarding various problems of handloom workers in the State have been disallowed.

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి ః డిసెలౌ చేస్తే చేశారు గానీ ఇది చాలా ముఖ్యమైనది . కాంట్రవర్సీ కాదు . అధికార పక్షం వారితో స్టేట్‌మెంట్ ఇప్పించండి .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః రాజ్యాంగం ప్రకారం సంక్రమించిన అధికారాలు ఇవ్వకపోతే ఉల్లంఘన క్రిందకు వస్తుంది . మేము ఎక్కడ మొర పెట్టుకోవాలి .

శ్రీ డి నాగేందర్ (ఆసిఫ్‌నగర్)ః వారికి ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేదు, రాజ్యాంగం మీద నమ్మకం లేదు . శాసనసభ మీద నమ్మకం లేదు . ఏమిటి ఇది ? నిమ్మకు నీరెత్తినట్లు కూర్చున్నారు .

డా ఎన్ జనార్ధన రెడ్డి ః అధ్యక్షా, క్యాబినెట్ సబ్ కమిటీ వేస్తున్నాము . పంచాయతీ రాజ్‌కు చెందిన అన్ని అసోసియేషన్లను పిలిపించి మాట్లాడుతున్నాము . There is no need for any Statement.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాను .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి ః అన్యాయం మేడమ్ .

మేడమ్ స్పీకర్ ః కూర్చోండి ప్లీజ్, చాలా పెద్ద ఎజెండా ఉంది ఈరోజు . ప్లీజ్, కోఆపరేట్ చేయండి . క్వశ్చనవర్‌కు పోదాము .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః హౌస్ ఆర్డరులో లేకుండా ఎట్లా చెబుతారు ?

మేడమ్ స్పీకర్ ః కూర్చుంటే ఆర్డరులో ఉంటుంది . కూర్చోమని చెబితే మీరు కూర్చుంటే ఆర్డరులోకి వస్తుంది .

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్): తమరు కంట్రోల్ చేయాలి మేడమ్ .

మేడమ్ స్పీకర్ : మీరన్నా చెప్పండి .

శ్రీ నోముల నర్సింహయ్య : మీరు చెబితే వినని వాళ్లు లేరు అధికారపక్షం తప్ప .

మేడమ్ స్పీకర్ : క్వశ్చనవర్ ఉంది, రూల్ 304 , 74 ఉంది . ప్రైవేటు మెంబర్స్ బిజినెస్ ఉంది.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## నిర్మాణ రంగంలోని కార్మికుల సంక్షేమం

ప్రశ్న నెం . 271(7570)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య, సున్నం రాజయ్య(భద్రాచలం) – గౌరవనీయులైన కార్మిక, ఫ్యాక్టరీల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచం తెలియజేస్తారా :

అ) ప్రమదాలకు గురయ్యే నిర్మాణ కార్మికులకు సహాయమందించడానికి ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని వారి సంక్షేమాన్ని పెంపొందించేందుకు సమగ్ర శాసనాన్ని తీసుకువచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందా ?
ఆ) అయితే, వాటి వివరాలేమిటి ?

కార్మిక, ఫ్యాక్టరీల శాఖ మంత్రి (శ్రీ పి బాబూ మోహన్):

అ) అవునండీ .
ఆ) ఇది భవిష్యనిధి , పింఛను, గ్రాట్యుటీ, ప్రమాదభీమా, ఆరోగ్య భీమా, తాత్కాలిక నిరుద్యోగ భృతి మొదలైనవి చేరివున్న పథకాలకు వీలు కల్పిస్తున్నది .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, తమరిద్వారా మనవిచేసేది ఏమిటంటే, మంత్రిగారు సమాధానం చెబుతూ, It provides for Schemes which include Provident Fund, Pension and Gratuity, Accident insurance, Health insurance, temporary unemployment allowance, etc. దయచేసి తమరిద్వారా కోరేది దీనికితోడుగా ఒక సమగ్రచట్టం చేయాలనే విషయం వాస్తవమా అన్నాను . దానికి సమాధానం చెప్పలేదు .
ఉ.8.40

రెండోది, వీరు ఏవేవో చెప్పారు. అనేక విషయాలను చెప్పారు. కాని నాకేమీ కనపడలేదు, ఎక్కడా చూడలేదు. అటువంటి వారికి ఇచ్చిన దాఖలాలు లేవు. రాష్ట్రవ్యాప్తంగా ఎంత మందికి ఇచ్చారో దయచేసి చెప్పమని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.బాబూ మోహన్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఎంతమందికి ఇచ్చారో ఆ దాఖలాలు లేవని అన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు వర్క్‌మెన్స్ కంపెన్సేషన్ యాక్ట్ 1923ని చాలా కాలం నుంచి అమలు చేస్తోంది. దీని ద్వారా గడచిన 3 ఏళ్లలో దాదాపు 133 మంది చనిపోయిన, మరియు గాయపడిన భవన నిర్మాణ కార్మికులకు రు.2,28,29,675/- నష్టపరిహారం ఇప్పించడం జరిగింది. అదే కాకుండా ఇటువంటి వారు ఎక్కడ వున్నారని అడిగారు. దీనికి గాను అన్‌ఆర్గనైజ్డ్ సెక్టార్స్ పథకం క్రింద చేయబోయే చట్టంలో అవి అన్నీ పొందుపరచబోతున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారికి నాకు మంచి మర్యాద ఇవ్వాలనిపిస్తుంది. భద్రత విస్తృతపరచాలి. వారు చాలా గ్లామర్ వున్నవారే, కాదని అనను. మీరు ఇంటర్‌వ్యూ ఇచ్చారు. దాని ప్రకారం ఆ రోజు ఏమన్నారంటే, మేము సమగ్రమైన చట్టాన్ని త్వరలో తీసుకువస్తున్నామని అన్నారు. భద్రత ప్రతి పౌరుని హక్కు, అతని పట్ల తగు విధంగా వ్యవహరించవలసిన బాధ్యత వుందని అన్నారు. ఈ మధ్య కాలంలో, ఒక 10 సంవత్సరాల నుంచి ప్రతి పెద్ద పట్టణంలో విపరీతంగా, ఒక పెద్ద మార్కెట్ ఏర్పడింది. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకూ భవన నిర్మాణ కార్మికులు పని చేస్తున్నారు. అయితే వారు చేతులు ముడుచుకు కూర్చుని, ఉపవాసాలు వుంటున్నారు. దీనికి ఒక సమగ్రమైన చట్టం లేదు.

ఈ స్టేట్‌మెంట్ చూస్తే ఎట్లా వుందంటే, మేము కొత్తదనం తీసుకొస్తామని అంటున్నారు. మంత్రి గారికి గ్లామర్ వుంది. మంత్రిగారికి బాగా తెలుసు. ఇది ఎట్లా వుందంటే, అత్త పాత కుండ పగలగొట్టింది, కోడలు కొత్త కుండ పగలకొట్టింది అన్నట్లుగా వుంది. మీరు కొత్తతనం తీసుకొస్తామని అన్నారు. ఏమిటి ఆ కొత్తతనం ? వారు చెప్పిన రు.2 కోట్లు .....

మేడమ్ స్పీకర్ : ఎప్పుడూ లేడీస్ మీదకే ఎందుకు వెళ్లాలి, మగవారిని గురించి కూడా చెప్పండి. మీకెప్పుడూ అత్తా కోడళ్లే గుర్తుకొస్తారు కాని, మామ, కొడుకు అని చెప్పొచ్చు కదా.

శ్రీ నోముల నర్సింహయ్య : నేను అనేది బాబూ మోహన్ గారు మంత్రి అయిన తరువాత ఏమైనా కొత్తదనం తీసుకొస్తారని అనుకున్నాము. కొత్తదనాన్ని తీసుకొస్తామని చెప్పారు. వారు చెప్పిన ప్రకారం సింగిల్ నయాపైసా కూడా నా ప్రాంతంలో భవన నిర్మాణ కార్మికులకు వచ్చింది లేదు. దాని మీద ఆయన ఏమి చెప్పినా వింటాను. నా నియోజక వర్గంలో 8, 10 మంది చనిపోయారు. ఫలానా వారికి ఇచ్చామని మీరు చెబితే వింటాను. సభను తప్పుదోవ పట్టిస్తే ఎట్లా ? అంత నాన్ సీరియస్‌గా తీసుకుంటే ఎట్లా ?

సమగ్ర చట్టం తీసుకు రావడానికి అసంఘటిత రంగంలో వున్న కార్మికుల గురించి మమ్మల్ని అందరినీ పిలిపించి మీటింగ్ పెట్టారు, సుద్దాల దేవయ్య గారు వున్నపుడు చట్టం తీసుకొస్తామని అన్నారు. గవర్నమెంట్ బిల్ కూడా ఇంట్రడ్యూస్ చేసింది లేదు. చేస్తారా లేదా అనేది చెప్పమనండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు): అధ్యక్షా, భవన నిర్మాణ కార్మికులు అన్‌ఆర్గనైజ్డ్ సెక్టార్‌లో వున్నారు. ఇట్ ఈజ్ ఎ మేజర్ సెక్టార్. అగ్రికల్చర్ కూలీల తరువాత ఈ భవన నిర్మాణ కార్మికులే అధిక సంఖ్యలో వున్నారు. 1998లోనే కేంద్ర ప్రభుత్వం ఈ బిల్డింగ్ వర్కర్స్ గురించి చట్టం తీసుకొచ్చిన మాట వాస్తవమేనా ? 5 సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం ఒక చట్టం తీసుకువస్తే, ఇంత వరకూ రాష్ట్ర ప్రభుత్వం దానిని ఎడాప్ట్ చేసారా లేదా ? దాని క్రింద రూల్స్ ఫ్రేమ్ చేసారా అని మంత్రి గారిని అడుగుతున్నాను. మంత్రి గారు ఇంత వరకూ దగ్గర దగ్గర రు.2 కోట్లు కంపెన్సేషన్ క్రింద సుమారు 100 మంది భవన నిర్మాణ కార్మికులకు పే చేసామని చెప్పారు. ఏ చట్టం క్రింద ఇప్పటివరకూ కంపెనేషన్ పే చేసారు ? ఎక్కడ నుంచి తీసుకొచ్చి పే చేసారు ?

ఎందుకంటే, ఈ భవన నిర్మాణ కార్మికులకు సంబంధించి త్వరలోనే చట్టం తీసుకొస్తామని మంత్రిగారు సభలో స్పష్టంగా చెప్పారు. ఇప్పుడు పే చేసిన అమౌంట్ ఏ చట్టం క్రింద, ఎక్కడ నుంచి తీసుకొచ్చి పే చేసారని అడుగుతున్నాను. ఇప్పటిదాకా లక్షలాది మంది రాష్ట్రంలో పని చేసున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి సుమారు 20, 30 కి.మీ. దూరం వుండే ప్రాంతాలకు వలస వచ్చి పనులు చేస్తున్నారు. పట్టణ ప్రాంతాలలో ఈజీగా ఎంప్లాయ్‌మెంట్ దొరికే రంగం కన్‌స్ట్రక్షన్ వర్క్. అటువంటి మేజర్ సెక్టార్‌లో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు ఇప్పటివరకూ సోషల్ సెక్యూరిటీ ఏమీ లేదు. ఇప్పటివరకూ ఈ వర్క్‌మెన్స్ కంపెన్సేషన్ యాక్ట్ క్రింద ఎన్ని కేసులు మీ డిపార్ట్‌మెంట్‌లో రిజిస్టర్ అయ్యాయి, ఎంతమందికి పే చేసారు, ఏ ఫండ్ నుంచి, ఎక్కడ నుంచి తీసుకొచ్చి పే చేసారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి వి.సునీతా లక్ష్మారెడ్డి (నర్సపూర్)ః అధ్యక్షా, ప్రైవేటీకరణ పేరుతో కాంట్రాక్ట్ పద్ధతిలో అన్ని రంగాలలో లేబర్‌ను అపాయింట్ చేయడం జరుగుతోంది. అదే విధంగా ఫ్యాక్టరీలలో కూడా ఇటువంటి కాంట్రాక్ట్ పద్ధతిలో కార్మికులను అపాయింట్ చేయడం జరుగుతోంది. ప్రమాదవశాత్తు ఏమైనా యాక్సిడెంట్ పాలైతే వారికి రావలసిన ఇన్‌సూరెన్స్ కాని, ఇ.ఎస్.ఐ. కాని, పెన్షన్స్ కాని, ఎటువంటి బెనిఫిట్స్ కాని రావడం లేదు. అటువంటి వారికి సహాయం చేయడానికి ఎటువంటి చర్యలు ప్రభుత్వం చేపడుతుందని మీ ద్వారా అడుగుతున్నాను. అదే విధంగా ప్రమాదాలు జరగకుండా తీసుకునే ప్రికాషన్స్ ఏమిటి, అవన్నీ తీసుకుంటున్నారా లేదా అనేది సూపర్‌విజన్ వుందా అని మీద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం)ః అధ్యక్షా, ఇప్పుడు అర్బన్ ఏరియాలలో ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అనేది పూర్తి స్థాయిలో ఇస్తున్నది భవన నిర్మాణమే. అటువంటి పరిస్థితులలో షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌లో పని చేస్తున్న వారికి కొన్ని రకాలైన బెనిఫిట్స్ తీసుకు రావడానికి ఒక సమగ్రమైన చట్టాన్ని మనం తీసుకొచ్చేటపుడు భవన నిర్మాణ కార్మికులకు అటువంటి చట్టం ఏమైనా తీసుకురావడానికి అవకాశం వుందా ?

శ్రీ సున్నం రాజయ్య ః అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానం స్పష్టంగా లేదు. ఎందుకంటే, ఈ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులు భవన నిర్మాణ కార్మికులు. లోడింగ్, అన్‌లోడింగ్, మోటార్ ఫీల్డ్‌లలో అనేక మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఈవాళ ఏ ఆధారం లేక పట్టణాలలో కాని, గ్రామాలలో కాని, అన్ని తరగతుల ప్రజానీకం భవన నిర్మాణ కార్మికులుగా పని చేస్తున్నారు. వారికి కాళ్ళూ, చేతులు విరుగుతున్నాయి. నా నియోజకవర్గంలో కాక భూదేవి అనే మహిళ గుంటూరు వెళ్లి పనిచేస్తూ వుంటే కాళ్లు విరిగి చనిపోయింది. ఇంతవరకూ కంపెన్సేషన్ లేదు. అనేక మంది వికలాంగులై చనిపోయారు. దాదాపు 10, 15 మంది వికలాంగులై వున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పష్టమైన సమగ్ర చట్టం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందా అని అడుగుతున్నాను.

శ్రీ ఎం.ధర్మారావు ః అధ్యక్షా, ఈ రోజు దేశ వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. 1998 తరువాత హౌజింగ్‌ను ఇండస్ట్రీగా డిక్లేర్ చేసిన తరువాత ఈ రంగంలో 22 వర్గాల కార్మికులు పనిచేస్తున్నారు. రాళ్లు కొట్టే వారు, రాళ్లు మోసే వారు ఇసుక పట్టే వారు, సిమెంట్ మోసే వారు, స్టీల్ ఇండస్ట్రీలో, ఇట్లా మొత్తం 22 వర్గాలకు చెందిన కార్మికులు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఇంటి నిర్మాణంలో పనిచేస్తూ వుంటే, అనేక సందర్భాలలో అనేక ప్రమాదాలకు గురై కొంతమంది అంగవైకల్యం పొందుతున్నారు. అసంఘటిత రంగంలో వుండే భవన నిర్మాణ కార్మికులకు ప్రత్యేకమైన చట్టం తీసుకొస్తామని చెబుతున్నారు. అదే విధంగా రు.2.28 కోట్లు పే చేసామని మీరు చెబుతున్నారు.

ఈ మొత్తాన్ని ఏ ప్రాతిపదికన, ఏ విధంగా, ఏ రూపంలో చెల్లించారు, ఏ జిల్లాలో ఎంత మందికి చెల్లించారు అనే వివరాలను మంత్రిగారు స్పష్టంగా తెలియజేయాలని కోరుతున్నాను. అదే విధంగా ఈ నిబంధన ఏ విధంగా వర్తిస్తుంది, ఏ కార్మికుడికి ఏ ప్రమాదం జరిగితే ఎవరిని ఎక్కడ ఎప్పుడు అప్రోచ్ అయితే ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నారు, నోడల్ ఏజన్సీ ఏమిటని అడుగుతున్నాను.

శ్రీ పి.బాబూ మోహన్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు నోముల నర్సింహయ్య గారు ఈ ప్రమాదాలకు సంబంధించి డబ్బు ఎప్పుడు పే చేసారు, ఎలా పే చేసారని, నష్టపరిహారం ఎలా ఇప్పించారని అడిగారు. ఇటువంటి విషయాలలో స్పెసిఫిక్ కేస్ ఏమైనా వుంటే, వాటిని గురించి తప్పనిసరిగా చర్యలు తీసుకుని చట్టపరంగా వారికి నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుంది. అలా ఇప్పించిన వాటిని గురించి తమ ద్వారా ఇంతకు ముందు తెలియజేసాను. వర్క్‌మెన్స్ కంపెన్సేషన్ యాక్ట్, 1923 క్రింద నష్టపరిహారం ఇప్పించడం జరుగుతోంది. 2000 సంత్సరంలో 34 మందికి ఈ రాష్ట్రంలో రు.50,70,707 నష్టపరిహారం చెల్లించడం జరిగింది. 2001లో 42 మందికి రు.68,07,689 నష్టపరిహారం చెల్లించడం జరిగింది. 2002లో 57 మందికి రు.1,03,51,279 నష్టపరిహారం ఇప్పించడం జరిగింది.

ఇంకొక 8 మందికి మాత్రం ఇవ్వవలసింది పెండింగ్‌లో వుంది. ఈ రోజు వరకూ జరిగిన ప్రమాదాల విషయంలో ఇంకా ప్రభుత్వ దృష్టికి రానివి ఏమైనా వుంటే, గౌరవ సభ్యులు తెలిపినట్లుగా, నా దృష్టికి తీకుని వస్తే, తప్పనిసరిగా వాటి విషయంలో వెంటనే నష్టపరిహారం చెల్లించే విధంగా యాజమాన్యాలతోనూ, ప్రభుత్వ అధికారులతోనూ మాట్లాడి నష్టపరిహారం చెల్లించబడే విధంగా చర్యలు తీసుకుంటానని సభా ముఖంగా నేను తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు రాజయ్య గారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఏమైనా చట్టం వుందా, జరిగిన ప్రమాదాలకు ఏమీ నష్టపరిహారం ఇవ్వడం లేదని తెలియజేయడం జరిగింది.

ఉ.8.50

గౌరవ సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు 1998లో ఒక చట్టం వచ్చింది, దానిని అమలుపరచడం లేదు, కార్మికులు చాలా ఇబ్బందులలో వున్నారని తెలియజేయడం జరిగింది. ఏ చట్టం క్రింద పే చేసారని అడిగారు. వర్క్‌మెన్స్ కంపెన్సేషన్ యాక్ట్, 1923 క్రింద పే చేసామని చెప్పాను. భవన నిర్మాణ కార్మికులకు అమలు చేసే చట్టం గురించి తెలియజేసాను.

సునీతా లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ, కాంట్రాక్ట్ పద్ధతి మీద నియామకాలు చేస్తున్నారు, ప్రమాదాలు జరుగుతున్నాయి, దాని మీద ఎటువంటి చర్యా తీసుకోవడం లేదని అన్నారు. అప్పల సూర్యనారాయణ గారు భవన నిర్మాణ కార్మికులకు ఏమైనా చట్టం వుంటే బాగుంటుందని తెలియజేసారు. ధర్మారావు గారు మాట్లాడుతూ రాళ్లు కొట్టుకునే వారు చాలా మంది, చాలా వర్గాలలో వున్నారు, ఇటువంటి ప్రమాదాలకు గురవుతున్న వారికి ఏ సదుపాయాలు లేవని తెలియజేయడం జరిగింది.

అయితే భారత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు, వారి నియామకాలకైతేనేమి, క్రమబద్ధీకరణకైతేనేమి, ఉద్యోగ నిబంధనల గురించి ఒక చట్టాన్ని 1996వ సంవత్సరంలో రూపొందించడం జరిగింది. 1998 సంవత్సరంలో దానికి రూల్స్ తయారు చేయగా, 1999వ సంవత్సరంలో మన రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కొన్ని రూల్స్‌ను రూపొందించుకోవడం జరిగింది. 2000 సంవత్సరంలో భారత ప్రభుత్వం అసంఘటిత కార్మికులందరినీ ఒకే సమగ్ర చట్టం క్రిందకు తీసుకురావాలని అంబ్రెల్లా లెజిస్లేషన్‌ను తయారు చేయాలని నేషనల్ లేబర్ కమీషన్‌ను నియమించడం జరిగింది. 2002

సంవత్సరంలో రాష్ట్రంలో గల అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం -- ఇందులో భవన నిర్మాణ కార్మికులు కూడా ఇన్‌క్లూడ్ అయి వున్నారు -- ఒక బిల్‌ను కూడా తయారుచేయడం జరిగింది.

సెకండ్ లేబర్ కమిషన్ సిఫార్సుల కోసం భారత ప్రభుత్వం 2003లో అంటే, ప్రస్తుత సంవత్సరంలో దేశంలోని అసంఘటిత కార్మికులందరి సంక్షేమం కోసం ఒక డ్రాఫ్ట్ బిల్‌ను తయారుచేసి అన్ని రాష్ట్రాల సలహాలూ, సూచనలూ ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది. దీనికి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సమాధానం కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. భవన నిర్మాణ కార్మికులతోపాటు 103 రంగాలలో అసంఘటిత కార్మికులందరి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సూచనలను పంపించడం జరిగింది. ఈ సంవత్సరంలోనే మనం మన జవాబును పంపించడం జరిగింది. భారత ప్రభుత్వం తొందరలోనే అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం ఒక సమగ్రమైన చట్టాన్ని అందించబోతోంది. ఆ చట్టం కేంద్రం ఆమోదం పొందిన వెంటనే రూల్స్ పొందుపరుచుకుని వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలుపరుస్తుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : మేడమ్, నేను లేబర్ మినిస్టర్ గారిని ఇబ్బంది పెట్టను, ప్రొటెస్ట్ కూడా చెయ్యను. కాని వారు తయారు చేసిన రూల్స్ కనీసం తమరి ద్వారా మాకు పంపించమని చెప్పండి. అప్పటి నుండి ఇది ఒక ఇండస్ట్రీ అని అంటున్నారు. దీనిని చూస్తే, ఇంట్లో ఈగల మోత, బయట పల్లకి మోత అన్నట్లుగా వుంది.

శ్రీ పి.బాబూమోహన్ : రూల్స్ తప్పకుండా పంపించడమే కాదు, వారిని చర్చకు కూడా పిలుస్తాము. వారికి తెలిపి, బిల్ తెచ్చి, వారు డిబేట్‌లో పాల్గొన్న తరువాతనే చట్టం తయారు చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి.అశోక్ గజపతి రాజు : పోస్టాఫీస్ క్రింద వాడడం చాలా అన్యాయం మేడమ్.

శ్రీ నోముల నర్సింహయ్య : పోస్టాఫీస్‌లాగ వాడుకోకూడదని మినిస్టర్ గారు అంటున్నారు. ఆయన నోటికి హద్దూ పద్దూ వుండదు. పార్లమెంటరీ ప్రాక్టీసెస్ గురించి చెప్పే అర్హత ఆయనకు వుందా ? నేను డైరక్ట్‌గా ఎట్లా తీసుకుంటాను, మీ ద్వారా తీసుకుంటాను. ఏమైనా అంటే వారికి కోపం వస్తుంది. Let him withdraw those words.

MADAM SPEAKER: I will verify the records.

## పరిశోధనా సంస్థకు హిమాయత్‌సాగర్ సమీపాన భూమి కేటాయింపు

ప్రశ్న నెం.272 (6574)

Sarvasri/ M.V.Mysura Reddy(Kamalapuram), J.C.Diwakar Reddy(Tadipathri), Sambani, Chandra Sekhar(Palair), T.Jeevan Reddy(Jagithyala), P.Ramachandra Reddy(Pileru) and Kanna Lakshminarayana

Will the Minister for Revenue be pleased to state:

a) whether it is a fact that the Government has allotted land near Himayat Sagar Tank to a Research Institute proposed to be set up under the Ministry of Science and Technology to carry out the experiments in respect of diseases besides DNA Tests;

b) if so, whether it is also a fact that permission has been given to set up said institute disregarding Supreme Court Judgment;

c) whether it is also a fact that the chemicals and isotopes largely used in the said experiments and DNA test may pose severe threat to the very existence of the Himayat Sagar Tank; and

d) if so, the action proposed to be taken in this regard?

**MINISTER FOR REVENUE (SRI P.ASHOK GAJAPATHI RAJU):**

a) No Madam.

However, in G.O.Ms.No.93, dt.24-1-2003 Government have alienated land to an extent of Ac.13.00 in Sy.No.17/1, situated at Himayatnagar (V), Moinabad (M) of Ranga Reddy District in favour of Centre for DNA Finger Printing & Diagnostics, Government of India on payment of market value of Rs.3 lakhs per Acre.

b) The Andhra Pradesh Pollution Control Board has not given any permission to the said Research Institute U/s 33 (A) of the Water (P&CP) Amendment Act 1988. Directions were also issued U/s 31(A) of Air (P&CP) Amendment Act 1987 to stop all construction/development activities with immediate effect and issued a notice to that effect on 8-1-2003.

c) The Technical Committee is examining this aspect as to the possibility of Chemicals and isotopes would pose threat to the existence of Osmansagar Tank.

d) U/s 33(A) of the Water (Prevention & Control of Pollution) Amendment Act, 1988 and Section 31 (A) of the Air (Prevention & Control of Pollution) Amendment Act 1987, the APPCB has issued a notice to stop all construction/development activities to the Director, CDFD, Department of Bio-Technology Ministry of Science & Technology, Government of India.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : స్పీకర్ మేడమ్, క్రింది స్థాయిలో ఏమి జరుగుతోందో ప్రభుత్వానికి తెలియడం లేదని చెప్పడానికి ఇదొక మచ్చు తునక అని చెబుతున్నాను. హిమయత్‌సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాలకు కాలుష్యం, ఉప్పు రాకుండా వుండాలని 1996 లోనే రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ఆదేశాలను జారీ చేయడం జరిగింది. సుప్రీం కోర్ట్ ఎటువంటి హొటల్ నిర్మాణాలు చేపట్టకూడదని కూా తీర్పును చెప్పడం జరిగింది.

ఉ.9.00

మంత్రి గారి సమాధానం ప్రకారం. 24.1.03న భూమిని అలియనేట్ చేశారు. 17.12.02న ఈనాడు పత్రికలో బిల్డింగ్ నిర్మాణాలు జరుగుతున్నాయని, కాలుష్యం ఏర్పడుతుందన్న అంశాల గురించి వచ్చింది. ఎవరైనా నిర్మాణాలు జరిపే సందర్భంలో, యాజమాన్య పత్రాలతోబాటు, ప్రాజెక్ట్ రిపోర్టు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారుల నుండి consent for establishment కోసం ధరఖాస్తు చేస్తారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, ఈ పరిశ్రమ ఏర్పాటు చేయబోయే స్థలాన్ని పరిశీలించి, అక్కడ ఉన్న ప్రజల సూచనలను కూడా స్వీకరిస్తారు. అభ్యంతరం లేకపోతే సి.ఎఫ్.ఓ. సర్టిఫికెట్ ఇస్యూ చేస్తారు. మంత్రి గార్కి ఈ విషయాలన్ని తెలుసు. కానీ, 24.1.03న అలియనేట్ చేశారని అన్నారు. 8.1.03న అంటే 14 రోజుల ముందు కన్‌స్ట్రక్షన్ నిలిపివేయమని కాలుష్య బోర్డు వారు నోటీస్ ఇచ్చారు. దీని విషయంలో సమాధానం చెప్పాలి. ఇప్పటికీ అక్కడ నిర్మాణాలు చేసినట్లు ఉంది. భూములను అలియనేట్ చేయకుండానే, కేంద్ర ప్రభుత్వ సంస్థ నిర్మాణాలు చేయవచ్చా. ఇలా జరుగుతుంటే మీ ప్రభుత్వానికి కంట్రోల్ లేనట్లే కదా. భూమిని కబ్జా చేసుకొని నిరా0్మణాలు చేస్తుకోవచ్చు అన్నమాటే కదా. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయినంత మాత్రాన అలియనేట్ చేసుకోకుండా ఎట్లా చేస్తుంది. చట్టాన్ని ఎట్లా ఉల్లంఘిస్తారు. ఈ అధికారులు చర్యలు తీసుకోకుండా, ఈ విధంగా నిర్మాణాలు చేసిన తరువాత, ఎందుకు పర్మిషన్ ఇచ్చారు. పర్మిషన్ తీసుకొని నిర్మాణాలు చేయాలి కదా. రెవెన్యూ అధికారులు ఏమి చేస్తున్నారు? స్థానికంగా ఉండే పొల్యూషన్ కంట్రౌల్ బోర్డు అధికారులు ఏమి చేస్తున్నారు. మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి. నాగేందర్ :- అధ్యక్షా, మంత్రి గారి సమాధానం కాంట్రడిక్టరీగా ఉంది. హిమాయత్ సాగర్‌లో డి.ఎన్.ఏ. సంస్థకి మీరు స్థలాన్ని ఇచ్చారా అంటే, No Madam. However, G.O.No. so and so అంటూ చెప్పారు. కొన్ని గైడ్‌లైన్స్ ఉన్నాయి. వాటర్ ట్యాంకులు, హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్, హుస్సేన్ సాగర్ ప్రాంతాల్లో, ఇటువంటి కెమికల్స్‌కి సంబంధించిన ప్రాజెక్టులు పెట్టినప్పుడు, చాలా ప్రమాదాలకు ప్రజలు గురౌతారన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలి. హిమాయత్ సాగర్ దగ్గర 13 ఎకరాల స్థలం వీరికి ఇస్తూ జి.ఓ. జారీ చేశారు. ఈ జి.ఓ. జారీ చేసే ముందు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారిని సంప్రతించారా? ఇటువంటి నిర్మాణాలు వచ్చినప్పుడు ఆ నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది.

రెండవ విషయమేమంటే, The technical Committee is examining this aspect as to the possibility of chemicals and isotopes would pose threat to the existence of Osmansagar Tank అని క్యాటగారికల్‌గా చెప్పారు. దీని తరువాత నిర్మాణం జరుగుతుంటే, దీనిని ఆపామన్నారు. ఎంత వరకు నిర్మాణం జరిగిందో పరిశీలించడానికి ఈ రోజు మనం వెళ్లి చూద్దాం.

హుస్సేన్ సాగర్ ప్రాంతంలో ఎన్.టి.ఆర్. గార్డెన్ ప్రక్కన ఉన్న 20 ఎకరాల స్థలంలో ఐ మ్యాక్స్ థియేటర్ కి ఇచ్చారు. ఏ చట్ట ప్రకారంగా ఇచ్చారో కూడా మంత్రి గారు చెప్పాలి.

డా.జి. చిన్నారెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, డి.ఎన్.ఏ. ఫింగర్ ప్రింట్స్ కి సబంధించిన ఈ ప్రశ్నకు హోం శాఖ మంత్రి గారు సమాధానం చెపితే బాగుంటుంది. హోం మంత్రి గారు వినాలి. ప్రతి మనిషిలో ఉండే క్యారెక్టర్స్ నలుపు, తెలుపు, పొడుగు, పొట్టి కి సంబంధించిన వాటిని జీన్స్ కంట్రోల్ చేస్తాయి. ఆ జీన్స్ కాన్స్టిట్యూట్ కావడానికి డి.ఎన్.ఏ. మరియు ఆర్.ఎన్.ఏ. లు ప్రధానమైన అంశాలు. ఏదైనా నేరాలు చేసిన నేరస్థులను పట్టుకోడానికి, ఈ డి. ఎన్.ఏ ఫింగర్ ప్రింట్స్ ద్వారా, ఆ వ్యక్తి యొక్క ఐడెంటిటీని గుర్తించే అవకాశం ఉంటుంది. మన రాష్ట్రంలో డి.ఎన్.ఏ. ఫింగర్ ప్రింట్స్‌కి సంబంధించిన సంస్థను ఏర్పాటు చేయడమన్నది గర్వించాల్సిన విషయం. ఈ సంస్థను ఉస్మాన్ సాగర్ వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అది దాదాపు పూర్తి కావస్తోంది. 21.4.2003వ సంవత్సరంలో స్థలం కేటాయించారని చెపుతున్నారు. బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ పనులను ఆపమని 8.1.2003న నోటీస్ ఇచ్చారని చెపుతున్నారు. స్థలం కేటాయించకుండా, 16 రోజుల ముందే కన్‌స్ట్రక్షన్‌ని ఆపమని ఎట్లా చెప్పారు. ఈ వ్యత్యాసం ఎట్లా వస్తోందో క్లారిఫై చేయాలని మంత్రి గార్ని కోరుతున్నాను. నాకు తెలిసినంతవరకు, కెమికల్స్, ఐసోటోప్స్‌లో పొల్యూషన్ ఉండదు. ఇది అనవసరమైన భయం అనుకొంటాను. విదేశాల్లో కూడా అడ్వాన్స్‌డ్ స్టేజ్‌లో ఈ డి.ఎన్.ఏ. ఫింగర్ ప్రింట్స్ కి సబంధించిన సంస్థలు పనిచేస్తున్నాయి. ఈ ఇన్‌స్టిట్యూషన్ మన రాష్ట్రంలో వచ్చేట్లు తప్పకుండా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు :- అధ్యక్షా, ఈ తేదీల్లో వ్యత్యాసం ఎందుకు వచ్చిందని ఒక ఉప ప్రశ్న వేశారు. అడ్వాన్స్‌డ్ పొసెషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి , స్టేట్ గవర్నమెంట్ ఇవ్వడం, తరువాత ఈ ఫార్మాలిటీలు జరగడం వల్ల ఈ వ్యత్యాసం వచ్చిందని తెలియజేస్తున్నాను. అయితే, జి.ఓ.ఎం.ఎస్. నెం.111 మునిస్పల్ అడ్మినిస్ట్రేషన్ తేదీ 8.3.1996లో ఈ catchment area Himayatsagar and Osmansagar. కమిటీ రికమండేషన్‌ని ప్రభుత్వం ఆమోదించింది because to prevent pollution. మైసూరారెడ్డి గారు దీనికి ఇది చేశారని he has referred to it. That aside, దీనికి ఒక ప్రొసీజరు ఉంది. The CDFD Laboratory has filed an application dated 7-3-2003 seeking permission. Now, whether the institution is prestigious or not, that aside nobody wants pollution. That is definite. So, they have applied. The Pollution Control Board has also taken notice of press items. They have interacted with that organisation and they have given notice to stop all constructions and development activities with

immediate effect. I do not think that the Government of India will violate the State Government Acts. They will have to go according to the law of the land.

ఉ. 9.10

This is a technical thing. They will have to go according to the laws of the land. So, I don't envisage any danger from the Government of India. But law will have to take its own course. There has to be public hearing and all that. The danger as I see as an individual is that in the first phase they will generate about 30000 liters of wash. So that wash is the thing that generates the danger. The Government is aware of it. The Pollution Control Board is at it. We don't want pollution of any kind.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు సమాధానం ఎలా ఉందంటే అరటి పండు ఒలిచి నోట్లో పెట్లినట్లు. ఎందుకంటే మంత్రి గారు. అడ్వాన్స్ పొసెషన్ ఇచ్చారని అన్నారు. 1996 లో మీరు ఒక కమిటీ వేశారు. వాళ్లు రికమెండేషన్స్ అప్రూవ్ చేశారు. అప్పుడు అడ్వాన్స్ పొసెషను ఎప్పుడు అడిగారు. ప్రభుత్వానికి అప్పుడు కాలుష్యం ఉంటుందని గుర్తుకు రాలేదా? మీరు వారికి అడ్వాన్సు పొసెషను ఇవ్వడం, గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు వచ్చి బిల్డింగ్స్ కట్టడం ప్రజాధనం దుర్వినియోగం చేయడం కాదా? మీరు ముందే ఇంకొక చోట స్థలం ఎలాట్ చేయవచ్చు కదా? మిత్రులు అన్నట్లుగా ఇది ప్రిస్టేజియస్ ఇన్స్టిట్యూషన్ కావచ్చు , మరోటి కావచ్చు. నేను కాదనడం లేదు. అభివృద్ధికి నిరోధకమని నేను అనడం లేదు . పోయి పోయి, ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ ప్రాంతాలలో, జంటనగరాల వాసులకు మంచి నీటిని సరఫరా చేసే చోట్ల దీనిని చేస్తే బాగుంటుందా? . మీకు ఇంక ఎక్కడా స్థలాలు లేవా? మరి మీకు గైడ్‌లైన్స్ ఉన్నపుడు వారికి అడ్వాన్సు పొసెషన్ ఎందుకు ఇచ్చారు? అది తప్పు కాదా? ప్రభుత్వం పరిస్థితి ఏ విధంగా ఉంది అన్నది తెలియడానికి ఇది ఒక మచ్చుతునక.

శ్రీ పి. అశోక గజపతి రాజు :- గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇన్సిస్టిట్యూషన్స్‌కు మన రాష్ట్రం ఒక్కటే కాదు చాలా రాష్ట్రాలు వారు ఎప్పుడు అడిగినా భూమిని ఇస్తూ ఉంటారు. అడ్వాన్సు పొసెషేన్ ఇస్తూ ఉంటారు. తర్వాత ఆ సంస్థ భూమికి ఎంత ధర కట్టాలి అన్న విషయాలను తర్వాత మాట్లాడతారు. It does not mean that the laws of the land and the laws of the State Government will be violated by the Government of India organisations. It does not mean that they are free to do whatever they want to do. They have to go according to the laws of the State. So, there is no question of the State Government wasting any public funds here.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు సరైన సమాధానం ఇవ్వాలి. నేను క్లియర్‌గా అడిగాను. అయ్యా, మీకు తెలుగు అర్థం అవుతుందో లేదో నాకైతే అర్థం కావడం లేదు. తెలుగు అర్థం అవుతూ ఉంటే మీరు అడ్వాన్స్ . పొసెషన్ ఇచ్చేప్పుడ ఈ పరిశ్రమ ఇక్కడ నెలకొల్పితే కాలుష్యం ఏర్పడుతుందేమోనన్న ఆలోచన ఎందుకు రాలేదు. మీరు పెట్టుకున్న గైడ్‌లైన్స్‌ను మీరే ప్రొవోక్ చేసుకుంటున్నారా? మీరు ఇగ్నోరెన్స్‌లో ఉన్నారా అ ని అడుగుతున్నాను. దానికి సమాధానం చెప్పండి. దీని మూలంగా క్లియర్‌గా మీ ఇగ్నోరెన్స్ అర్థం అవుతోంది. మీ ప్రభుత్వంలో ఒక శాఖకు, మరొక శాఖకు సక్రమంగా సమన్వయం లేదు. సంబంధం లేదని కూడా అర్థం అవుతోంది.

శ్రీ పి. అశోక గజపతి రాజు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా కఠినమైన పదాలు ఇగ్నోరెన్స్ వంటివి. వాడుతున్నారు. చట్టాలు అందరికీ వర్తిస్తాయి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు వర్తిస్తుంది. స్టేట్ గవర్నమెంటుకు వర్తిస్తుంది. అందరికీ వర్తిస్తుంది. చట్టానికి వ్యతిరేకంగా ఏదైనా చేస్తే అప్పుడు దానికి మనం చట్ట ప్రకారం ఆ చేసిన వారిని శిక్షించడం జరుగుతుంది. That is all. గవర్నమెంటు ఆఫ్ ఇండియా, స్టేట్ గవర్నమెంటును భూమి ఇవ్వమని అడిగినప్పుడు ఆ స్టేట్ గవర్నమెంటు వారు ఇవ్వరా? We are all one country. There are certain subjects of the Government of India and there are certain subjects of the State Government. With regard to the pollution, we have an Act and a Pollution Control Board. Whether it is Government of India or any private person, they have to follow

them. There is a procedure. There is a public hearing. In 1996 itself action was taken. It is not as if no action has been taken.

## గుంటూరు జిల్లాలోని కొమ్మునూర్ కాలువపై సూపర్ పాసేజి నిర్మాణం

ప్రశ్న నెం . 273(7380)

శ్రీ డి. నేరేంద్ర కుమార్ (పొన్నూరు)– గౌరవనీయులైన భారీ మధ్యతరహా సాగు నీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) గుంటూరు జిల్లా, పొన్నూరు నియోజక వర్గం, కాకుమాను మండలం రైతులు క్రమం తప్పకుండా వరదలు రావడం మూలంగా పంటలు నష్టపోయి ఇబ్బందులు పడుతున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, సహాయాన్ని అందించడానికి పూండ్ల ప్రవాహాన్ని కలుపుతూ కొమ్మామూరు కాలువపై ఒక సూపర్ పాసేజీని నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?
ఇ) అయితే, ఈ పనిని ఎప్పుడు చేపడతారు? ఎప్పుడ పూర్తి చేస్తారు?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ కడియం శ్రీహరి ):**

అ) లేదండీ. అయితే, గుంటూరు జిల్లాలోని పొన్నూరు నియోజక వర్గం ,కాకుమాను మండలంలో రైతుల పొలాలు నక్కవాగు దిగువ భాగంలో వరదలు వచ్చినపుడు జలమయం అవుతున్నాయి.
ఆ) 2000-01, 2001-02 సంవత్సరాలలో ఎపిఇఆర్‌పి కింద నక్కవాగు దిగువ భాగం డ్రెయిన్, క్యాచ్ డ్రెయిన్ అభివృద్ధి పనులు, కొమ్మామూరు కాలువ ఎమ్. 36/11-200 వద్ద ప్రస్తుతం ఉన్న అండర్ టన్నెల్ పూడిక తీత, అభివృద్ధి పనులు చేపట్టినందున పూండ్ల ప్రవాహాన్ని కలుపుతూ కొమ్మామూరు కాలువపై సూపర్ ప్యాసేజి అండర్ టన్నెల్‌ను నిర్మించే ప్రతిపాదన ఏదీ లేదు.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. నరేంద్ర కుమార్ :– మేడమ్ స్పీకర్, గౌరవ మంత్రి గారు వారి యొక్క సమాధానంలో వరదలు వస్తున్నాయా అంటే లేదని చెప్పారు. 1994-97-98 మరియు 2001 సంవత్సరాలలో వచ్చిన అధిక వర్షాలు, వరదల వల్ల ఈ ప్రాంతం ఎప్పుడూ కూడా జలమయం అవుతున్నది అనేది వాస్తవం . ఇప్పుడు వారి సమాధానంలో నక్కవాగు దిగువ భాగంలో వరదలు వచ్చినపుడు అన్నారు. కానీ నక్కవాగుకు కాదు గానీ నల్లమడ డ్రెయిన్‌కు వరదలు వచ్చినపుడు పై భాగంలో గండ్లు పడినపుడు ఆ వరద నీరు అంతా వచ్చి ఈ ప్రాంతంలో దాదాపు 10, 12 వేల ఎకరాల పొలాలను ఎప్పుడూ ముంచి వేయడం జరుగుతోంది. అక్కడ చేరిన నీరు నెల రోజుల పాటు పోకుండా నిల్వ ఉండటంతో ఆ ప్రాంత రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని మంత్రి గారికి తెలియజేస్తున్నాను. అదే విధంగా 2001 సంవత్సరంలో వరదలు వచ్చినపుడు గౌ. ముఖ్యమంత్రి గారు ఈ ప్రాంతం పర్యటన చేయడం జరిగింది. నల్లమడ పరీవాహక ప్రాంతం , అదే విధంగా కొమ్మమూరు కాల్వ రైట్ బ్యాంకు తాండ్రపాడు పరిసర ప్రాంతాలలో గల 10, 15 గ్రామాల ప్రజానీకం ఉన్నారు. వారందరూ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకు వచ్చారు. వారి సమస్యను పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. దానిని దృష్టిలో పెట్టుకొని ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని కూడా వేయడం జరిగింది. ఆ కమిటీ ఈ సమస్యకు సంబంధించి నివేదిక ఇస్తామని కూడా చెప్పడం జరిగింది. ప్రధానమైన నల్లమడ వాగు అభివృద్ధి కోసం నాబార్డు కింద రూ. 29 కోట్లు మొదటి ఫేజ్ కింద కేటాయించిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. మంత్రి గారు అప్పుడు ఆ విషయం చెప్పారు. ఈ క్యాచ్ డ్రైయిన్ దాదాపు 6, 7 కి.మీ వెళ్లి దగ్గరగా ఉన్న కొమ్మామూరు డ్రెయిన్‌లో

పడడం మూలంగా ఈ బెడ్ లెవల్ ఎక్కువగా ఉండటంతో , వరదలు వచ్చినపుడు నీళ్లు ఆగిపోయి నిల్వ ఉండటంతో ఆ ప్రాంతంలో పొలాలు మునిగి పోతున్నాయి. కాబట్టి నేను గౌరవ మంత్రి గారిని దీని మీద ప్రత్యేకంగా ఒక ఇన్వెస్టిగేషన్ చేయించవలసిందిగా కోరుతున్నాను. అలాగే ఆ రోజు ప్రజలు ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. కాబట్టి దాని మీద ప్రత్యేకమైన ఇన్వెస్టిగేషన్ చేసి ఈ సమస్యను పరిష్కరించే దిశగా తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. చర్యలు తీసుకుంటారా అని నేను అడుగుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, వర్షాలు బాగా వచ్చినపుడు వరదలు వచ్చినపుడు కాకుమాను మండలంలోని నక్కవాగు కుడివైపు ఉన్న పొలాలన్నీ జలమయం అవుతున్న మాట వాస్తవం . దానిని దృష్టిలో పెట్టుకుని 2000-01 అదే విధంగా 2001-02 లో డ్రెయిన్ వర్క్స్ టేకప్ చేయడం జరిగింది. డీసిల్ట్ వర్క్స్ టేకప్ చేయడం జరిగింది. దాదాపు 2000-01 లో రూ. 58,40,000 లక్షలతో మళ్లీ 2001-02 లో దాదాపు రూ. 6 లక్షలు ఒక వర్క్, రూ. 5 లక్షలు ఒక వర్కుకు , రూ. 11 లక్షలతో ఇంకో వర్క్ టేకప్ చేయడం జరిగిందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇప్పటి కూడా నల్లమడ డ్రెయిన్‌కు సంబంధించి నాబార్డు అసిస్టెన్స్‌తో డ్రెయిన్ పనులు చేపడుతున్నాము. అయితే, నల్లమడ డ్రెయిన్‌కు వరదలు వచ్చినపుడు నక్కవాగుకు కూడా వరదలు వస్తున్నాయి. తద్వారా ఇవి జలమయం అవుతున్నాయని తెలియజేస్తున్నాను. తప్పకుండా దీనిని ఒకసారి పరిశీలించి ఇన్వెస్టిగేషన్ చేయించి తదుపరి చర్యలు తీసుకుంటామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా.ఎమ్. పెద రత్తయ్య (ప్రత్తిపాడు):- అధ్యక్షా, నల్లమడ డ్రెయిన్ ప్రాంతం ముంపు నివారణకు 2000 సంవత్సరంలో ముఖ్యమంత్రి గారు ఒక ఎక్స్‌పర్టు కమిటీని నియమించడం, వారు మూడు ఫేజులుగా దీనిని టేకప్ చేయాలని నిర్ణయించడం జరిగింది. ఇప్పుడు ఫస్ట్ ఫేజ్ గ్రాంట్సు ఎలాట్ చేశారని తెలుస్తున్నది. మిగతా రెండు ఫేజులు ఎప్పటిలోగా చేస్తారు? దానికి అయ్యే ఖర్చు ఎంత?
ఉ.9.20

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, నల్లమడడ్రైన్‌కు సంబంధించి వర్క్స్ నాబార్డుతో టేకప్ చేస్తున్నాము . మొత్తం వర్క్స్ కూడా 6 మాసల్లో పూర్తి చేసేదానికి ప్రయత్నం చేస్తాము.

## కడప జిల్లాలోని దళిత వాడలకు త్రాగునీటిని సమకూర్చుట

ప్రశ్న నెం. 274(6631)

S/Sri P.Brahmaiah(Rajampet) and smt.K.Vijayamma (Badwel)- Will the Hon'ble Minister for Panchayat Raj and Rural Development be pleased to state:

a) Iwhether there is any proposal to provide fluoride free drinking water to Hasthavaram and 36 dalit localities in Cuddapah district;
b) whether it is a fact that the Chief Minister has made an announcement in this regard; and
c) if so, the time by which the said scheme will be completed?

**MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT (DR. N.JANARDHAN REDDY):**

a) Yes, Madam,
b) Yes, Madam,
c) The projects will be taken up and completed within one year from the date of entrustmment.

శ్రీ పి.బ్రహ్మయ్య: అధ్యక్షా, కడప జిల్లాలో హస్తవరం మామూలుగా ఎత్తైన ప్రదేశం . అప్‌ల్యాండ్స్ కాబట్టి 3 సంవత్సరాల నుంచి మంచి నీటి కోసం 180 బోర్లు గ్రామాల్లో 600 అడుగులపైన వేసిన మంచినీరు దొరకడం లేదు. 1999-2000 లో జిల్లా కలెక్టర్‌గారు మంచినీరు ట్రాన్సుపోర్టేషన్ చేయడం కూడా జరిగింది. 36 దళిత వాడలకు మంచినీటి కోసం స్కీమ్ మంజూరు చేయమని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ స్కీమ్ ఏర్పాటు చేసేప్పుడు 9 పెద్ద దళితవాడలు మిస్ అయినాయి. ఎస్.ఇ. గారిని ఈ దళితవాడలకు మంచినీటి స్కీమ్ పూర్తి చేయమని చెప్పి కోరిఉన్నాము. మంత్రిగారి సమాధానంలో అపచెప్పిన పనిరోజు నుంచి అంటున్నారు, కనీసం ఈ రోజు నుంచి ఒక సంవత్సరం అయినా క్లారిఫై చేసుకుంటాము. ఎస్.ఇ.గారు మిస్ అయిన 9 దళిత వాడలకు మంచినీటి సమస్య గురించి జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకొనివెళితే కరువు నిధులతో 50,60 వేల రూపాయలతో కాదు, 2,3 లక్షల రూపాయలు కావాలన్నారు. ముఖ్యంగా మందలం, కొత్తపల్లి, అప్పరాజపేట మొదలైన ఈ పెద్ద దళితవాడలు మిస్‌కావడానికి ఈ స్కీమ్‌కు కిలోమీటరు దూరం ఉన్నందువల్ల సపరేట్ సోర్సు పెట్టుకోవాలని అన్నారు, ఒక్కొక దానికి 4,5 లక్షల రూపాయల అవుతుందన్నారు. ఆ స్కీమ్‌కి గ్రామాలకు పోయేటప్పుడు దారిలో వెళుతుంది కాబట్టి నాకు వాళ్లతో చాలా సమస్యగా వుందని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. అక్కడ స్టాఫ్‌తో కొంచెము ఇబ్బందిగా వుంది ఆర్‌డబ్ల్యుఎస్‌లో ఎవరు పనిచేసే దానికి ముందుకు రావడం లేదు. డి.ఇ.లు ఎ.ఇ.లు ఖాళీగా వుండి ఎవరు జవాబుదారి తీసుకోవడం లేదని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను.

శ్రీమతి కె. విజయమ్మ: అధ్యక్షా, నా నియోజకవర్గంలో 7 మండలాలల్లో చాలా గ్రామాల్లో ఫ్లోరిన్‌కంటామినేషన్సులో ప్రజలు బాధపడుతున్నారు. అప్పుడు మా తండ్రిగారు అయిన కీర్తిశేషులు వీరారెడ్డిగారు సర్వే జరిపినప్పుడు 70 గ్రామాలు ఫ్లోరిన్‌తోను, 50 గ్రామాలు ఉప్పునోటితోను బాధ పడుతున్నారని సర్వేలో వెల్లడైంది. రీసెంట్‌గా భూగర్బజలాలు అడుగంటిపోయినందువల్ల ఇంకా అనేక గ్రామాలు ఇన్‌క్లూడ్ అయినాయి పెన్నా నది నుంచి ఈ గ్రామాలకు మంచినీరు సరఫరా చేయాలని ప్రతిపాదనలు కూడా పంపించడం జరిగింది. మూడు మండలాలల్లో 24 కోట్ల రూపాయలతో సర్వే రిపోర్టు కూడా వెళ్లింది . గౌరవ మంత్రివర్యులు ఎప్పటి లోపల నిధులు మంజూరు చేసి ఆ గ్రామాలకు ఫ్లోరైడ్ రహిత మంచినీరు సరఫరా చేస్తారని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

డా.ఎన్.జనార్దనరెడ్డి: అధ్యక్షా, 9 దళిత వాడలు మిస్ అయినాయని చెబుతున్నారు. ఇప్పటికి 220 లక్షల రూపాయల మంజూరు చేశాము, ఎంఎల్‌ఏగారితో మాట్లాడి ఏప్రియల్ లో రెండు వారాల లోపల టెండర్సు పిలిపించి ప నులు కూడా ప్రారంభిస్తామని, ఈ 9 దళిత వాడలకు కావాలంటే అధికంగా నిధులు ఇచ్చి వాటిని కూడా ఇన్‌క్లూడ్ చేస్తామని మీ ద్వారా వారికి మనవిచేస్తున్నాను. విజయమ్మగారు కొన్ని గ్రామాల్లో ఫ్లోరిన్ ఉన్నది అని చెప్పారు, ఉన్న విషయ వాస్తవం . నాబార్డుకు సిఫార్సు చేయడం జరిగింది. ఈ బద్వేల్ నియోజకవర్గంలో ఫ్లోరిన్ ప్రాంత గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పిస్తామని మీ ద్వారా వారికి తెలియచేస్తున్నాను.

## టి.టి.డి. దేవాలయం చుట్టూ "మహాప్రాకారం"నిర్మాణం

ప్రశ్న నెం. 275(7624)

Sri Challa Ramakarishna Reddy (Koilkuntla)- Will the Minister for Endowments be pleased to stated:

a) Whether it is a fact that it has been proposed to construct "Maha Prakaram" around Srivari Temle on Tirumala Hills;
b) whether any ancient structures are going to be damaged in the construction of the said Maha Prakaram;
c) the amount of expenditure for the construction of the said Prakaram;
d) the steps to be taken to ensure that the construction of the said Prakaram will be done as per the traditions, and
e) when the construction works will be started and the time by which they will be completed?

**MINISTER FOR ENDOWMENTS (SRI DANDUSIVA RAMA RAJU):**

a) Yes, Madam.
b) Ancient structures requiring removal if any will be replaced in the same condition,
c) Rs.12.00 crores,
d) The construction of Maha Prakaram is being done as per the clearance of Agama Advisors' Committee.
e) The work is expected to be completed in 2 years from the date of commencement, if the proposal is cleared.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, కలియుగ వైకుంఠనాథుడైనటువంటి శ్రీ వెంకటేశ్వరస్వామికి సంబంధంచినటువంటి పరమ పవిత్రమైనటువంటి ప్రశ్న. తిరుమలకొండపైన శ్రీవారి దేవాలయంచుట్టూ మహా ప్రాకారం నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నామని అంగీకరిస్తున్నారు. 12 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని చెప్పారు. కేవలం మహా ప్రాకారానికి మాత్రమే 12 కోట్ల రూపాయలు అవుతుంది. దానికి సంబంధించిన కట్టడాలు అన్నిటికి 70 కోట్ల రూపాయలు అవుతుందని చెప్పారు. తిరుమల కొండపైన శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకొనే భక్తులు ఎన్ని ద్వారాలు దాటి స్వామి వారిని దర్శించుకుంటారో దయవుంచి మంత్రిగారిని చెప్పమని మీ ద్వారా కోరుతున్నాను. స్వామి వారికి సంబంధించిన 7 కొండలు 7 ద్వారాలు విశిష్టమైనవి అవునా కాదా? అడుగుతున్నాను. ఏడు కొండలను మనం తీయలేము, కొండను తెచ్చి పెట్టలేమేమో కాని మహా ప్రాకారం నిర్మిస్తే ఈ 7 ద్వారాల సంఖ్య ఏమవుతుంది? దాని వల్ల జరిగిన పరిణామాలకు ఎవరు బాధ్యులు అవుతారని అడుగుతున్నాను. మహా ప్రాకారం నిర్మాణంపెన భిన్నాభిప్రాయాలు ఉన్నాయా, ఏకాభిప్రాయం ఉన్నదా? వైఖారస ఆగమశాస్త్ర విరుద్ధం అని త్రిదండి చినజియ్యర్‌స్వామి ఖరాఖండంగా చెప్పిన మాట వాస్తవమా? కాదా? అడుగుతున్నాను. దేహమే దేవాలయం అనే సూత్రం ఒకటి వుంది. మన దేహంలో సహజసిద్ధంగా ఏర్పడిన రంధ్రాలు ఎలాగున్నాయో ఆ మహాలయానికి ద్వారాలు అలాగే ఈ 7 సంఖ్యకు శ్రీమహావిష్ణువుకు అవినాభావ సంబంధం వుంది, అందరికి తెలుసు. వైఖారస ఆగమశాస్త్రానికి మచ్చుతునకగా ఉన్నది. శ్రీరంగపట్నంలో దేవాలయంలో కూడా 7 ద్వారాలే ఉన్నాయి. అలాగే శేషుపాన్పు అయినటువంటి ఆయనకు కూడా 7 పడగలు ఉన్నాయి. ఈ 7 సంఖ్యలోని టి.టి.డి. మహాప్రాకారం నిర్మించితే జరగపోయే అపచారంవల్ల ఈ రాష్ట్రానికి, దేశానికి, ప్రపంచానికి జరిగే అపచారానికి ఎవరు బాధ్యులు అవుతారని కూడా మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. స్వామి పుష్కరిణి వారి

ఆలయంతో సమానం, స్వామివారు, అమ్మవారు అక్కడ స్నానం ఆచరిస్తారని ఒక ప్రతీతి. పుష్కరిణి ప్రస్తుతం దేవాలయానికి ఈశాన్యంగా వుంది. ఇప్పుడు ఈ మహాప్రాకారం నిర్మించడంవల్ల ఈ మహాప్రాకారం తూర్పుదిశగా తిరగడంవల్ల ఆయొక్క పుష్కరిణి వచ్చి ఈశాన్య దిశ నుంచి ఉత్తరదశకు వస్తుంది. ఈయొక్క ప్రాకారం పుష్కరిణి ఉత్తర భాగాన కట్టడంవల్ల వాస్తుశాస్త్ర రీత్యా ఎంత అపచారమో కూడా మీరు ఆలోచన చేయాలని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.
ఉ.9.30

శ్రీ వేంకటేశ్వర స్వామి పురాణం ఆధారంగా హాథీరామ్‌జీ, స్వామి వారికి ప్రియ శిష్యుడని, పరమభక్తుడని, వారిద్దరూ పాచికలు ఆడేవారని చరిత్ర చెబుతుంది. మహా ప్రాకారం నిర్మాణం వల్ల మాడా వీధిలోని హాథీరామ్‌జీ మఠం కూలదోస్తున్న మాట వాస్తవమా, కాదా? పైన చెప్పిన విషయాలు పరిగణనలోనికి తీసుకోకపోతే, దాని వల్ల టిటిడి మొండి వైఖరికి చాలా నష్టం చెల్లించవలసి వస్తుంది. మహాప్రాకారానికి రు.3.5 కోట్లు, రాజగోపురానికి రు.4.5కోట్లు, మూడంతస్తుల దానికి రు.2 కోట్లు మొత్తం కలిపి రు.12 కోట్లు ఖర్చు అవుతుంది. దానికి సంబంధించి తత్సంబందిత కట్టడాలు వస్తాయి. దానికిగాను రు.70కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఇది ఎంత అపచారం . మీకున్న ఆగమ శాస్త్ర పండితులు మహా ప్రసిద్ధులు కారు. దేశంలో ఎంతోమంది మహా పండితులున్నారు. వారిని కూడా పరిగణనలోనికి తీసుకుని , ఈ అపచారాన్ని ఆపాలని కోరుతున్నాను.

శ్రీ డి. శివరామ రాజు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా క్లుప్తంగా చెప్పమని, 8 ప్రశ్నలు వేశారు. అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పనా? లేక క్లుప్తంగా సమాధానం చెప్పనా? భక్తులు విపరీతంగా పెరగటం వల్ల టిటిడి దేవస్థానంలో జరిగే కల్యాణాలకు, దర్శనం చేసుకున్న తరువాత ఇచ్చే ప్రసాదానికి, ప్రసాదం తయారుచేసే పోటులో ఒక లక్ష లడ్డూలు తయారౌతున్నాయి, అయినా అవి భక్తులకు సరిపోవడం లేదు. కల్యాణం చేసే మంటపంలో 900 మాత్రమే కల్యాణాలు జరుగుతున్నాయి. కల్యాణాలకు విపరీతమైన రద్దీ పెరిగింది. దీనిని అధిగమించడం కోసం 1998లో ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ రాంబాబుగారు ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ఈ రద్దీని తగ్గించడానికి రు.50 లక్షలతో కల్యాణ మంటపాన్ని కట్టించారు. ఆగమ శాస్త్ర పండితుల ఐదుగురిలో ఒక్కరు మాత్రమే కల్యాణాలు, పోటు ప్రాకారం లోపల ఉండాలని, అది విరుద్ధమైనదని చెప్పడం వల్ల ఆ మంటపాన్ని వేరే దైవ సన్నిధిగా చేసి వేరే పనులకు ఉపయోగించుకుంటున్నారు. ఈ ప్రాకారం లోపల కల్యాణ మంటపాలు, పోటు తదితర అన్ని కార్యక్రమాలు చేయడానికి అవకాశం కలుగుతుందనే ఉద్దేశ్యంతో ప్రస్తుత ట్రస్ట్ బోర్డు సభ్యులు ఏడుగురు నాలుగుసార్లు సమావేశమై ఫైనల్‌గా తేది 26-12-2002న ఏకగ్రీవంగా తీర్మానించి, తేది 29-1-2003న ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. తరువాత చిన్న జీయర్ స్వామిగారు, ఆగమ శాస్త్ర పండితులు ఇది విరుద్ధమని చెప్పి పత్రికాముఖంగా అనేక విమర్శలు రావడం జరిగింది. గౌరవ సభ్యుల, భక్తుల, పీఠాధిపతుల, మఠాధిపతుల, అర్చకుల మనోగతానికి వ్యతిరేకంగా ఏమి చేయమని మనవి చేస్తున్నాను. చిన్న జీయర్ స్వామి వారు చెప్పింది కూడా వాస్తవమే. ఇప్పుడు రెండు ప్రాకారాలున్నాయి. ఇది మూడవ ప్రాకారం . అందరూ ఒప్పుకుంటేనే దీనిని కడతాము. లేదంటే కట్టము. దీని గురించి మీరు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. మీరు చెప్పినట్లుగా పుష్కరిణి దిశ మారుతుంది. అందువల్ల భక్తులు ఒప్పుకుంటే చేపట్టబడుతుందని, లేదంటే తొందరపడి ఈ అపచారం చేయబోమని మీ ద్వారా వారికి తెలియ చేస్తున్నాను.

MADAM SPEAKER: Question No.276(6898) is postponed at the request of the Member. From now onwards, single supplementaries.

**ఖాయిలా పడిన చిన్నతరహా పరిశ్రమలను తిరిగి ప్రారంభించుట**

ప్రశ్న నెం. 277(6120)

సర్వశ్రీ కె.హరిబాబు(విశాఖపట్నం), కె.లక్ష్మణ్ (ముషీరాబాద్) – గౌరవనీయులైన చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా:

అ)ఇప్పటి వరకు రాష్ట్రంలో ఖాయిలా పడి, మూతపడిన చిన్నతరహా పరిశ్రమల సంఖ్య ఎంత?
ఆ) వాటిని మూసివేయడానికి గల కారణాలేమిటి?
ఇ) సదరు ఖాయిలా పడిన పరిశ్రమలను తిరిగి తెరవ డానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకున్నదా?
ఈ) అయితే, వాటి వివరాలేమిటి?

**ఎంప్లాయిమెంట్ జనరేషన్ చిన్నతరహా పరిశ్రమల శాఖా మంత్రి (శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి):**

అ) ఇటీవల నిర్వహించిన ఎస్ఎస్ఐ యూనిట్ల మూడవ గణాంక వివరాల ప్రకారం రాష్ట్రంలో రిజిస్టరైన 1,02,761 యూనిట్లకుగాను 40,332 ఎస్ఎస్ఐ యూనిట్లు మూసివేయబడతాయని తెలియ వచ్చింది.
ఆ)యూనిట్లను మూసివేయడానికి పోటీతో కూడిన నిలకడగా లేని మార్కెట్ పరిస్థితులు సరిపడినంత పరపతి లభ్యం కాకపోవడం, యాజమాన్య కొరత ప్రధాన కారణాలలో కొన్నింటివిగా గుర్తించడం జరిగింది.
ఇ) ఈ కార్యాల నిమిత్తం, ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా పునరుద్ధరణ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. దీని కొరకు 25-6-2001 తేది గల పరిశ్రమలు, వాణిజ్య /ఐ/శాఖ, ఎం .ఎస్. నెం 359 జీఓలో ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.
ఈ. పై జీఓలో సమకూర్చిన ముఖ్యమైన సహాయాలు/రాయితీలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.
1.అమ్మకం పన్ను బకాయిలను చెల్లించడంలో సహాయాలు
2.ఎపి ట్రాన్స్‌కోకు చెల్లింపులకు సంబంధించి సహాయాలు
3.ప్రోత్సాహకాలు మొదలైన వాటిని రీ షెడ్యూల్ చేయడం .

డా. కె.హరిబాబు: అధ్యక్షా, ఈ రోజు నెట్ స్టేట్ డొమెస్టిక్ ప్రాడక్ట్‌కు ముప్పై శాతం అందించే చిన్న తరహా పరిశ్రమలు, రాష్ట్రం నుండి ఎగుమతి అయ్యే వాటిలో నలభై శాతం ఎగుమతులు అందించే చిన్నతరహా పరిశ్రమలు, రాష్ట్రంలో నలభై శాతం పరిశ్రమలు మూతపడడం వల్ల లక్షలాది మంది ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. గౌరవ మంత్రిగారు సరిపడినంత బ్యాంకు రుణాలు లభించడం లేదని చెప్పారు. వాటి పునరుద్ధరణకు జిఓ ఇష్యూ చేసి సంవత్సరం తొమ్మిది నెలలు కావచ్చింది. ఇప్పటి వరకు ఎన్ని మూతపడ్డ పరిశ్రమలు తెరవబడ్డాయి? దాని వల్ల ప్రయోజనం వచ్చిందా? ఈ రుణాల గురించి బ్యాంకులతో సంప్రదింపులు జరిపారా? చిన్న తరహా పరిశ్రమలకు సహాయం చేసేందుకు చర్యలు తీసుకున్నారా?
ఉ.9.40

ఇక రెండవది అధ్యక్షా, ఇటీవల కేంద్ర ప్రభుత్వం దీనిపై ఒక సర్వే నిర్వహించి కొన్ని సలహాలు కూడా తయారు చేసి రాష్ట్రాలకు పంపించింది. అవి మన రాష్ట్రానికి అందాయా? అందినట్లయితే వాటిని కూడా పొందుపరచి ఖాయిలా పడిన పరిశ్రమల పునరుద్ధరకు ఒక సరిక్రొత్త ప్యాకేజీని ప్రభుత్వం ప్రకటిస్తుందా?

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి: అధ్యక్షా, గౌ.సభ్యులు హరిబాబు గారు చెప్పినట్లు మన్యూఫాక్చర్స్ కి 40 శాతం కాంపన్సేషన్ ఇచ్చి ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ చేయడానికి స్మాల్ స్కేల్ సెక్టార్ లో వున్నటువంటి అవకాశాలు లార్జ్‌స్కేల్‌సెక్టార్‌లో కూడా లేవు కాబట్టి ప్రభుత్వం మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రపంచీకరణ, గ్లోబలైజేషన్, లిబరలైజేషన్ లాంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ ఇండస్ట్రీస్‌కు సంబంధించి ఏవిధంగా అప్‌గ్రేడేషన్ ఆఫ్ స్కిల్స్, అప్‌గ్రేడేషన్ ఆఫ్ టెక్నాలజీ అదేవిధంగా కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్‌ను

తక్కువ చేసుకోవాలన్న వుద్దేశంతో ఈ ప్రభుత్వం అటువంటి విషయాలను సీరియస్‌గా తీసుకొని ముందుకుపోతుంది. వారు చెప్పినట్లు ఆ జీఓ ఇచ్చి ఒక సంవత్సరం తొమ్మిది నెలలైంది. ఆ జీఓ ప్రకారం 8 యూనిట్లు ముందుకు వస్తే వాటిని పరిష్కరించడమైంది. అదేవిధంగా ఐ ఎఫ్‌సికి సంబంధించిన విషయంలో 250 యూనిట్లు రు.8 కోట్ల మొత్తానికి సంబంధించిన అప్లికేషన్లు వచ్చాయి. అదేవిధంగా line of activity కి సంబంధించి ఆయా యూనిట్లకు సంబంధించి తలెత్తుతున్న ప్రాబ్లమ్స్‌ను కూడా ఎప్పటికప్పుడు కమిటీ మీటింగుల్లో చర్చిస్తున్నాము.అంతేకాకుండా రెండు మూడు నెలలకొకసారి ఇండస్ట్రీస్ అసోసియేషన్ వారితో కూడా interact కావడంతో పాటు ప్రభుత్వం శక్తి మేరకు తీసుకోవలసిన అన్ని చర్యలు తీసుకుంటున్నది.

## దేవాలయాల చుట్టు పట్ల గల పర్యాటక ప్రదేశాలను గుర్తించుట

ప్రశ్న నెం.**278(7198)**

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(నందిగామ) – గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) దేవాలయాలకు అధిక సంఖ్యలో వచ్చే యాత్రికులు పర్యాటకు ప్రదేశాల దిశగా ఆకర్షితులవడానికి ప్రభుత్వం ఏవేని చర్యలను తీసుకున్నదా?

ఆ) దేవాలయాల చుట్టు ప్రక్కల గల ప్రధాన పర్యాటక ప్రదేశాలను గుర్తించి వాటిని అభివృద్ధి పరచడానికి ఏవేని చర్యలను తీసుకొంటుందా?

ఇ) సదరు దేవాలయాల వివరాలు ఏమిటి?

**పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ టి. శ్రీనివాస యాదవ్):**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) 1. తిరుపతి ... చిత్తురు జిల్లా
2. శ్రీశైలం ... కర్నూలు జిల్లా
3. ద్వారకా తిరుమల ... పశ్చిమగోదావరి జిల్లా

4. భద్రాచలం ... ఖమ్మం జిల్లా
5. కీసరగుట్ట ... రంగారెడ్డి జిల్లా
6. బాసర ... అదిలాబాదు జిల్లా
7. యాదగిరిగుట్ట ... నల్గొండ జిల్లా
8. అమరావతి ... గుంటూరు జిల్లా
9. మంత్రాలయం ... కర్నూలు జిల్లా

శ్రీ డి. ఉమా మహేశ్వర రావు: అధ్యక్షా, మంత్రి గారు నేనడిగిన ప్రశ్నకు సమాధానంగా తొమ్మిది దేవాలయాలను గుర్తించడం జరిగిందన్నారు. వీటిలో మరీ ముఖ్యంగా తిరుపతి, శ్రీశైలం, భద్రాచలం, యాదగిరిగుట్ట దేవస్థానాలలో ఈ మధ్య

భక్తుల సంఖ్య మరింతగా పెరిగింది. పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టు కొని అక్కడ ఎటువంటి వసతులను కల్పిస్తున్నారు? వాటిని ఎంత ఖర్చుతో ఎప్పటిలోగా పూర్తి చేయాలన్న ఆలోచన చేస్తున్నారు? అదేవిధంగా అక్కడికి వచ్చే పర్యాటకుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని ఆయా ప్రాంతాల చారిత్రక వైభవాన్ని తెలియజేప్పడానికి తగిన శిక్షణ పొందిన గైడ్స్‌ను ఏర్పాటు చేస్తున్నారా? వారికి శిక్షణకు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? అదేవిధంగా ఆ గైడ్స్‌కు రిసార్ట్ మేనేజ్‌మెంటుకు సంబంధించిన శిక్షణ కూడా ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నారా?

శ్రీ టి.శ్రీనివాస యాదవ్: అధ్యక్షా, ఈ మధ్య కాలంలో మన రాష్ట్ర ప్రభుత్వం టెంపుల్ టూరిజమ్‌ను డెవలప్ చేయాలన్న ఆలోచనతో నూతనంగా అనేక ప్రణాళికలను తయారు చేయడం జరిగింది. ఇందులో భాగంగా గౌ.ముఖ్యమంత్రి గారు ఎండోమెంట్ మినిస్టర్ గారికి, నాకు డైరెక్షన్స్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మన రాష్ట్రంలో టూరిస్టుల సంఖ్య పెరుగుతున్న ఈ తరుణంలో మన దేశంలోని ఇతర రాష్ట్రాల నుండే కాక ఇతర దేశాల నుండి కూడా వస్తున్న టూరిస్టుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని ఆయా చారిత్రక ప్రాంతాల వైభవాన్ని, వైశిష్ట్యాన్ని వారికి ప్రాపర్‌గా గైడ్ చేయడానికి సమారు 160 మంది గైడ్లను గుర్తించి వారికి తగిన విధంగా శిక్షణకూడా ఇవ్వడం జరిగింది. ఇక ముఖ్యమైన దేవాలయాల విషయానికి వచ్చినప్పుడు తిరుమల-తిరుపతిలో సెంట్రల్ రిసెప్షన్ కేంద్రం, సమాచార కేంద్రం, అదేవిధంగా 50 సీట్లతో పున్నమి రెస్టారెంట్ మరియు విహార స్థలాలను సందర్శించడానికి గాను బెంగుళూరు, చెన్నయ్ ల నుండి ప్యాకేజీ టూర్లను నిర్వహించడానికివీలుగా పది ఓల్వో బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. చంద్రగిరి కోటలో light and sound show ను ఏర్పాటు చేయడం జరిగింది. అతేవిధంగా తిరుపతిలో అర్బన్ హట్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. భవిష్యత్తులో సుమారు 107 ఎకరాల విస్తీర్ణంలో అలిపిరి వద్ద విజిటర్స్ జోన్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. అదేవిధంగా ప్రపంచంలోనే అతి పెద్దదైనటువంటి రోప్‌వేను రు.91.80 కోట్ల ఖర్చుతో తిరుపతి-తిరుమల మధ్య ఏర్పాటు చేయబడుతున్నది. అదేవిధంగా వన్ స్టార్, త్రీ స్టార్, మల్టీప్లెక్స్ నిర్మాణాలు రెలిజియస్ థీమ్ పార్కులు, జీపీఆర్ ఎమ్యూజ్‌మెంట్ పార్కులు, హైవే ప్లాజాలు పార్కింగ్ వసతులు మొదలైనవి ఏర్పాటు చేయబడుతున్నవి. అదేవిధంగా శ్రీశైలంలో కూడా సమాచార కేంద్రాన్ని, రిజర్వేషన్ కేంద్రాన్ని సుమారు 32 రూముల ఆతిథి గృహాన్ని, రెస్టారెంటును, డార్మిటరీని ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా దేవస్థానం నుండి లీజ్‌కు తీసుకొని సుమారు 104 గదుల అతిథిగృహాన్ని ఏర్పాటు చేస్తున్నాము. అదేవిధంగా 25 సీట్లతో కూడిన ఒక స్పీడ్‌బోట్‌ను, ఫ్లోటింగ్ జెట్టీలను, ఫారాబాద్ జంగిల్ బెల్ట్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. ఇక భద్రా చలంలో ఆధునీకరించిన 20 గదుల అతిథిగృహాన్ని, అదేవిధంగా ప్రయివేట్ భాగస్వామ్యంతో 50 గదుల హోటల్‌ను నిర్మించడం జరిగింది. ఇక యాదగిరిగుట్టలో ఆల్‌రెడీ డబుల్ బెడ్ రూమ్స్‌తో కూడిన గదులు, డార్మిటరీ, రెస్టారెంట్ మొదలైనవి ఏర్పాటు చేయడం జరిగింది అంతే కాకుండా పైన తెలిపిన దేవస్థానాలలో పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ఇంకా సౌకర్యాలు పెంచాలనే ఆలోచనతో వున్నాము. పై పుణ్యక్షేత్రాలలోనే కాకుండా రాష్ట్రంలోని ముఖ్యమైన అన్ని దేవాలయాలలో కూడా భవిష్యత్తులోఅన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు తయారు చేయడం జరిగింది.

## నల్లగొండ జిల్లాలోని పరిశ్రమలలో స్థానికులకు ఉపాధి

ప్రశ్న వరుస సంఖ్య **279(6768)**

సర్వశ్రీ కె. వెంకటరెడ్డి(నల్గొండ), ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి (కోదాడ)– గౌరవనీయులైన కార్మిక, ఫ్యాక్టరీల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) నల్గొండ జిల్లాలో అనేక పరిశ్రమలు అంటే, సిమెంటు, ఇతర భారీ పరిశ్రమలను నెలకొల్పిన విషయం వాస్తవమేనా?
ఆ) సదరు పరిశ్రమలలో పనిచేస్తున్న ఉద్యోగులలో చాలా మంది స్థానికేతర్లన్న విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, స్థానిక నిరుద్యోగ యువతలలోని అశాంతిని తొలగించడానికి సదరు పరిశ్రమలలో అర్హులైన స్థానికులను మాత్రమే నియమించేలా చూడడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటున్నదా?

**కార్మిక, ఫ్యాక్టరీల శాఖ మంత్రి ( శ్రీ పి. బాబూమోహన్)**

అ) అవునండీ.
ఆ) కార్మిక చట్టాల క్రింద అట్టి ఉద్యోగులకు సంబంధించి స్థానికులు, స్థానికేతర్లు అనే తేడా కూడా లేదు.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె.వెంకటరెడ్డి: మేడమ్ స్పీకర్, మంత్రి గారు మొదటి ప్రశ్నకు అవునని సమాధానం చెప్పారు. మా నల్గొండ జిల్లాలో ముఖ్యంగా సిమెంట్ ఇండస్ట్రీస్‌తో పాటు అనేక ఇతర పరిశ్రమలు కూడా వున్నాయి. అయితే అన్ని పరిశ్రమల్లో కూడా కార్మిక చట్టాల ఉల్లంఘన జరుగుతున్నది. ముఖ్యంగా వేతనాల చెల్లింపుకు సంబంధించి చట్టాలను అసలు పాటించడం లేదు. దాదాపు 10/15 సంవత్సరాల సర్వీస్ వున్న కార్మికులకు కూడా రు.1500 మాత్రమే చెల్లిస్తున్నారు. దానితో పాటు అక్కడ ఆంధ్ర ప్రాంతం వారే ఎక్కువగా పరిశ్రమలు స్థాపించి క్వాలిఫైడ్ కార్మికులున్నా వారికి ఉద్యోగాలివ్వకుండా కేవలం కట్టడం లాంటి కూలి పనులకే మా జిల్లా కార్మికులను వినియోగించుకుంటూ అక్కడ ప్రాంతీయ విభేదాలను సృష్టిస్తున్నారు. ప్రజా ప్రతినిధులం మేము చెప్పినా అక్కడి వారు ఆయా ఉద్యోగాలకు సూటబుల్ కాదంటూ మా జిల్లా కార్మికులకు తీరని అన్యాయ చేస్తున్నారు.
ఉ.9.50

కాబట్టి మీద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేదేమంటే, కనీసం 50 శాతం ఉద్యోగావకాశాలను స్థానికులకు కల్పించేలా చట్టాన్ని తీసుకొస్తారా? పొల్యూషన్‌తోబాటు రోడ్లన్నీ కూడా అక్కడ డ్యామేజీ అవుతున్నాయి. మా జిల్లాకు వచ్చే సబ్సిడీలన్నీ కూడా వాడుకుంటున్నారు. కాని కట్టవలసిన సెస్ మాత్రం వాళ్లు కట్టడం లేదు. సువర్ణ సిమెంట్స్ వారికి ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు వారు వంద కోట్ల రూపాయల రాయితీలు ఇవ్వడం జరిగింది. అయినా కూడా నల్గొండ జిల్లా యువకులకు ఏమాత్రం ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదు. తెలంగాణా, ఆంధ్ర అనే విభేదాలను వాళ్లే సృష్టిస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా స్థానికులకు ఉద్యోగాలను ఇచ్చేలా చట్టం తీసుకరావాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. బాబూమోహన్: అధ్యక్షా, గౌరవ సభ్యులు వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ, నల్గొండ జిల్లాలో ఎన్ని ఫ్యాక్టరీస్ వున్నాయి, ఉన్న ఫ్యాక్టరీలలో కనీస వేతనాలు అమలుపరచడం లేదని, క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని, నిరుద్యోగులకు అన్యాయం జరుగుతోందని, స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని, సిమెంట్ ఫ్యాక్టరీలకు రాయితీలు ఇచ్చారని, అదే విధంగా పొల్యూషన్ వల్ల రోడ్లన్నీ పాడైపోయాయనే విషయాలను తెలియజేశారు. పొల్యూషన్‌కు సంబంధించి పొల్యూషన్

కంట్రోల్ బోర్డు వారు చూసుకుంటారు, అది కార్మిక శాఖకు సంబంధం లేదు, అయినప్పటికీ మా అధికారుల ద్వారా ఎక్కడెక్కడ పొల్యూషన్ వల్ల రోడ్లు డ్యామేజీ అయ్యాయనే విషయాన్ని పిసిబి కు తెలియజేసి చర్యలు తీసుకుంటాం .

నల్గొండ జిల్లాలో మొత్తం 1039 ఫ్యాక్టరీలున్నాయి. అందులో 32654 మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో 30388 మంది పురుషులు కాగా, 2266 మంది మహిళలు . ఈ 1039 ఫ్యాక్టరీలలో 17 సిమెంటు ఫ్యాక్టరీలున్నాయి. ఈ సిమెంటు ఫ్యాక్టరీలలో 4879 మంది కార్మికులు పని చేస్తున్నారు. నల్గొండ జిల్లాలో చాలా శాతం స్కిల్డ్, అన్‌స్కిల్డ్‌కు సంబంధించి చాలామంది స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది. నల్గొండ జిల్లాలో పుష్కలంగా పరిశ్రమలు రావడానికి అవకాశం వుంది. జిల్లాలో పరిశ్రమలు రావడానికి ఔత్సాహికులైన పారిశ్రామిక వేత్తలను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. ఈ కొత్త ఫ్యాక్టరీలు రావడం జరిగితే ఇంకా ఎక్కువగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 1947 నుంచి నేటి వరకు చాలా కార్మిక చట్టాలు వచ్చాయి. ఆ చట్టాలలో ఉద్యోగాలకు సంబంధించి స్థానికులు, స్థానికేత రులు అనే భేదాలేమీ లేవని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను .

శ్రీ కె. వెంకటరెడ్డిః మేడమ్ స్పీకర్, ఉద్యోగాల విషయంలో నల్గొండ జిల్లా వారు ఎక్కువ లేరని చెప్పారు. స్థానికులు, స్థానికేత రులు అనే భేదాలేమీ లేవని, అటువంటి చట్టాలేమీ లేవని మంత్రిగారన్నారు. అటువంటి చట్టాలు తీసుకరావాలని మేము అంటున్నాం . ఫ్యాక్టరీ నిర్మాణ సమయంలో, బిల్డింగులు కట్టేటపుడు మాత్రమే మా జిల్లా వాళ్లను వాడుకుంటున్నారు, ఉద్యోగాలు మాత్రం స్థానికేతురులకు ఇస్తున్నారు. ప్రాంతీయ విభేదాలను సృష్టిస్తున్నారు. స్థానికులకు ఎక్కువ శాతం ఉద్యోగాలు ఇచ్చేలా చట్టం తీసుకరావాలని కోరుతున్నాను.

శ్రీ పి. బాబూమోహన్ః అధ్యక్షా, ప్రస్తుతం అటువంటి చట్టాలేమీ లేవు. కనీస వేతనాలు పే చేయడం లేదన్నారు, తప్పకుండా కనీస వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటాం . కనీస వేతనాల చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## ‘‘చైతన్యం’’ పథకం దారా గిరిజన కుటుంబాల సముద్ధరణ

**ప్రశ్న నెం.280(7014)**

సర్వశ్రీ కొండబాల కోటేశ్వర రావు(మధిర), కె. వెంకటరావు(మల్లేశ్వరం), శ్రీమతి ఎస్. హైమవతీ దేవి(శృంగవరపుకోట), ఎం . వెంకట సుబ్బయ్య(రేపల్లె), శ్రీ డి. నరేంద్ర కుమార్ – గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ప్రభుత్వం ప్రవేశపెట్టిన "చైతన్యం పథకం" ద్వారా ఆర్థికంగా ఉన్నతిని పొందిన గిరిజన కుటుంబాలు ఎన్ని ?

(ఆ) సదరు పథకం క్రింద ఖర్చు చేసిన నిధుల మొత్తం ఎంత?

(ఇ) వాటి వివరాలు ఏమిటి?

**గిరిజన సంక్షేమ శాఖా మంత్రి (శ్రీమతి ఎం .మణికుమారి)ః**

(అ) "చైతన్యం" ద్వారా ఆర్థిక మద్దతు పథకాల క్రింద 15, 542 గిరిజన కుటుంబాలు ఆర్థికంగా ఉన్నతిని పొందాయి.

(ఆ) ఈ పథకం క్రింద రూ. 408.127 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

(ఇ) జిల్లా వారీగా పథకం యొక్క భౌతిక, ఆర్థిక వివరాలు ఈ క్రింది విధముగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | జిల్లా, ఐ.టి.డి.ఎ | లబ్దిపొందిన గిరిజన కుటుంబాలు | ఖర్చు చేసిన మొత్తం |
|---|---|---|---|
| 1. | శ్రీకాకుళం | 114 | 2.733 |
| 2. | విజయనగరం | 822 | 14.228 |
| 3. | విశాఖపట్టణం | 2,639 | 36.280 |
| 4. | తూర్పు గోదావరి | 2,020 | 40.055 |
| 5. | పశ్చిమ గోదావరి | 988 | 16.009 |
| 6. | ఖమ్మం | 1, 446 | 55.176 |
| 7. | వరంగల్ | 818 | 23.796 |
| 8. | అదిలాబాద్ | 157 | 3.822 |
| 9. | శ్రీశైలం | 173 | 1.370 |
| 10. | కృష్ణా | 304 | 8.876 |
| 11. | గుంటూరు | 613 | 21.130 |
| 12. | ప్రకాశం | 618 | 13.670 |
| 13. | నెల్లూరు | 501 | 14.620 |
| 14. | చిత్తూరు | 409 | 9.770 |
| 15. | కడప | 198 | 2.780 |
| 16. | అనంతపూర్ | 530 | 8.380 |
| 17. | కర్నూలు | 374 | 15.930 |
| 18. | మహబూబ్‌నగర్ | 2 | 0.395 |
| 19. | రంగారెడ్డి | 118 | 6.412 |
| 20. | హైదరాబాదు | 170 | 3.607 |
| 21. | మెదక్ | 136 | 4.880 |
| 22. | నిజామాబాద్ | 589 | 29.376 |
| 23. | కరీంనగర్ | 57 | 4.381 |
| 24. | నల్గొండ | 1,736 | 70.451 |
| | మొత్తం | 15,542 | 408.127 |

శ్రీ కొండబాల కోటేశ్వరరావుః అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ వివరాలన్నీ టేబుల్ మీద పెట్టామన్నారు. రూ. 408 లక్షలకు పైగా గిరిజన అప్‌లిఫ్ట్‌మెంటు కోసం ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ పథకాన్ని కొనసాగించడానికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వపరంగా ఏమి చర్యలు తీసుకుంటున్నారు? వెనుకబడిన ప్రాంతాలలోని పేద గిరిజనులకు ఈ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ కంటిన్యూగా వుండవలసిన అవసరం వుంది. అదే విధంగా వీరికి సంబంధించి హౌసింగ్ స్కీము ఏ మేరకు తీసుకున్నారు? డ్వాక్రా సంఘాలను గిరిజన ప్రాంతాలలో ఏమేరకు ఏర్పాటు చేశారు? మిగిలిన ఇతర వివరాలను మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎం . మణికుమారిః అధ్యక్షా, ఈ పథకం క్రింద గిరిజనులకు గృహ నిర్మాణ కార్యక్రమం కూడా చేపట్టడం జరుగుతోంది. సంబంధిత శాఖల ద్వారా దీన్ని చేపడుతున్నాము. గిరిజన ప్రాంతాలలో డ్వాక్రా మహిళలకు శిక్షణ, వ్యవసాయదారులకు శిక్షణ ఇవ్వడం, పలు విధాలుగా వారిని చైతన్యపరులను చేయడానికి ఈ పథకం క్రింద ఏర్పాట్లు చేయడం జరిగింది.

## హజ్ కమిటీ పనితీరు

**స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .280-ఎ(7628-డి.)**

**సర్వశ్రీ అసదుద్దీన్ ఓవైసీ(చార్మినార్), సయ్యద్ సజ్జాద్(కార్వాన్), ముంతాజ్ అహ్మద్‌ఖాన్(యాకుత్‌పురా), అక్బరుద్దీన్ ఓవైసీ (చాంద్రాయణగుట్ట)-** గౌరవనీయులైన ఉన్నత విద్య, వక్ఫ్ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) సదరు కమిటీ ద్వారా హజ్‌కు వెళ్లడానికి హజ్ యాత్రికులకు కడిముల్ హుజ్జాజ్, అమిరుల్ హుజాజా కు అన్ని సదుపాయాలను సమకూర్చేందుకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ సమర్థ అథారిటీగా వున్న విషయం వాస్తవమేనా?
ఆ) ఈ అన్ని వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న సంబంధిత సహాయ కార్యదర్శి ఈవిషయంలో విఫలమైన విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, అందుకు సంబంధించి తీసుకున్న చర్య ఏమిటి?

**ఉన్నత విద్య, వక్ఫ్ శాఖా మంత్రి ( శ్రీ ఎస్.ఎండి. ఫరూక్)ః**

అ) అవునండీ
ఆ) లేదండీ
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఉ.10.00

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I would like to know from the Hon'ble Minister, whether is it a fact that because of negligent and irresponsible behaviour of this person, who is not

even Assistant Secretary but holding charge of Secretary has not forwarded the application of Ameer-ul-Hujaj? He has kept the application with him till the last date ie., 22nd. What are the reasons for not forwarding the application?

Secondly, what are reasons for collecting Rs.100-00 from each pilgrim as miscellaneous expenditure by the Haj Committee? Whereas, the Central Haj Committee is giving hundred rupees for each Hajee as miscellaneous expenditure. Every year, the Haj Committee and the State Government are illegally collecting Rs.5-00 lakhs from all the Hajees.

My third question is that, am I right to say that the Government has issued a G.O. bearing No.597, dated 21-11-2002. The second para of this G.O., says that " On 18th October, 2002 while answering a question put forth by Sri Asaduddin Owaisi, the Minister has given assurance on the Floor of the House for implementation of earlier order of the Government ie., appointment of Mohd. Basheerudding, Assistant Secretary, A.P. State Wakf Board to take charge as Secretary, Haj Committee. Why is that the Minister after issuing a G.O, written a letter dated 27-11-2002 for Mr. Vilayat Hussain to continue as Assistant Secretary? What are the reasons for it? Is it true that your letter is illegal? As a matter of rule, once a G.O., has been issued, the Minister cannot overrule the G.O., by his letter.

Finally, I would like to bring to your notice that Haj Act, 2001 has been passed by both the Houses of Parliament and it has to be implemented here in Andhra Pradesh by having sixteen-member committee before 15th of March. What preparations are being done by the Minister for implementing this Act?

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూఖ్: మేడమ్ స్పీకర్, నిన్న రాత్రి కూడా దీనిని డిస్కస్ చేశాము. There are three questions. Regarding the removal of Assistant Secretary yesterday night కూడా చెప్పాను. I will remove him, no problem. Because of negligence of Assistant Secretary అమీర్-ఉల్-హుజాజ్‌ను పంపించలేకపోయాము. కొంచెం డిలే జరిగింది. We will take action against him. We are collecting Rs.100 from each individual. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్ ఉంటే తప్పకుండా ఆ రూ.100 కూడా తీసివేయటానికి ప్రయత్నిస్తాము. హజ్ యాక్ట్ 2001 వచ్చింది. ఫైల్ కూడా నా వద్దనే ఉన్నది. I have to discuss this matter with the Chief Minister. As per that Parliament Act 16 మంది మెంబర్స్‌ను దాంట్లో తీసుకోవాలి. తప్పకుండా దానిని పరిశీలించి అమలుచేస్తాము.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I request you to come to my rescue. I am sending this G.O., and the letter written by the Minister. The G.O. says that the Government is removing and the letter says that he will not be removed. An assurance has been given to this august House. It is a question of privilege of this august House. Let the Minister be specific as to whether he is going to remove him or not. He should be specific. It is the question of privilege of this august House.

Why you have announced that Andhra Pradesh is going to get special prize for conducting best Haj camp? Why our state did not get that prize? This prize has gone to some state. It has been given to Srinagar. Your own Assistant Secretary has made this announcement. I would like to know as to what steps you are going to take. Madam Speaker, I am sending this G.O., and the letter written by the Minister to you and request you to see it. How can a person continue, despite a G.O., has been issued for his removal?

{The copy of the G.O., and the letter were submitted to the Hon'ble Speaker}

SRI SYED YOUSUF ALI: Madam, Haj is a subject of national commitment. ఎన్నో సంవత్సరాలనుండి ఇక్కడి హజ్ యాత్రికులకు సౌకర్యాలు లేని పరిస్థితుల్లో ప్రభుత్వం రూ.10 కోట్లు ఖర్చుచేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా మన రాష్ట్రంలో హజ్ హౌస్ కట్టటం జరిగింది. ఇక్కడి హజ్ యాత్రికులు గతంలో జిద్దా వెళ్లాలంటే బెంగుళూరునుండి, ఢిల్లీనుండి,

బొంబాయినుండిగాని వెళ్లాలి. గౌరవనీయులైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు, మంత్రివర్యులు ఎన్.ఎమ్.డి.ఫరూఖ్‌గారు ఇంటరెస్ట్ తీసుకున్న ఫలితంగా గత మూడు సంవత్సరాలనుండి హజ్ యాత్రికులు డైరెక్ట్‌గా హైదరాబాద్‌నుండే జిద్దాకు వెళ్లే సౌకర్యం కల్గించటం జరిగింది. ఆ ఘనత ఈ ప్రభుత్వానిదే. హజ్ క్యాంప్ మీరాలంలో నిర్వహించినప్పుడు అసద్‌గారు కూడా ఉన్నారు. హజ్ నిర్వహణలో మన ఆంధ్రరాష్ట్రం గత మూడు సంవత్సరాలనుండి అగ్రస్థానంలో ఉన్నదనే సంగతిని మీద్వారా గౌరవసభ్యులకు గుర్తుచేస్తున్నాను. ముఖ్యంగా రూ.15 లక్షల బడ్జెట్‌ను ఈ హజ్ నిర్వహణకు ప్రభుత్వం కేటాయించిన విషయాన్ని గుర్తుచేస్తున్నాను. దీనిని ఇంకా పెంచవలసిన ఆవశ్యకత ఉందని మనవిచేస్తున్నాను. ప్రతి 500 మంది హజ్ యాత్రికులకు ఒక కడిముల్ హజ్జాజ్ ఉంటాడు. అతనికి అన్ని భాషల్లో ప్రావీణ్యం ఉంటుంది. సెంట్రల్ హజ్ కమిటి నార్మ్స్ ప్రకారం వారిని పంపటానికి రూ.10 లక్షలు బడ్జెట్‌లో కేటాయించిన సంగతిని కూడా గుర్తుచేస్తున్నాను. ఆంధ్రరాష్ట్రంలో మూడు రీజియన్స్ ఉన్నాయి. కోర్టు ఆదేశాల మేరకు వారిని ఎంపికచేయటానికి అధికారులను కూడా పెట్టారు. రెలిజియస్ సబ్జక్ట్ కాబట్టి ప్రభుత్వం కలుగచేసుకుని కోర్టుకు అప్పీలు చేసి ఎలిజిబుల్ రెలిజియస్ లీడర్స్‌ను పంపేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరటం జరుగుతున్నది. ముఖ్యంగా హజ్ యాక్ట్ 2001 వచ్చిన తరువాత 16 మంది మెంబర్స్‌ను పెట్టవలసిన ఆవశ్యకత ఉన్నది. ఆ యాక్ట్ ప్రకారం ప్రభుత్వం వ్యవహరించాలని కోరుతున్నాను. హజ్ నిర్వహణలో మన రాష్ట్రం దేశం మొత్తంలోనే అగ్రస్థానంలో నిలిచిన సంగతి గుర్తుచేస్తున్నాను. రాబోయే హజ్ సీజన్‌లో ప్రభుత్వం హజ్ యాత్రికులకు ఇంకా సౌకర్యాలు కలిగించేవిధంగా చర్యలు చేపట్టాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూఖ్: మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు నేను ఇచ్చిన జి.ఓ.ను నాకే పంపటం జరిగింది. నేను ఇంప్లిమెంట్ చేస్తానని రాత్రి డిమాండ్స్‌కు సమాధానమిచ్చిన సందర్భంలో మాట్లాడినప్పుడే చెప్పాను. రాత్రి దీనిపై డిస్కషన్ జరిగింది, నేను చెప్పాను. మరలా ఇప్పుడు కూడా చెబుతున్నాను. నేను ఇంప్లిమెంట్ చేస్తాను. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబడిన హజ్ యాక్ట్, 2001ను నేను ఇంప్లిమెంట్ చేస్తాను. No Problem. నేను నిన్ననే ఫైల్ చూశాను. మీరు డిక్టేట్ చేస్తే ఎట్లా? నేను ఇంప్లిమెంట్ చేయకుండా ఎందుకు ఉంటాను? యూసఫ్ ఆలీగారు చాలా విషయాలు చెప్పారు. హజ్ యాత్రికుల సౌకర్యార్థం ఈ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు మరెవ్వరూ చేపట్టలేదు. పర్మనెంట్ హజ్ హౌస్ కట్టాము. అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేశాము. అవార్డ్ తీసుకోవటానికి కాశ్మీర్ ఎందుకు వెళ్లలేదని అడిగారు. ప్రభుత్వ కార్యక్రమాలు ఉండటంవల్ల అవార్డ్ తీసుకోవటానికి వెళ్లలేకపోయాను. అసిస్టెంట్ సెక్రటరి విషయం వారు అడిగారు. అతనిపై రెండు, మూడుసార్లు ఎలిగేషన్స్ వచ్చాయి. I will remove him.

## కడప జిల్లా రేగులకుంట అగ్నిప్రమాద బాధితులకు పునరావాసం, నష్ట పరిహారం చెల్లింపు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.200–బి(7629-ఒ)

Given notice by: Sarvasri P. Brahmaiah, G. Appala Suryanarayana, K. Venkata Rao and R.S.D.P. Appala Narasimha Raju(Bheemunipatnam).

(a) Whether it is a fact that 420 houses in two dalit localities of Rekulakunta, a submergible village under Somasila Project in Cuddapah District have been gutted down in fire?
(b) If so, the steps taken by the Government to rehabilitate the victims and to pay compensation to them?

**HON'BLE MINISTER FOR REVENUE (SRI P. ASHOK GAJAPATHI RAJU):**

(a) The fire accident was occurred at Rekulakunta Harijana Wada and Arundhathi Wada of Gopavaram Mandal on 5-3-2003 and 219 houses were gutted. The monetary relief and gratuitous relief was disbursed to 219 fire victims.

(b) Rehabilitation in one of the 14 villages upto contour 320 under Somasila submergence for which land acquisition has been initiated.

A survey has recently been done in all these 13 villages through district level teams to identify all the structures for which compensation / exgratia has to be paid. Some of the structures have already been included in the draft notification issued by Special Collector, Somasila.

Certain structures, which have got left out in the notification, will be included in a supplementary notification and compensation for the structures will be paid after finalization of the land acquisition process.

ఉ 10.10

శ్రీ పి. బ్రహ్మయ్య : మేడమ్ స్పీకర్, కడప జిల్లా సోమశిల ముంపు ప్రాంతాల్లో వుండే 120 గ్రామాలలోని రేకులకుంటలో వున్న హరిజనవాడ, అరుంధతీవాడ లో 420 కుటుంబాలు నివాసం వుంటున్నాయి. సోమశిల ముంపు ప్రాంతానికి సంబంధించినటువంటి నష్టపరిహారం కోసం 15 సంవత్సరముల నుంచి తిరుగుతూ యిబ్బందిపడుతున్నారు. ఆ గ్రామంలో వుండే వాళ్లకు వున్న అర ఎకరం పొలం కూడా మునిగిపోయి, వ్యవసాయం కూడా చేసుకొనే పరిస్థితులు లేవు. మొన్న 3,5 తేదీలలో 2,3 దళితవాడలు అగ్నికి ఆహుతై, భస్మమైపోయినవి. మా జిల్లా మంత్రిగారు, కలెక్టరు గారు అక్కడికి రావడం జరిగింది. అక్కడి వాళ్లు చెట్ల క్రింద సంసారం వుండే పరిస్థితి వుంది. మొత్తం 420 కుటుంబాల దళితులు మంత్రిగారిని కలిసి, నష్టపరిహారం విషయములను చెప్పుకోవడం జరిగింది. ఒకసారి డి.యం .జి.డి. ఏర్పాటు చేస్తే సగం ఇళ్లు మాత్రమే గుర్తించి మిగిలిన సగం నివాసం వుంటున్న ఇళ్లు గుర్తించడం జరగలేదు. ఈ విషయం ఇలా వుండగా గోరుచుట్టుపై రోకటిపోటులా, ఈ నెల 5వతేదీన మరలా ఇళ్లు అన్నీ కాలిపోవడం జరిగింది. వారికోసం, మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఈసారి అయినా వారికి ఏలాంటి కష్టం కలుగనీయకుండా, ఆ మిగిలిన ఇళ్లన్నీ కూడా సప్లిమెంటరీ డి.యం.జి.డి. చేసి, ఆ పేద వాళ్లకు దయతో న్యాయం చేయాలని కోరుతున్నాను. రెండవది, 320 కుటుంబాలు భార్యా, బిడ్డలతో దారుణంగా ఎండకు, వానకు తడుస్తూ చెట్ల క్రింద నివాసం వుంటుంటే ఎలా వుంటుందో మీరే ఆలోచించండి. వారికి కనీసం ఐ.ఎ.వై. పథకం క్రింద ఇళ్లను ఏర్పాటుచేసి, వారికి పునరావాసం కల్పించాలని కోరుతున్నాను. వారికి ఇప్పటికే 1981 నుంచి సోమశిల ముంపుకు సంబంధించి నష్టపరిహారం రావలసివుంది. స్పెషల్ ఆఫీసరు, కలెక్టరు గారు నెల్లూరులో వున్నందువలన గొప్ప వాళ్లు గ్రామాలలోకి పోయి పనిచేసుకొని, నష్టపరిహారం తీసుకున్నారు. మానవతా దృష్టితో ఆ 14 గ్రామాలలో వున్న కొమ్మూరు మొదలగు దళితవాడలలోని పేదవారికి ప్రయారిటీ క్రింద నష్టపరిహారం యిచ్చి, పునరావాసం కల్పించడానికి అవసరమైనటువంటి చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam, there are two angles to the issue. One is Fire Accident. We will give according to the relief scale and that will be done. The Administration has reported that they were attending as far as relief is concerned.

The second part of the issue is as regards the problems relating to Somasila Project. It has been informed from the office of the Special Collector that on the request of the District Collector, Cuddapah, Rs.2.50 crores has been released to these victims. There is a procedure that has to be followed in identifying the areas and families . The Hon'ble Member has said that some problems are still there and that some people have been left un-identified. I will bring this to the notice of my colleague so that he will get it examined and followed according to the law of the land.

## జీరో అవర్

శ్రీ పి. సుదర్శన్ రెడ్డి (బోధన్)ః మేడమ్ స్పీకర్, ఇది మేజర్ ఇరిగేషన్‌కి సంబంధించిన ఇస్యూ. నా బోధన్ నియోజకవర్గములో వున్న బిలాల్ ట్యాంక్ 1500 ఎకరాలలో వుంది. బోధన్ మున్సిపాలిటీలో సుమారు 80,000 మందికి త్రాగడానికి మంచి నీరు ఆ ట్యాంకు ద్వారానే ఉపయోగించుకుంటున్నాము. అగ్రికల్చర్ రైతులు కూడా సుమారు 3,000 ఎకరాలకు ఆ ట్యాంకు పైన ఆధారపడి వున్నారు. బోధన్‌లో షుగర్ ఫ్యాక్టరీ వుంది. ప్రతి సంవత్సరము 4,5 లక్షల షుగర్ కేన్ క్రషింగ్ చేస్తాము. దానికి కావలసినటువంటి వాటర్ ఆట్యాంకు నుండే ఉపయోగించుకుంటున్నాము. గత మూడు సంవత్సరముల నుంచి దానికి కనీసం రిపేరు కూడా చేయలేదు. ఆ ట్యాంకుకు 13 ఫీట్ల కెపాసిటీ వుంది. ఆ 13 ఫీట్లు నీళ్లు వస్తే, షుగర్ ఫ్యాక్టరీకి గాని, త్రాగడానికి గాని ఇబ్బంది లేకుండా వుంటుంది. అగ్రికల్చరల్ ల్యాండ్స్ పండించుకోడానికి సౌకర్యంగా వుంటుంది. ఏదైతే 13 ఫీట్ల కెపాసిటీ వుందో, కేవలం 11 ఫీట్లు రాగానే ట్యూబ్స్ లీకేజీ ద్వారా గాని, రిపేర్లు చేయకుండా వుండడం వల్ల గాని వాటర్ లీకేజి అయ్యి, చాలా ఇబ్బంది అవుతుంది. గత 2 సంవత్సరముల నుండి బోధన్ పట్టణంలో ఆల్టర్‌నేట్ డే వాటర్ యిస్తున్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని, మేజర్ ఇరిగేషన్ మినిష్టరు గారు భిలాల్ ట్యాంకును ఇమ్మెడియట్‌గా రిపేరు చేయించాలి. అదే కాకుండా మిడతల్లి మండలంలో ఒక ఛానల్ వుంది. అప్పటి నైజాంగారు కట్టించిన ఛానల్ అది. దానిలో కనీసం 700 ఎకరాలు వుంది. దానిలో ఛానల్స్ బాగాలేకున్నా,క్రిందివారికి ఏదైతే సీపేజ్‌తో వాటర్ వస్తుందో, ఆ సీపేజ్‌తో క్రిందికి కూడా వాటర్ రాకుండా పైన వారికి సరిపోయేటట్లు వుంది. కాబట్టి దానిని కూడా ఇమ్మెడియట్‌గా రిపేరు చేయించాలి. నా నియోజకవర్గంలో నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్స్ కంప్లీట్ చేశారు. వాటిలో కేవలం పైప్‌లైన్ రిపేరు చేయక చాలా ఇబ్బంది అవుతుంది. ఆ పైప్‌లెన్స్ కూడా రిపేరు చేస్తే కనీసం 10 వేల ఎకరాలకు వాటర్ వస్తుందని మీద్వారా మేజర్ ఇరిగేషన్ మంత్రిగారికి చెబుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ః మేడం, గౌరవసభ్యులు 3 అంశాలు చెప్పారు. మేజర్ ఇరిగేషన్ మినిష్టరు గారు మీటింగులో వున్నారు. వారికి ఇది తప్పనిసరిగా కన్వే చేస్తాను.

శ్రీ అయ్యాజీ వేము, మానేపల్లి (నగరం)ః అధ్యక్షా, ఇది కోఆపరేటివ్ శాఖా మంత్రిగారికి సంబంధించిన విషయం . నా నియోజక వర్గం పరిధిలో కడల, ముంగటేరు సొసైటీలు రైతులకు సంబంధించినటువంటి రుణాల వసూలు విషయంలో కోఆపరేటివ్ అధికారులు రైతుల ఇండ్లలోకి వెళ్లి, వంట సామానులు, కుర్చీలు, బల్లలు కూడా జప్తు చేసి వేలంపాట చేస్తున్నారు. ఈ సన్నకారు, చిన్నరైతుల దగ్గర రుణాలను వసూలుచేసేటప్పుడు, వారి ఇంటిలో వున్నటువంటి భోజనం చేసే సామగ్రిని కూడా జప్తు చేసి వేలం వెయ్యడం జరుగుతుంది. అసలే కరువు కాలం . పంటలు పండించుకోలేనటువంటి పరిస్థితిలో వున్నారు. దయచేసి అధికారులు రుణాలను వసూలుచేయడం కొరకు వేలంపాట వేసి జప్తు చేయడమనే కార్యక్రమాన్ని పంటలు కోతలు కోసే వరకైనా నిలుపుదల చేసి రైతులను ఆదుకోవలసిందిగా మీద్వారా గౌరవ సహకారశాఖా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావు ః అధ్యక్షా, గౌరవసభ్యులు వేమా గారు చెప్పింది నోట్ చేసుకున్నాను. వారు డెల్టా ప్రాంతంలో కరువు అంటున్నారు. అది కరెక్ట్ కాదు . పంటలు పూర్తిగా పండుతున్నవి. కరువు ప్రాంతం మాత్రం కాదు.

మేడమ్ స్పీకర్ ః ఇద్దరిదీ ఒకటే జిల్లా కదా, కూర్చోండి.

جناب ممتاز احمد خاں - قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی کو اولڈ سٹی کی ترقی دینے کیلئے قائم کیا گیا تھا - قلی قطب شاہ ڈیولپمنٹ کو 2.86 crore روپئے بجٹ دیا گیا - اس اتھارٹی کے ملازمین کی تنخواہوں کیلئے ایک کروڑ تیرہ لاکھ روپئے خرچ ہو جاتے ہیں - گورنمنٹ کو چاہئے کہ کم سے کم قلی قطب شاہ اتھارٹی کو 20 کروڑ روپے بجٹ دیا جائے تاکہ اولڈ سٹی کی ترقی ہو سکے - اس اتھارٹی کا آفیس ا ولڈ سٹی میں بلدیہ کے ایک خستہ حالت بلڈنگ میں قائم کیا گیا اس آفیس کو بھی وہاں سے خالی کرنے کی کوشش کی جارہی ہے - اگر اس اتھارٹی کو فنڈ زیادہ سے زیادہ دیا جائے تو وہاں کا Administrator کام کر سکتا ہے - قلی قطب شاہ ڈیولپمنٹ اتھارٹی کے چیرمن خود چیف منسٹر ہے انھوں نے آج تک ایک بھی میٹنگ طلب نہیں کی ہے - بڑی افسوس کی بات ہے کہ پرانے شہر کی ترقی کی بات حکومت تو کرتی ہے لیکن قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی کو بجٹ نہیں دیتی پھر اولڈ سٹی کی ترقی کیسے ہو گی - میں حکومت سے مطالبہ کرتا ہوں کم سے کم قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی کو 20 کروڑ روپئے بجٹ دیا جائے -

ఉ. 10.20

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, తప్పకుండా పరిశీలన చేస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం ఆర్.టి.సికి సంబంధించినది. రోజుకి కోటి మందిని చేరవేసే ఆర్.టి.సి నష్టాలలో ఉంది. ప్రత్యేకంగా రాత్రి 11.00 గంటలకు దిల్‌సుఖనగర్ డిపోలో ప్రయివేటు వాహనాలు వెళ్తుంటే కొంతమంది వ్యక్తులు, ఆర్.టి.సి వాళ్లు, ఇతరులు కలిపి వాటిని ఆపేసి పట్టుకున్నారు. ప్రయివేట్ బస్ విశాఖపట్టణం నుండి హైదరాబాదుకు రావలసినది పోయి, హైదరాబాదు నుండి విశాఖపట్టణం పోతుందని టికెట్స్‌తో సహా తీసుకొచ్చి పెద్ద గొడవ చేసి ఇప్పుడు మంత్రిగారితో మాట్లాడండీ, మమ్ములని ఎవరు కూడా ఏమి చేయలేరు అని అన్నారు. అప్పుడు వారు మాకు సహాయం చేయవలసింది పోయి వాళ్లకు సహాయం చేస్తున్నారని చెప్పారు. ఇమ్లీబన్ బస్ స్టేషన్ నుండి గాక, దిల్‌సుఖనగర్‌లో ప్రయివేటు బస్సులు పెట్టి తీసుకెళ్తున్నారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ వెంబడి పడుతున్నారు కాని, వీళ్ల వెంబడి పడడం లేదు. కాకులను కొట్టి, గద్దలకు వేసే కార్యక్రమం ఎన్ని రోజులు చేస్తారు? వీడేమో చిన్న చిరుద్యోగి, వాళ్లేమో పెద్దలు, ఆ పెద్దలలో ఎవరికి ఏ లాభం వుందో తెలియదు. ఇన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఆర్.టి.సికి సంబంధించి ఫ్లీట్ వినియోగంలో 99.3 శాతంతో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉంది. ఇంధనంనో మూడవ స్థానం ఉంది. వీళ్లు కనుక ప్రయివేటు బస్సులను ఆపేస్తే 800 కోట్ల రూపాయలు లాభం రావాడానికి అవకాశం ఉంది. ప్రభుత్వానికి వంద కోట్లు అధనంగా వస్తుంది. ప్రభుత్వానికి ఈ విషయం ఎందుకు అర్థం కావడం లేదా తెలియదు. నిన్న రాత్రి ఏ.పి. 31 యు 2223 నెంబరు గల బస్సు విశాఖపట్టణం నుండి హైదరాబాదుకు రాకుండా హైదరాబాదు నుండి విశాఖపట్టణానికి వెళ్తున్నది. ఒక్క నెంబరుతో రెండు మూడు బస్సులు నడస్తున్నాయి. నేను ఈ విషయంలో పలుమార్లు చర్చ జరిపాను. సజావుగా వున్న ఆర్.టి.సిని నిర్జీవం చేస్తున్నారు. ఎందుకని ఈ విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారో తెలియడం లేదు. రాయికైనా కనికరం ఉంటుంది కాని ప్రభుత్వానికి కనికరం ఉండడం లేదు. దయచేసి ఈ విషయంలో తగిన విధమైన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ యం .దామోదర్ రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ వి. యలమంద రావు(వినుకొండ ): అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం ట్రాన్స్‌పోర్ట్ మినిస్టరు గారికి సంబంధించినది. ఈరోజు జంటనగరాలలో శబ్ధ కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్నది. ఆర్.టి.సి బస్సులు వల్ల కాని ప్రైవేట్ బస్సులు వల్ల కాని ఆటోల వల్ల కాని హై డెన్సిటీ హార్న్స్ ఉపయోగించడం వల్ల శబ్ధ కాలుష్యం పెరిగిపోతుంది. హై డెన్సిటీ హార్న్స్ ఉపయోగించడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఆరోగ్యానికి కూడా ఇబ్బంది కలిగే ప్రమాదం ఉంది. కాబట్టి వాటిని అరికట్టడానికి చర్యలు తీసుకోవలసినదిగా మంత్రి గారిని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, సంబంధిత మంత్రి గారికి తెలియజేసి తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ చదలవాడ కృష్ణ మూర్తి(తిరుపతి): అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం హోం మినిస్టరు గారికి సంబంధించినది. తిరుపతి నియోజక వర్గం ఐదు లక్షల పాపులేషన్ కలిగినటువంటి నియోజక వర్గం. ఆ నియోజక వర్గం ఈనాడు పెరుగుతున్నటువంటి జనాభా వల్ల, వస్తున్నటువంటి యాత్రికులతో ఆ పట్టణంలో పోలీసు శాఖ కమీషనరేట్ ఏర్పాటు చేయాలని గతంలో గౌరవ ముఖ్యమంత్రి గారికి చెప్పడం జరిగింది, హోంమినిస్టరు గారికి కూడా మనవి చేయడం జరిగింది. వస్తున్నటువంటి యాత్రికులను దృష్టిలో పెట్టుకొని అక్కడ ఉన్నటువంటి పవిత్రతను, శాంతిభద్రతలను కాపాడవలసిందిగా ఈ

విషయాలలో తప్పకుండా శ్రద్ధ తీసుకోవాలని దానిని కమీషనరేట్ చేయవలసిన అవసరం ఉందని మీ ద్వారా గౌరవ మంత్రి వర్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, సభ్యుల రిక్వెస్ట్ పెండింగ్‌లో ఉంది. అప్రాప్రియేట్ టైంలో తప్పకుండా యాక్షన్ తీసుకుంటామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పై. రాజా రామచందర్(కైకలూరు): అధ్యక్షా, నేను ప్రస్తావించబోయేది పంచాయత్ రాజ్ మినిస్టరు గారికి సంబంధించినది. ఈరోజు పేపర్‌లో కూడా వచ్చింది, కైకలూరుకి సంబంధించి 1973లో లక్షా యాభై వేల కపాసిటీతో వాటర్ ట్యాంక్ కట్టడం జరిగింది. అప్పుడు పది వేల జనాభా ఉన్నారు. ఇప్పుడు ప్రస్తుతానికి నాలుగు లక్షల కపాసిటీతో ముప్పై వేల రూపాయలు ఖర్చుపెట్టి నాలుగు ఫిల్టర్ బెడ్స్, రెండు వాటర్ సంప్స్ కట్టారు, కాని పైప్‌లైన్స్ లేక చాలా ఇబ్బందిగా వుంది. దానికి రెండు లక్షల రూపాయలతో ఒక ఎస్టిమేటు, 36 లక్షల రూపాయలతో ఇంకొక ఎస్టిమేటు గవర్నమెంటు ప్రామిస్ చేయడం జరిగింది. దీనికి 15 లక్షలరూపాయల కాంట్రిబ్యూషన్ పెట్టడానికి ప్రజలు అంగీకరించారు. కాబట్టి 43 లక్షల రూపాయలు శాంక్షన్ చేయవలసిందిగా కోరుతున్నాను. భారీ నీటి పారుదల శాఖామాత్యులకు సంబంధించి కైకలూరు నియోజక వర్గంలో అదేవిధంగా ముదినేపల్లిలో మంచినీటికి కొంత ఇబ్బందిగా ఉంది. పశువుల చెరువులోకి నీళ్లు ఇవ్వడం వీలు లేదని ఆపేశారు, అదే విధంగా చాపల చెరువుకు కూడా నీళ్లు ఇవ్వడం ఆపేశారు. గౌరవ ముఖ్యమంత్రి గారిని నేను కలిసి అడగడం జరిగింది. ఈ నెలాఖరుకి తప్పనిసరిగా మంచినీళ్లు సప్లై చేయవలసిందిగా కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను, తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

## అర్జీల సమర్పణ

డా. జి. చిన్నారెడ్డి, శ్రీ డి. శ్రీనివాస్, శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి , శ్రీ అయ్యాజీ వేమ మానేపల్లి, శ్రీ యం . ధర్మారావు, డా. యం .వి. మైసూరా రెడ్డి గారలు గౌరవ స్పీకరుకు అర్జీలు సమర్పించారు.

## స్పెషల్ మెన్షన్

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి): అధ్యక్షా, 1991 వ సంవత్సరంలో నెల్లూరు జిల్లా వెంకట గిరి మండలంలో పెట్లూరు గ్రామ సమీపంలో నిమ్మ పరిశోధనా కేంద్రం స్థాపించారు. ఇది ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ పరిశోధనా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉంది. ఈ సెంటర్ రాష్ట్రంలోని పరిశోధనా కేంద్రాలన్నింటిలో ముఖ్యమైన మూడు కేంద్రాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. దీనికి 98 ఎకరాల 7 సెంట్ల భూమి వుంది అందులో నలభైనాలుగున్నర ఎకరాలలో సాగుబడి జరుగుతుంది. ముఖ్యంగా, నిమ్మ, చీని, మామిడి పండ్ల మీద పరిశోధనలు జరుగుతున్నాయి. చింత, నేరేడు, జామ, వెలగ, మారేడు, బేరి, సపోట, ఉసిరిక వాటిలో కొద్ది స్థాయిలో మాత్రమే పరిశోధనలు జరుగుతున్నాయి. దీని మీద 2000-2001 సంవత్సరానికి మూడు లక్షల డెబ్బది ఎనిమిది వేల ఆదాయం వచ్చింది, 2001-2002 సంవత్సరానికి నాలుగు లక్షల ఇరవై ఎనిమిది వేల రూపాయల ఆదాయం వచ్చింది, 2002-2003 నవంబర్ వరకు వచ్చిన ఆదాయం ఎనిమిది లక్షల డెబ్బది నాలుగు వేల రూపాయలు. నర్సరీ మొక్కల ద్వారా, సీడ్స్ ద్వారా వచ్చింది. ఇంతటి ప్రాముఖ్యత కలిగినటువంటి ఈ సంస్థకు సమస్యలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా నీటి వసతులు ఉంటే ఆదాయం గణనీయంగా పెంచుకోవచ్చు. అందువల్ల కొత్త బోర్స్ కావాలని నన్ను అడిగారు. ఈ పరిశోధనా కేంద్రంలో తూర్పు, పశ్చిమ ప్రాంతాలలో గల రోడ్లరాకపోకలు అనుకూలంగా లేవు. వాటిని కనీసం

గ్రావెల్ రోడ్లుగా అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. సిబ్బంది గృహాలకు 45 సెంట్ల భూమి కేటాయించడం జరిగింది. కాని గృహాల నిర్మాణం చేపట్టలేదు. అది వెంటనే అమలు చేయాలని కోరుతున్నాను. ప్రయోగశాల మరియు ఆఫీసుకు సరైన భవన వసతులు లేవు. స్టోర్ షెడ్, గ్యారేజ్ మరియు పని ముట్లకు అవసరమైన భవనాలు నిర్మించాలని కోరుతున్నాను. విద్యుత్‌సరఫరాలో తరచు అంతరాయం కలుగుతుంది కావున, టౌన్‌ఫీడర్ నుండి సదర పరిశోధనా కేంద్రానికి ప్రత్యేక విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ఉ.10.30

ప్రయోగశాలలకు 6 కె.వి. ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు చేయాలి. అధ్యక్షా, ఇది రెండు, మూడు శాఖలకు సంబంధించింది. వేరే ఫార్మ్‌లో ఉంటే నాకు జవాబు రాలేదు.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ః నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖామాత్యులకు తెలియచేయడం జరుగుతుంది.

శ్రీ పి. నారాయణస్వామి నాయుడుః నోట్ చేసుకోవడం జరిగింది. పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఏ.వి. సూర్యనారాయణ రాజుః మత్స్య శాఖకు సంబంధించింది. గతంలో ఇదే శాసనసభలో మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తూ, తూర్పు గోదావరి జిల్లా, రాజోలు నియోజకవర్గం పల్లెపాలెం అనే గ్రామంలో మినీ హార్బర్ నిర్మాణానికి ప్రతిపాదనలు శాంక్షన్ చేస్తున్నామని వారు ప్రకటించడం జరిగింది. ఆ గ్రామంలో షోర్ వైర్‌లెస్ స్టేషన్ ఉంది. ఇక్కడ కృష్ణా జిల్లా నుండి పశ్చిమ గోదావరి జిల్లాలనుండి ఇంకా సుదూర ప్రాంతాల నుండి మెరైన్ బోట్స్ వస్తూ ఉంటాయి. ఇది ప్రధానమయిన గ్రామము. లిస్ట్ చూస్తే అందులో ఇది లేదు. ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమాన్ని సంరక్షించడం కోసం ప్రత్యేక నిధులిచ్చి ఆదుకోవడం జరిగింది. లక్షలాది రూపాయల చేపల మార్కెటింగ్ ఇక్కడ జరుగుతున్నది. ఈ విషయంలో గౌరవ మంత్రిగారు పరిశీలించాలని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహారావుః రాజోలు నియోజకవర్గంలో పల్లెపాలెం గ్రామం ఉంది. అది లిస్ట్‌లో రావడానికిగాను ప్రయత్నం చేస్తాము.

డా.యం.వి.మైసూరారెడ్డిః పాయింట్ ఆఫ్ సబ్మిషన్. నిన్న తమరు ఉన్నప్పుడు, ప్రభుత్వం ఫైల్స్ పరిశీలనకు పెట్టాలని అన్నారు. అర్జునరావుగారు నిర్ణయాలు తీసుకున్న ఫైల్స్, శరత్‌చంద్రగారు నిర్ణయాలు తీసుకున్న ఫైల్స్ స్పీకర్‌దగ్గర పెడతామన్నారు. మళ్లీ చాలా ఆలస్యమయితే తారుమారయ్యే అవకాశం ఉంది. శాసన సభ ఉండేది ఇంకా రెండు రోజులు మాత్రమే. 31వ తేది ఆఖరు తేది. ఎప్పుడు పెడతారో చెప్పమనండి. 30వ తేది లోపు పెట్టమనండి.

శ్రీ వై. రామకృష్ణుడుః స్పీకర్ దగ్గర ఫైల్స్ పెట్టడానికి హౌజ్ లేకపోయినా పెట్టవచ్చు. మెంబర్స్ చూసుకోవచ్చు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః పాయింట్ ఆఫ్ సబ్మిషన్. ఈ హౌజ్‌లోఇంతకుముందు ఉన్న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారు అప్పుడు ఫైల్స్ పెడతామన్నారు. పెట్టలేదు. ఇప్పుడు బి.వి. మోహన్‌రెడ్డిగారు మంత్రిగా సిటికి సంబంధించిన రోడ్ల లిస్ట్ ఇస్తామన్నారు. అదీ ఇవ్వలేదు. తేజ టి.వికి సంబంధించిన ప్రివిలేజ్ మోషన్ నిన్న ఇచ్చాను. అది కూడా రెఫర్ చేయాలని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. మిగతా రెండింటి గురించి కూడా చెప్పమనండి.

శ్రీ వె. రామకృష్ణుడుః కొన్ని కొన్ని సంధర్భాలలో మీకు తెలుసు. ప్రభుత్వం ఫైల్ పెడతామని మీటింగ్ పెట్టినప్పుడు చూడడానికి రానే రాని సంధర్భాలు చాలా ఉన్నాయి. ప్రభుత్వం పెట్టడానికి సిన్సియర్‌గా ఉంది. మేము పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః మిగతా వారు అడిగినప్పుడు సమాధానం వస్తుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః మిగతా వారు అడిగినప్పుడు సమాధానం వస్తుంది.

మేడమ్ స్పీకర్ః నేను రిజిడ్‌గా ఉంటే చాలా మందికి అవకాశం రాదు.

శ్రీ ఇ. తిరుపతి నాయుడు(కనిగిరి)ః అధ్యక్షా, ఇది పనికి ఆహార పథకం అవినీతి భాగవతం. ముఖ్యమంత్రిగారి దృష్టికి తమద్వారా తీసుకువెళ్లదలచాను. ప్రకాశం జిల్లాలో జిల్లా పరిషత్తు అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు ఏ విధంగా పేదల పనికి ఆహార పథక బియ్యాన్ని తింటున్నారనేది తమ దృష్టికి తీసుకురాదలచాను. ఉదాహరణకు నా నియోజకవర్గమయిన కనిగిరిలో జరిగిన అవినీతి. సిమెంట్ రోడ్డును రు.3,16,00,000లకు జూలై, 2002లో మంజూరు చేశారు. ప్రజల నుండి రు.50 లక్షల విరాళాలు, జిల్లా పరిషత్తు నుండి రు.50 లక్షలు, యం.పి.గారి నుండి రు.20 లక్షలు ఇవ్వడం జరిగింది. రు.1 కోటి 20 లక్షలు పోతే రు.1 కోటి 80 లక్షల బియ్యం ఏ విధంగా స్వాహా చేయడానికి ప్రయత్నం చేశారో చెబుతున్నాను. సిమెంట్ రోడ్డు కూలీలకు ఎంత పని ఉంటుంది? సిమెంట్ ఖరీదు ఎంత? కంకర ఖరీదు ఎంత, ఇసుక ఖరీదు ఎంత, కూలీలకు ఎంత నిష్పత్తి ఉంటుంది?

కూలీలకు 60 శాతం బియ్యం మంజూరు చేశారు. 20 లక్షల రూపాయల సిమెంటు మంజూరు చేస్తే రు.8 లక్షలుపోను రు.12 లక్షలు కూలీలకు కలెక్టరు, జిల్లా పరిషత్తు అధ్యక్షులు ఇస్తున్నారు. ఈ విషయంలో కూలీలకు 60 శాతం , మిగతా సిమెంట్, మెటీరియల్ 40 శాతం మంజూరు చేశారు. అయితే జూలై, 2002 లో బియ్యం ధర రు.5.60 నుండి రు.7.60కి పెరిగింది. దానితో ప్రజల విరాళాలు గిట్టుబాటు కాదని వెనుకకు తీసుకోవడం జరిగింది. తరువాత రు.8.60కి పెరిగింది. మళ్లీ డిసెంబర్‌లో వెనుకకు తీసుకున్నారు. ఫిబ్రవరి 26, 27వ తేదీలలో డి.డిలు కట్టి ధాన్యం మంజూరు చేయడం జరిగింది.ఇప్పుడు మళ్లీ మొదలు పెట్టారు. రేటు పెరిగిందని ఒకసారి క్యాన్సిల్ చేసి ఆ పథకం కింద దాదాపు నాలుగైదు వేల టన్నుల బియ్యాన్ని స్టాక్‌లో కలెక్టరు, జిల్లా పరిషత్తు అధ్యక్షులు పెట్టుకుంటున్నారు.

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ః మినిస్టర్ ఫర్ పంచాయితీరాజ్, ఈ విషయాలు నోట్ చేసుకొని తగు చర్యలు తీసుకునే విధంగా చేయండి.

డా. ఎన్. జనార్ధనరెడ్డిః గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. తగిన చర్యలు తీసుకుంటాము.

Madam Speaker: Now the House is adjourned for " Tea " break for 10 minutes

( The House then adjourned at 10.39 A.M. for Tea break for 10 minutes )

"టీ " విరామం అనంతరం సభ తిరిగి ఉ. గం. 11.05 ని.లకు సమావేశమయినది
( శ్రీ యం.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

## 304 వ నియమము క్రింద ప్రస్థావించబడిన అంశములు

### 1. విజయ నగరం జిల్లాలో తోటపల్లి రిజర్వాయరు నిర్మాణం గురించి

శ్రీ గద్దె బాబూరావు: ఈ తోటపల్లి రెగ్యులేటర్‌ని బ్యారేజ్‌గా చేయడం కోసం 1995 నుండి దాదాపు 15సార్లు ఈ గౌరవ సభలో ఈ అంశం లేవనెత్తడం జరిగింది. గౌరవ మంత్రి శ్రీహరిగారు ఇక్కడే ఉన్నారు. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల ప్రజలు తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రిగారు న్యాయం చేస్తారనే ఆశతో ఉన్నారు. ఎందుకంటే, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల గురించి తమకు తెలుసు. అవి వెనకబడ్డ జిల్లాలుగా గుర్తించబడ్డాయి. అదే విధంగా అన్ని వనరులు ఉండి నిర్లక్ష్యం చేయబడి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆ రెండు జిల్లాలు కనీసం కన్నెత్తి కూడా చూడకుండా నిర్లక్ష్యం చేయబడ్డాయి. ఆ మాట ఎందుకు అన్నానంటే వెంగళరాయసాగర్, ఆంద్రా, మడ్డివలస వీటన్నింటిని 1974లో, 1978లో, 1976లో కాంగ్రెస్ ప్రభుత్వం శంఖుస్థాపన చేస్తే, చంద్రబాబునాయుడిగారి ప్రభుత్వంలో పూర్తి చేయడం జరిగింది. ఇది వాస్తవం కాదా, ఒక్కసారి గౌరవసభ్యులను గుర్తు చేసుకోవలసిందిగా కోరుతున్నాను. అవి ఎలా పూర్తి చేశారో అదే విధంగా తోటపల్లి రెగ్యులేటర్, రిజర్వాయరుగా చేస్తారని తప్పకుండా అక్కడి ప్రజలంతా ఆశతో ఉన్నారు. ఈ తోటపల్లి రెగ్యులేటర్ రెండు జిల్లాలకు ఉపయోగపడి సాగునీరు, త్రాగునీరు అందించే ప్రాజెక్ట్. అయితే ఇక్కడ ఈ రెగ్యులేటర్ అనేది 1908లో దాదాపు 100 సంవత్సరాలది. 1908లో నిర్ణయించారు. దాని ద్వారా ప్రస్తుతం 64,000 ఎకరాలు మాత్రమే ఇరిగేషన్ అవుతుంది. 1996-97లో కాలపరిమితి అయి ఈనాడు 9 సంవత్సరాల నుండి వాహనాలువెళ్లడానికి నిరోధించి ప్రక్కనే వెళ్లడానికి వేరే బ్రిడ్జ్ కట్టారు. ఏ క్షణంలో అయినా ఈ రెగ్యులేటర్ పడిపోతుందని చీఫ్ ఇంజనీర్ల రిపోర్ట్ ప్రకారంగా ట్రాన్స్‌పోర్ట్‌ని నిరోధించారు. ఇది విజయనగరంలో గరుగుబిల్లి మండలంలో తోటపల్లి ప్రాంతంలో ఉంది.

ఉ.11.10

ఈ రెగ్యులేటర్ ఎలాగూ పడిపోతుంది కాబట్టి దీనిని నాగావళి నది మీద బ్యారేజ్‌గా నిర్మించాలని 1977-78 లో ఒక ప్రతిపాదన పెట్టడం జరిగింది. నాగావళి నిత్యం 360 రోజులు నీటి ప్రవాహం ఉండే నది. కాబట్టి ఈ రెగ్యులేటర్‌ని బ్యారేజ్‌గా నిర్మించవలసిన అవసరం రెండు జిల్లాల ప్రజలకు ఎంతైనా ఉంది. అయితే ఇప్పుడు దీనికి ఉన్న రెగ్యులేటర్ ఎలాగూ పడిపోయిన దానిని కట్టాలంటే దాదాపు రు.250 కోట్లు అవుతుంది. అది మరో రు.200 నుంచి రు.250 కోట్లు పెడితే బ్యారేజ్‌గా నిర్మించడానికి తప్పనిసరిగా ఆ డబ్బులతో పూర్తి అవుతుంది. అయితే 15.12.1978 లో ఆ రోజు భువనేశ్వర్‌లో ఆంధ్ర రాష్ట్రం, ఒరిస్సా రాష్ట్రం ఇద్దరు ముఖ్యమంత్రులు ఈ రెగ్యులేటర్ తీసి వేసి బ్యారేజ్ నిర్మించుకోవడానికి ఒక అగ్రిమెంట్ కూడా కుదుర్చుకున్నారు. సంతకాలు అయ్యాయి. పక్కనే ఉన్న ఒరిస్సా రాష్ట్రంతో మనకు ఇబ్బంది లేదు. ఆ ఒప్పందంలో 16 టిఎమ్‌సిలు నాగావళి నది నుంచి ప్రవహిస్తున్న దానిలో బ్యారేజ్ కట్టి దాని ద్వారా 16 టిఎమ్‌సిల నీరు ఉపయోగించుకోవడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు ఒక అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు. అయితే ఇప్పుడున్న రెగ్యులేటర్ 64 వేల ఎకరాలకు మాత్రమే. ఇది బ్యారేజ్‌గా నిర్మిస్తే అదనంగా 1.20 లక్షల ఎకరాలకు అంటే మొత్తం 1.84 లక్షల ఎకరాలకు ఈ బ్యారేజ్ వల్ల విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో వెనుకబడి ఉన్న రైతులకు, రైతు కూలీలకు, సన్నకారు, చిన్నకారు రైతులకు ఆధారం అవుతుంది. మీకు తెలుసు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి ఇతర జిల్లాలకు, ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లే ఆనవాయితీ ఉంది. ఈ బ్యారేజ్ నిర్మిస్తే వలసలను పూర్తిగా నివారణ చేయవచ్చు. ఇది వాస్తవం. అంతే కాకుండా ఈ బ్యారేజ్ నిర్మిస్తే విజయనగరం జిల్లాలో 5 నియోజక వర్గాలలో 10 మండలాలు, 150 గ్రామాలకు సుమారు 6254 వేల ఎకరాలు విజయనగరం జిల్లాలో సాగు వస్తుంది. బొబ్బిలిలో 17 గ్రామాలు, తెర్లామ్‌లో 34 గ్రామాలు, చీపురుపల్లిలో 32 గ్రామాలు, గరివిడి లో 17 గ్రామాలు నెల్లిమర్లలో

10 గ్రామాలు, గుర్రాంలో 21 గ్రామాలు అలాగే నెల్లిమర్ల హోస్పేటరీగా 15 గ్రామాలు ఈ మొత్తం కలిపి 6254 ఎకరాలకు 54 గ్రామాలలో సాగునీరు వస్తుంది. అంటే 10 మండలాల్లో శాశ్వతంగా కొంతవరకైనా కరవు నివారించడానికి, వలసలు నివారించడానికి పూర్తిగా ఉపయోగపడుతుంది. ఇది కాక దీని తాలూకూ కుడి కాలువ 162 కి.మీ వెళ్లి నెల్లిమర్లలో చంపావతి నది దగ్గర కలుస్తుంది. సాంబశివరాజు గారికి తెలుసు. అక్కడ ఎప్పటి నుంచో పురాతనంగా ఉన్న డెంకార్డ్ ఆనకట్ట సిస్టమ్ ఐకటి ఉంది. దాని క్రింద కొంత ఆయకట్ ఉంది. టేలెండ్‌లో 1/2 టిఎమ్.సి నీరు చంపావతి నదిలో కలవడానికి అస్యూరెన్స్ ఉంది. ఈ డెంకార్డ్ ఆనకట్ట సిస్టమ్ కంటిన్యువస్‌గా 360 రోజులు రెండు పంటలకు అస్యూరెన్స్ వస్తున్నది. ఇది వాస్తవం. దీనిని సర్వే చేయడం జరిగింది. ఈ మధ్యన జపాన్ వారు కూడా వచ్చి చూడడం జరిగింది. ఇది శ్రీకాకుళం జిల్లాలో 4 నియోజక వర్గాలలో 5 మండలాలలో అక్కడ కూడా ఇంచుమించు 57945 ఎకరాలకు సాగునీరు, తాగునీరు అదనంగా అందడానికి అవకాశం ఉంది. ఇప్పుడున్న 64 వేల ఎకరాలు ఎగ్జిస్టింగ్ కాకుండా దీనిలో జి.సిగడామ్‌లో 26 గ్రామాలకు, లావేర్‌లో 24 గ్రామాలకు, రణస్థలంలో 47 గ్రామాలకు, వంగరలో 6 గ్రామాలకు అన్నిటికీ కలిపి 57945 ఎకరాలకు సాగునీరు, తాగునీరు వస్తుంది. జపాన్ ప్రభుత్వం వారు వచ్చారు. మంత్రిగారు రిపోర్టు తెప్పించుకున్నారు. వారు వచ్చి 3, 4 ప్రాజెక్టులు చూసిన తరువాత ఈ రెగ్యులేటర్‌ని బ్యారేజ్ చేయడానికి వారు సుముఖంగా ఉన్నారు. మేము అందరమూ కూడా వెళ్లాము. ఈ పార్టీ, ఆ పార్టీ అనకుండా అందరు ప్రజాప్రతినిధులు జపాన్ టీమ్‌తో వెళ్లి రెండు రోజులు వారితో ఉండడం జరిగింది. వారు చెప్పిన మాటలలో ఇది చాలా తక్కువ ఖర్చుతో అవుతుంది. దీని వల్ల చాలా ఆయకట్ వస్తుంది. సాగునీరు వస్తుంది. తప్పకుండా మేము చేయడానికి సుముఖంగా ఉన్నాము అని, రిపోర్టు ఇస్తాము అని మా దగ్గర చెప్పడం జరిగింది. ఇంకో విషయం ఈ బ్యారేజ్‌కి ఉభయ ముఖ్యమంత్రుల అంగీకారం జరిగింది. 16 టి.ఎమ్. సి లు వాడుకోవడానికి అంగీకారం జరిగిందని తమకు తెలియజేస్తున్నాను. అంటే 16 టి.ఎమ్.సి ల నీరు పూర్తిగా వాడుకోవడానికి ఈ బ్యారేజ్ కడితే 16 వేల ఎకరాలు ముంపుకు వస్తుంది అన్న ఉద్దేశ్యంతో దానిని తగ్గించి 12 టి.ఎమ్.సిలకు డిజైన్ చేయడం జరిగింది. ఈ 12 టి.ఎమ్.సిలకు డిజైన్ చేసినందువల్ల 5 వేల ఎకరాలు మాత్రమే అక్కడ ముంపు ఉంది. అంతకు మించి ఒక్క ఎకరం కూడా ముంపుకు గురి కాదు. 5 వేల ఎకరాలు తప్ప ఒక్క ఎకరం కూడా ముంపు ఉండే ప్రసక్తి లేదు. టోటల్ లెఫ్ట్ అండ్ రైట్ కెనాల్ కలిపితే 3400 ఎకరాలు కాలువ కొరకు అవసరం అవుతుంది. అంటే 1.84 లక్షల ఎకరాలు సాగునీరు వచ్చే దానికి ఇంత తక్కువ భూమి ముంపు ఉండడం కూడా ఎక్కడా జరగదు. అయితే ఇప్పుడున్న రెగ్యులేటర్ ఏదైతే ఉన్నదో ఆ రెగ్యులేటర్ 100 మీటర్ల ఎగువన డ్యామ్ కట్టడానికి నిర్ణయం చేయడం జరిగింది. ఈ డ్యామ్ పొడవు మట్టికట్టతో కలిపి 8.88 కి. మీ. దీనిని బి.సి రేషియో 2:66. ఇది గ్రాస్ స్టోరేజ్ 71.5 అంటే 2509 ఎమ్.సి.ఎఫ్.టి. డెడ్ స్టోరేజ్ 498 ఎమ్.సి.ఎఫ్.టి. అయితే దీని ఖర్చు కూడా చాలా తక్కువ. ఈరాష్ట్రంలో ఏ రిజర్వాయర్ కాని ఏది తీసుకున్నా అన్నిటిలో చీప్‌గా అవుతుంది. ఒక హెక్టార్‌కు రు.60500 లు మాత్రమే దీనికి ఖర్చు అవుతుంది. అంటే ఎకరానికి రు.20 వేల కన్నా ఎక్కువ కాదు. డీటెయిల్డ్ ఎస్టిమేట్ చేయడం అయిపోయింది. సాయిల్ టెస్ట్ చేయడం అయిపోయింది. పర్యావరణ కాలుష్యం వారు సర్టిఫికెట్ ఇచ్చారు. సి.డబ్ల్యు.సి అయింది. సి.డబ్ల్యు.సి వారు 15 క్లారిఫికేషన్స్ అడిగితే ఈ మధ్యన మంత్రి గారు సి.ఇ గారిని పర్శనల్‌గా పంపించి 14 క్లారిఫికేషన్స్ పూర్తి చేయడం, ఒప్పుకోవడం జరిగింది. ఒకే ఒక్క క్లారిఫికేషన్ ఉంది. అందుకని నేను మంత్రి గారిని అడుగుతున్నాను. ఆ క్లారిఫికేషన్ మీరు ఎప్పటిలోగా తీసుకు వస్తారు? ఎప్పటిలోగా దీనిని ప్రారంభిస్తారు? ఈ మధ్యన కొంతమంది దీనిలో ఇది రాకూడదు అనే ఉద్దేశ్యంతో, వారికి వచ్చే లాభం ఏమిటో తెలియదు కాని ఇది పూర్ణంపాడు దగ్గర కట్టాలని చెప్పి రైతులను మోటివేట్ చేసి ఒక మీటింగ్ పెట్టి పేపర్ స్టేట్‌మెంట్ ఇచ్చి కొంత గొడవ జరిగింది. ఇది మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. పూర్ణంపాడు దగ్గర దీనిని కట్టడం అయితే ఈ బ్యారేజ్ కట్టడం జరగదు. ఎందుకు జరగదంటే రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఎక్కడైతే ఎక్జిస్టింగ్ రెగ్యులేటర్ కట్టడానికి ఉన్నదో అక్కడే కట్టడానికి అంగీకారం కుదిరింది. దీనిని తీసుకు వెళ్లి ఇంకా ఎక్కడో ఎగువ న 3, 4 కి. మీ పైన ఉన్న పూర్ణంపాడు దగ్గర కడితే ఒరిస్సా రాష్ట్రంలో ముంపు వస్తుంది. ఈ అగ్రిమెంట్ పనికి రాదు. ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు మళ్లీ కూర్చోవలసి వస్తుంది. ఇది జరిగే పని కాదు. కాబట్టి దీనిని మంత్రి గారికి మనవి చేస్తున్నాను. ఇలాంటి వారిని మొదటిలోనే చర్యలు తీసుకోవాలి. ఇది తప్పు అభిప్రాయం తప్ప దాని వల్ల లాభం లేదు. చెడగొట్టడానికి చేస్తున్నారు తప్ప వేరే లేదు. పూర్ణంపాడు దగ్గర కడితే స్టోరేజ్ ప్రాబ్లమ్ అక్కడ నీరు నిలువ

ఉంచడానికి సైట్ లేదు. ఎగువ ప్రాంతం బాగా ఎత్తైన ప్రాంతం. ఒరిస్సా ముంపు వస్తుంది. నీటి కెపాసిటీ పెట్టుకోవడానికి వీలు లేదు. ఇవన్నీ ఉన్నాయి కాబట్టి వీటిని దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

అక్కడ నారాయణపురం ఎక్జిస్టింగ్ ఆనకట్ట ఉంది. ఇంచుమించు 19 వేల ఎకరాలకు దాని వల్ల ఆయకట్ ఉంది. దాని వల్ల రైతులకు అవరోధం లేకుండా ఉంది. ఇబ్బంది లేకుండా ఉంది. ఇవన్నీ కూడా దృష్టిలో పెట్టుకోవాలని నా ఉద్దేశ్యం. మూడు టి.ఎమ్.సిల నీరు నిలవ ఉండడానికి రిజర్వాయర్ మోడరనైజేషన్ చేసి సమాంతరంగా దానికి కడితే పెద్ద ఖర్చు కూడా కాదు. ఎక్జిస్టింగ్ అంతా ఉంది. దానిని కూడా మొదలు పెట్టి దీనితోబాటు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.
ఉ.11.20

మంత్రిగారికి పదిహేనుసార్లు విన్నవించుకున్నాను. ప్రజలందరు తెలుగుదేశం ప్రభుత్వంలో, నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో తప్పకుండా మేలు జరుగుతుందని, పూర్తవుతుందనే నమ్మకంతో వున్నారు. సభ ద్వారా ఎస్యూరెన్స్ యివ్వాలని మంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, విజయనగరం జిల్లాలో నాగావళి నదిపైన తోటపల్లి రెగ్యులేటర్ ప్రస్థుతం పని చేస్తున్నది. ఈ తోటపల్లి రెగ్యులేటర్ ద్వారా దాదాపు 64 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాము. ఈ తోటపల్లి రెగ్యులేటర్ నిర్మాణం 1908లో చేయబడింది. ప్రస్థుతం రెగ్యులేటర్ పూర్తిగా క్షీణదశకు చేరుకుంది. కాబట్టి ఆ రెగ్యులేటర్ స్థానంలో కొత్త రెగ్యులేటర్ నిర్మాణం చేయవలసి వున్నది. ఆ పరిస్థితుల్లో ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందం మేరకు 1978లో నాగావళి నుండి 16 టియంసి నీరు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాడుకోవడానికి అవకాశం వుంది. దాని ప్రకారం ఒరిస్సా ప్రభుత్వం 2002 సంవత్సరంలో 16 టియంసి మనం వాడుకోవడం కోసం కన్సెంట్ కూడా యివ్వడం జరిగింది. నాగావళిలో మన రాష్ట్రం వాటా 16 టియంసి వాడుకొని ఎక్కువ ఆయకట్‌ను సాగులోనికి తీసుకురావాలని, ప్రస్థుత రెగ్యులేటర్ క్షీణ దశలో వున్నందున, కొత్త రెగ్యులేటర్ నిర్మాణం చేయవలసి వున్నందున, ప్రస్థుత రెగ్యులేటర్‌కు 500 మీటర్ల ఎగువన బ్యారేజ్ నిర్మాణం చేసి, ఆ బ్యారేజ్‌ద్వారా మనకు ఎలాట్ అయిన వాటర్‌ను ఉపయోగించి , ఇప్పుడున్న 64 వేల ఎకరాల ఆయకట్‌ను స్టెబిలైజ్ చేయడమే కాకుండా అదనంగా లక్షా 20 వేల ఎకరాలకు సాగునీరు అందించడం కోసం ఈ ప్రాజెక్టును రూపొందించడం జరిగిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. దీని ద్వారా విజయనగరం జిల్లాలో 12 మండలాల్లో, శ్రీకాకుళం జిల్లాలో 10 మండలాల్లో, మొత్తం 22 మండలాల్లో పాత ఆయకట్, కొత్త ఆయకట్ కలిపి లక్షా 80 వేల ఎకరాలు సాగులోకి తీసుకురావడానికి అవకాశం వుంది. అంతే కాకుండా దీన్ని యిన్వెస్టిగేట్ చేసినప్పుడు డిసి రేషియో, ఎకనమిక్స్ కూడా బాగున్నాయి. రు. 60 వేలతో ఒక స్ట్రక్చర్‌కు సాగునీరు అందించే అవకాకాశం వుంది. మోస్ట్ వయబుల్, మోస్ట్ ఎకనమిక్ అండ్ సస్టెయినబుల్ తోటపల్లి బ్యారేజ్ అని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అయితే వివిధ కారణాల వల్ల, 1978లో ఉభయ రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరినా , ఉత్తరాంధ్ర జిల్లాలలోని అనేక ప్రాజెక్టులు నత్తనడక నడిచిన విషయం తమకు తెలుసు. వంశధార స్టేజ్ వన్, వెంగళరాయసాగర్, ఆంధ్ర, కొత్తవలస, జంఝావతి, ఇవన్నీ 1978లోనే, ఉభయ రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందం మేరకు కాంటెంప్లేట్ చేశారు. శంకుస్థాపన చేసి పని మొదలుపెట్టి మధ్యలో ఆపివేశారు అధ్యక్షా. బాబూరావుగారు చెప్పినట్లుగా వంశధార స్టేజ్ వన్‌కు , వంశధార స్టేజ్ టుకు ఎఐబిపి నిధులు తీసుకురావడం జరిగింది. ఎఐబిపి, ఆర్ఐడియఫ్ నిధుల ద్వారా కొత్తవలస, ఆంధ్ర, వెంగళరాయసాగర్ యివన్నీ తెలుగుదేశం ప్రభుత్వంలోచంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనే పూర్తి చేయడం జరిగిందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య వున్న డిస్‌ప్యూట్స్ కారణంగా జంఝావతి మాత్రం వేగంగా చేపట్టలేకపోయినాము. డిస్‌ప్యూట్స్ లేని వర్క్సను మాత్రం ఈ సంవత్సరం గ్రౌండ్ చేసి చేయడం జరుగుతున్నది. జఝావతికి సంబంధించి త్వరలో ఒరిస్సా ప్రభుత్వం అంగీకారం తీసుకొని పూర్తిచేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. తోటపల్లి రెగ్యులేటర్‌కు సంబంధించి టోటల్ యిన్వెస్టిగేషన్ పూర్తయింది. టోటల్ ప్రాజెక్ట్ రిపోర్టు

తయారుచేయడం జరిగింది. రు. 462 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశాము. 2000-01 యస్‌యస్‌అర్ ప్రకారం అంచనా వేయడం జరిగింది. ఆగస్ట్ 2001లో సిడబ్ల్యుసి క్లియరెన్స్ కొరకు ఈ రిపోర్ట్ కూడా పంపడం జరిగింది. సిడబ్ల్యుసి ఏప్రిల్‌లో సమావేశమయ్యే అవకాశం వుంది. ఏప్రిల్ మాసంలో సిడబ్ల్యుసి క్లియరెన్స్ వస్తుందని ఆశిస్తున్నాము. డిసెంబర్ 02లో ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్‌కు సంబంధించి పబ్లిక్ హియరింగ్ పూర్తయింది. త్వరలో ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్‌మెంట్ వారు క్లియరెన్స్ యిచ్చే అవకాశం వుంది. సిడబ్ల్యుసి క్లియరెన్స్ కూడా వచ్చే అవకాశం వుందని తెలియజేస్తున్నాను. సిడబ్ల్యుసి క్లియరెన్స్, ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ ఏప్రిల్ నెలలో పొందడం కోసం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నాము. సిడబ్ల్యుసి ఆబ్జెక్షన్స్ రెయిజ్ చేయగా క్లారిఫికేషన్స్ యివ్వడం జరిగింది. మేము రెగ్యులర్‌గా దాన్ని మానిటర్ చేస్తున్నామని తెలియజేస్తున్నాను. ఈ బ్యారేజ్ నిర్మాణం వల్ల 5000 ఎకరాల భూమి ముంపుకు గురి అవుతుందని అంచనా వేశాము. కెనాల్ వర్క్స్, హెడ్ వర్క్స్‌కు 5000 ఎకరాల భూమిని అదనంగా సేకరించవలసిన అవసరం వుంది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి జెబిఐసి అసిస్టెన్స్ కొరకు అప్రోచ్ కావడం జరిగింది. సిడబ్ల్యుసి క్లియరెన్స్ తెచ్చుకున్నట్లయితే తప్పకుండా దీనికి ఫైనాన్స్ చేయడానికి ఆలోచిస్తామని జెబిఐసి రాష్ట్ర ప్రభుత్వానికి తన సమాధానం తెలియజేయడం జరిగింది. ఏప్రిల్ మాసంలో సిడబ్ల్యుస, ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ పొంది ఈయొక్క హెడ్ రెగ్యులేటర్ అండ్ బ్యారేజ్ పనులు మే మాసంలో చేపట్టాలని రాష్ట్రప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

( అధిార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

వెనుకబడిన ప్రాంతాలయిన ఉత్తరాంధ్ర జిల్లాలలో తోటపల్లి బ్యారేజ్ నిర్మాణం ద్వారా విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో పాత ఆయకట్‌ను కలుపుకొని లక్షా 80 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం వుంది. ఎకనమిక్‌గా వయబుల్ ప్రాజెక్ట్ కనుక ప్రయారిటీ ప్రాజెక్టుగా రాష్ట్రప్రభుత్వం తీసుకొని , ఈ సంవత్సరం ఏప్రిల్‌లో క్లియరెన్సులు తెచ్చుకొని మే మాసంలో లేదా మేక్సిమం జూన్ నాటికి వర్క్స్ గ్రౌండ్ చేస్తామని, ప్రాజెక్ట్ నిర్మాణానికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి వుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

శ్రీ యం. శివున్నాయుడు(పార్వతిపురం): అధ్యక్షా, తోటపల్లి బ్యారేజ్ నిర్మాణం గురించి రెండు జిల్లాల ప్రజాప్రతినిధులు, రెండు జిల్లాల రైతాంగం ఎదురు చూస్తున్నారు. ఈబ్యారేజ్ నిర్మాణం జరుగుతే ఈ రెండు జిల్లాల రైతులు 60 శాతం వరకు కరువు బారిన పడకుండా రక్షింపబడినవారు అవుతారు. ఈ బ్యారేజ్ నిర్మాణంలో పొందుపరచిన అంశాలు కొన్ని సవరణ చేయవలసిన అవసరం వుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. తోటపల్లి బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించి 5000 ఎకరాల భూమి ముంపుకు గురవుతుంది. ఇందులో 90 శాతం పట్టా భూములు, మంచి పంటలు పండే భూములు, భూగర్భ జలాలను వినియోగించుకొని బోర్స్ వేసుకొని చెరుకు పండించుకొని జీవనం చేస్తున్న రెండు, మూడు వేల కుటుంబాల తాలూకు భూములు యివి. రిజర్వాయర్స్ నిబంధనల ప్రకారం రు. 30 వేలో, రు. 40 వేలో ఎకరానికి యిస్తామనే విధానం అమలుచేసే పద్ధతి వుంటే ప్రాజెక్టు నిర్మాణం సజావుగా జరగదని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఎకరం లక్ష రూపాయల నుండి లక్షన్నర రూపాయల దాకా విలువజేసే భూములు, వేల కుటుంబాలు ఆ భూమిని ఆధారంగా చేసుకొని జీవిస్తూ వుండగా ఈ రకంగా చేయడం సమంజసం కాదు. రూల్స్‌ను సడలించి లక్షన్నర రూపాయలు, రెండు లక్షల రూపాయల దాకా యిచ్చి రైతులను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

ఉ.11.30

అంతేకాకుండా ఈ బ్యారేజ్ నిర్మాణంలో మీరు ప్రొటెక్టెడ్ వాల్ కట్టినట్లయితే, దాని వల్ల కొన్ని గ్రామాల్లోని భూములు ముంపుకు గురయ్యే పరిస్థితి ఉంది. గిజబ, మార్కాండపుట్టి, కోటవానివల గ్రామాల్లోని భూములు మునిగిపోతాయి. ఆ గ్రామాలు ప్రక్కన ఇండస్ట్రీస్ లేవు, సిటీలు లేవు. రైతులు వ్యవసాయం చేసుకొని జీవించే అవకాశం లేకుండా చేసే పరిస్థితి ఉన్నప్పుడు గ్రామాలను ఉంచి ప్రయోజనం ఏమిటని నేను మీ ద్వారా అడుగుతున్నాను. ఆ గ్రామాల్లో కూడ మీరు కాంపన్సేషన్ ఇచ్చి, అక్కడ ఉన్న రైతులకు పునరావాస కార్యక్రమం కల్పించి తగిన వసతులు కల్పించే విధంగా ఈ ప్రాజెక్టు రిపోర్టు రూపొందించాలని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఇప్పుడు దీనికి సంబంధించి , 16 టిఎంసిల నీటిని వాడుకునే హక్కు ఆంధ్రకు ఉందని మంత్రిగారు సెలవు ఇచ్చారు. కాని ఈ రోజు 11 1/2 టిఎంసిల నీటిని మాత్రమే మనం వాడుకునే పరిస్థితి ఉందని మాకు వచ్చిన నివేదికలో తెలియపరిచారు. నేను మీ ద్వారా మంత్రిగారిని కోరేదేమిటంటే, ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల మా నియోజకవర్గంలోని గరుగుబిల్లి, పార్వతీపురం మండలాలు ముంపుకు గురై, రైతులకు నిరాశ కలిగే పరిస్థితి ఉంది. కాని ఒక్క నీటి బొట్టు కూడ వ్యవసాయానికి అవకాశం లేని పరిస్థితి ఉంది. దానికి సంబంధించి మీ ద్వారా మంత్రిగారిని కోరేది, ఏ ప్రాజెక్టు వచ్చినా మా రెండు మండలాల్లో నీరు అందని గ్రామాలు కొన్ని ఉన్నాయి. ఆ గ్రామాలకు ఒక ఇరవై, ముప్పై అడుగుల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మీదకు వాటర్ పంపించగల్గితే, కనీసం 10 వేల ఎకరాలకు నీటి సదుపాయం వస్తుంది. ఏ ప్రాజెక్టు కింద నీరు అందని గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషన్ కింద మిగులు జలాలను అందించే కార్యక్రమాన్ని ప్రాజెక్టు రిపోర్టులో పొందుపరచాలని మీ ద్వారా మంత్రిగారికి సూచిస్తున్నాను.

అధ్యక్షా, నేమ మీ ద్వారా చెప్పదలచుకున్నాను. తోటపల్లి బ్యారేజ్ నిర్మాణం గురించి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ హయాంలో మా జిల్లాలో ఏ అభివృద్ధి కార్యక్రమం చేయలేదని, ప్రాజెక్టులు చేపట్టలేదని గౌరవ సభ్యులు సెలవిచ్చారు. మీరు, మేము కూడ ఇద్దరమూ ఒకే జిల్లా వాళ్లం . శ్రీకాకుళం జిల్లాగా ఉన్నప్పుడు, కాంగ్రెస్ పార్టీ హయంలో వంశధార, వెంగళరాయసాగర్, మద్దువలస ప్రాజెక్టులను 1974 సంవత్సరంలోనే శంఖుస్థాపన చేసి, కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగింది......

(శ్రీ గద్దె బాబురావు నుండి అంతరాయం )

మేము 80 శాతం పూర్తి చేశాం, మిగిలిన 20 శాతాన్ని మీరు పూర్తి చేశారు. అది ప్రభుత్వ బాధ్యత . ఆ రోజున ఈ ప్రాజెక్టులు చేపట్టాలని నిర్ణయం చేసినందు వల్లనే మీరు దానిని ఫాలో అయి, కంటిన్యూ చేశారు. ఇలా ఏ పార్టీ అధికారంలో ఉన్నా , ప్రజల బాగు కొరకు చేయవలసిన అవసరం ఏ ప్రభుత్వం మీద అయినా ఉంటుంది.

నేను మీ ద్వారా మంత్రిగారికి గుర్తు చేసేదేమిటంటే, మా నియోజకవర్గాలకు సంబంధించి జంజావతి ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుందో , ఏ రకంగా పూర్తవుతుందో తెలియని అంశంగా మిగిలిపోయింది. మేము అంతా ఎంతో ఆందోళన చెందుతున్నాం . నేను ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి తెలియపరుస్తున్నాను. జంజావతికి సంబంధించి ముఖ్యమంత్రిగారు తమ పలుకుబడి ఉపయోగించి, ఒరిస్సా రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడితే ఇది ఏమంత జటిలమైన సమస్య కాదు. దాని మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, జంజావతి ప్రాజెక్టును పూర్తి చేసే కార్యక్రమానికి బాధ్యత వడి, సత్వరమే పరిష్కారం చేయడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ముగింపుగా ఒక విషయం నేను మీ ద్వారా చెప్పదలిచాను. ఏ ప్రాజెక్టు అయినా ప్రజలు, రైతుల సంక్షేమం గురించి ప్రాజెక్టులు కావాలని కోరుకోవడం మంచిదే. ఆ రకంగానే రెండు జిల్లాలకు ఉపయోగపడే నాగావళి ప్రాజెక్టు కావాలని కోరుకునే వారిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మేము మొట్టమొదటి వారమవుతాం . కాని ఈ ప్రాజెక్టును రాజకీయాలకు వాడుకోవడం మాత్రం మంచి పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. ఎందుకు ఈ మాట చెపుతున్నాను అంటే మొన్న నేను పేపర్‌లో చూశాను.

తోటపల్లి బ్యారేజ్ నిర్మాణ ప్రారంభానికి విజయ రథం పట్టె ఊరేగింపు అని. అసలు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి, నిర్మాణ కార్యక్రమాలకు నాంది పలకడానికి జిల్లాలోని గ్రామాల్లో తిరగడం కాదు, ఇక్కడ మీకు ఉన్న అధికారాన్ని ఉపయోగించి, ముఖ్యమంత్రిగారికి చెప్పి, పర్మిషన్ ఇప్పించడానికి ప్రయత్నం చేయడం మంచిది. అంతే తప్ప గ్రామాలో విజయ రథం పేరుతో తిరిగితే అనవసరమైన రాజకీయ వివాదాలకు తెర తీసినట్లవుతుంది. ఇదంతా చూస్తూంటే, దీనికి ఎవరో ఒక రకమైన అడ్డంకులు, అభ్యంతరాలు కల్గిస్తున్నారమో అనే ఆలోచన రావడానికి అవకాశం ఉంటుంది. అటువంటి ప్రయత్నం చేయకుండా మీకు ఉన్న పరపతిని ప్రభుత్వం ద్వారా ఉపయోగించి సత్వరమే ఆ ప్రాజెక్టు నిర్మాణానికి పర్మిషన్ తెప్పించి, అక్కడ ఉన్న నిర్వాసితులకు సరైన వసతి, జీవన భృతి కల్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలని, తగిన విధంగా కాంపన్సేషన్ ఇప్పించాలని మీ ద్వారా కోరుతున్నాను. ఇప్పుడే మంత్రిగారు తమ సమాధానంలో నేను చెప్పిన అంశాలకు సమాధానాలు చెప్పాలి. ఎందుకు ఈ మాట అంటున్నాను అంటే మద్దువలస ప్రాజెక్టు నిర్మాణంలో కొన్ని గ్రామాలుంచారు. ఈ రోజు అక్కడ బ్రతుకు తెరువు లేకపోవడంతో, మా గ్రామాలను ఎక్వయిర్ చేసి, మాకు డబ్బులు ఇప్పించవలసిందిగా ఎన్ని విజ్ఞప్తులు చేసినా, ప్రాజెక్టు నిర్మాణం పూర్తయింది కాని వారి పరిస్థితులు బాగే చేసే విధంగా నిర్ణయాలు తీసుకోలేదు. ఆ విధంగా చేయకుండా ఈ తోటపల్లి బ్యారేజ్ నిర్మాణం సందర్భంగా జాగ్రత్తలు తీసుకొని, నిర్మాణానికి ముందే సరైన ఆదేశాలిచ్చి, మంచి ప్రాజెక్టు అయిన దీనిని సత్వరమే పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి):- మీ మాజీ పార్లమెంట్ సభ్యుడే అడ్డం చెపుతున్నారు.

శ్రీ ఎం . శివున్నాయుడు : అధ్యక్షా, నాకు మైక్ ఇవ్వండి...

ఛైర్మన్ : నో ప్లీజ్ ...కూర్చోండి. అప్పలసూర్యనారాయణగారు మాట్లాడండి..

శ్రీ ఎం . శివున్నాయుడు : సార్ కాంగ్రెస్ పార్టీ మీద అభాండం వేసే మాట ఒకటి ఆయన అన్నారు .కాబట్టి ఇవ్వండి....

ఛైర్మన్ : మీరు ఇట్లా చేసే టైమ్ అంతా నాశనం చేస్తున్నారు. ప్లీజ్ డోంట్ వేస్ట్ ది టైమ్.

శ్రీ ఎం .శివున్నాయుడు : సార్, ఒక్క నిమిషం . క్లారిఫై చేస్తాను.

ఛైర్మన్ : మాట్లాడండి.

శ్రీ ఎం . శివున్నాయుడు : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇందాక మాట్లాడుతూ ఎవరో నాయకులు దానికి అడ్డంకి సృష్టిస్తున్నారని చెప్పారు. ఇప్పుడు కిశోర్ చంద్రదేవ్ అని కూడ పేరు చెప్పారు. గౌరవ మాజీ పార్లమెంట్ సభ్యులు కిశోర్ చంద్రదేవ్‌గారు చెప్పింది ఏమిటంటే, ఒకప్పుడు పూర్ణపాడు వద్ద ఈ ప్రతిపాదన ఉంది, అయితే దాని యొక్క సాధ్యాసాధ్యాలు పరిశీలించండి, అది ఆచరణయోగ్యం కానప్పుడు, దీని గురించి ఇప్పుడు మీరు ప్రయత్నం చేసుకోండి, ఇక్కడ మంచి జరుగుతుంది అని అనుకొంటే, నేను ఏమి దాని గురించి కామెంట్ చేయనని చెప్పారు. అది పేపర్లో కూడ వచ్చింది, కావాలంటే, మీకు ఆ కటింగ్ పంపిస్తాను. మొదట ఆయన అన్నా, తరువాత ఆయన దానిని విత్‌డ్రా చేసుకొన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే రెండు జిల్లాలకు మంచి జరుగుతుందనే కాంగ్రెస్ పార్టీ కూడ ఎంతో ఆత్రుతగా, ఆశగా ఉంది. కాబట్టి తప్పకుండా మీ పరపతిని ఉపయోగించి దీనికి పర్మిషన్ తెప్పించండి, నిర్వాసితులకు మాత్రం సరైన కాంపన్సేషన్ ఇవ్వడానికి గాను ఈ సభ నుండే ఆదేశాలివ్వాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ : అధ్యక్షా, తోటపల్లి రిజర్వాయర్ గురించి మాకు ప్రభుత్వం క్లారిఫై చేసింది. 16 టిఎంసిల వాటర్ ఉంది, ఇది వయబుల్‌గా చాల బాగుందని అని చెప్పడం జరిగింది. మేము మన మంత్రివర్యులకు చెప్పింది ఏమిటంటే, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన శాసనసభ్యులను, పార్లమెంట్ సభ్యులను పిలిచి, జాయింట్ మీటింగ్ పెట్టాలని చెప్పాం . చెప్పిన వెనువెంటనే వారు దానికి స్పందించి మమ్మల్ని పిలిచారు. పిలిచినపుడు, మేము వారికి చెప్పింది ఏమిటంటే, మా తాలూకు భూములు అంటే శ్రీకాకుళం, ఆముదాలవలస నియోజకవర్గాల్లోని కొన్ని భూములు, తోటపల్లి క్రింద ఉన్నటువంటి నారాయణపురం ఆయకట్టు కింద ఉన్నాయని, కాబట్టి నారాయణపురం ఆయకట్టుకు ఎటువంటి ప్రమాదం రాకూడదు, అవసరం అనుకొన్నప్పుడు కనీసం మూడు, నాలుగు టిఎంసిల నీటితో నారాయణపురం ఆనకట్టను బాగా స్టెబిలైజ్ చేయాలని కోరడం జరిగింది. దానికి మంత్రివర్యులు కూడ ఒప్పుకున్నారు. అయితే నేను ఒకటే చెపుతున్నాను, తోటపల్లి రిజర్వాయర్ మీద ఉంది, కాబట్టి రిజర్వాయర్ అక్కడ కడతారు కాబట్టి మా నారాయణపురం తాలూకు ఆయకట్టుకు ఎటువంటి ప్రమాదం లేకుండా ఉండటానికి మా జిల్లా కలెక్టరుకు కూడ రిజర్వాయర్ ఆపరేషన్‌లో తగిన స్థానాన్ని కల్పించాలని ఆ వేళ మేము చెప్పాం . అవి మినిట్స్‌లో ఉన్నాయి. ఆ మినిట్స్‌ను తీసుకొని మా తాలూకు ఆయకట్టుకు, తోటపల్లి ఆయకట్టుకు ఎటువంటి దెబ్బ లేకుండా, అందరికీ పనికి వచ్చే విధంగా ఆ కార్యక్రమం చేయాలని చెప్పి కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : నేనేమి ఎక్కువ సమయం తీసుకోను. ఒక క్లారిఫికేషన్ మాత్రమే మంత్రిగారి నుండి కోరేది. వారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారమే విజయనగరం జిల్లాలో 12, శ్రీకాకుళం జిల్లాలో 10 మండలాలు ఈ ప్రాజెక్టు వల్ల లాభపడతాయని చెప్పారు. ఉత్తరాంధ్రకు సంబంధించి దయనీయ పరిస్థితులు, చెప్పుకోలేని పరిస్థితులు ఉన్నాయి.

అధ్యక్షా, వారు ఇచ్చినటువంటి సమాధానంలో

ఉ.11.40

దాని ఆమోదానికి సంబంధించి 2003-04కి రూ.400 బడ్జెటు కేటాయించడం జరిగిందన్నారు. దీనితో ఎంత పని అవుతుందో నాకు అర్థం కావడం లేదు. అంతర్‌రాష్ట్ర వివాదానికి సంబంధించి తేది.10.5.2002 న 16 టిఎంసి నీటి విషయంలో ప్రాజెక్టు ఆమోదం వచ్చిందంటున్నారు. మరి ఎందుకు డిలే అవుతోంది? పేజీ 2 లో కేంద్ర జల సంఘం నుంచి ప్రాజెక్టుకు సాంకేతిక పరమైన, ఆర్థిక పరమైన ఆమోదం అందవలసి ఉంది అన్నారు. నేను కోరేది, ఒకవైపు డిస్‌పారిటీస్‌తో మగ్గిపోతున్న తరుణం ఇది. ఇంత ప్రయారిటీ ఉన్న దానికి ఎంత టైము పడుతుంది? టైంబౌండు ప్రోగ్రాము పెట్టి, ఎప్పటిలోగా చేస్తారో చెప్పండి. మీరు తీసుకున్న చర్యలు చెప్పండి.

రెండవది, మీరు ఇచ్చిన బడ్జెటుకు సంబంధించి, డిమాండ్సుకు సంబంధించి తోటపల్లి రిజర్వాయరు బ్యారేజీ నిర్మాణం ఒరిస్సా ఆంధ్ర రాష్ట్రాల మధ్య తేది.15.12.1978 న అంతర్‌రాష్ట్ర ఒప్పందానికి సంబంధించిన అంశం. ఇబ్బంది లేదు. ఈ తోటపల్లి రెగ్యులేటరు 1908లో నిర్మించబడిందంటున్నారు. ఇంత పురాతన నిర్మాణానికి నీటి లభ్యత ఉందా? ఎందుకు ఆలస్యం జరుగుతోంది?

ప్రభుత్వ భూమికి సంబంధించిన, పట్టా భూమికి సంబంధించిన వివరాలు ఇచ్చారు. భూసేకరణకు సంబంధించి, పేమెంట్సు అయిపోయాయా? దీనికి ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? మీరు డిలే చేయవద్దు. దీనికి సంబంధించి అన్ని పార్టీల ద్వారా సహకారం అవసరమైతే హర్డిల్సును ఎట్లా మీట్ అవుతారు. తోటపల్లి రిజర్వాయరు వల్ల ఉత్తరాంధ్ర ఇబ్బందులను తొలగించండి. ప్రాక్టికల్ డిఫికల్టీస్ ఎట్లా ఓవర్‌కం అవుతారు?

శ్రీ కె. గణపతిరావు (ఉనుకూరు):- అధ్యక్షా, తోటపల్లి రెగ్యులేటరుకు 100 సంవత్సరాలు పూర్తి కావస్తోంది. ఆ రెగ్యులేటర్ లైఫ్ అయిపోయింది. ఎగ్జిస్టింగ్ ఆయకట్టు స్టెబిలైజు చేయడానికి కొత్త ప్రాజెక్టు కడదామనే ఆలోచన వల్ల ఈ బ్యారేజీ రూపకల్పన జరిగింది. ఇది కొత్తగా వచ్చే ప్రాజెక్టు కాదు. ఉన్న రెగ్యులేటరుకు బదులుగా ఈ బ్యారేజి నిరాణం చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆలోచన చేయడం జరిగింది. ఆ రకంగా ఓపెన్ హెడ్ ఛానల్సుకి ఇబ్బంది వస్తుందనే పరిస్థితి ఉండదు. ఆ ఆలోచన ఉండదని మీ ద్వారా మనవి చేసుకుంటూ 2 జిల్లాలలో కరువుకు నిలయమైన మండలాలలో ఈ ప్రాజెక్టు వచ్చే అవకాశం ఉంది. ఇంచుమించు ఈ 60 వేల ఎకరాలే కాకుండా కొత్తగా ఒక లక్షా 20 వేల ఎకరాల సాగుకు వచ్చే అవకాశం ఉంది. మొత్తం ఒక లక్షా 80 వేల ఎకరాల ఆయకట్టు దీని కిందకు వస్తుంది. ఉత్తరాంధ్ర ప్రాంతంలో వెనుకబడిన పేద ప్రజానీకం ఉన్న ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే ఈ ప్రాజెక్టు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పూర్వం రోజులలో ఈ ప్రాజెక్టు అంటే ప్రజలకు నమ్మకం ఉండేది కాదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు వచ్చేక 3 సంవత్సరాలలో మద్దువలస ప్రాజెక్టును చేపట్టేక, ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల డిమాండు పెరిగింది. ఈ ప్రాజెక్టు శాంక్షను అయితే, 3 లేక 4 సంవత్సరాలలో ఇది పూర్తి అయితే దాని తాలూకు లబ్ధి పొందవచ్చుననే ఉద్దేశంతో ఉన్న అక్కడి ప్రజానీకం , ఆ మండలాల ప్రజల ద్వారా ప్రజాప్రతినిధుల మీద వత్తిడి ఎక్కువ అయింది.

అలాగే ఒకటిన్నర సంవత్సరాలకు ముందు జపాన్ నుంచి ఒక బృందం వచ్చి ఆ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది. ఈ ప్రాజెక్టుకు అంతా అనువుగా ఉందని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఎకరాలకు నీరు వస్తుందని, ఈ ప్రాజెక్టును క్లియర్ చేస్తామని చెప్పడం జరిగింది. జపాన్ ఇచ్చే ఎయిడ్ మొదటి, రెండవ విడతలు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయాయి. ప్రజాప్రతినిధులు దీనిని పట్టించుకోవడం లేదు. దీనిని గురించి అడగటం లేదేమిటని స్థానికలు వత్తిడి తెస్తున్నందున లోకల్ గా ఉన్న మాకు సమస్యలు వస్తున్నాయి. ఆంధ్ర రాష్ట్రంలోని ఏ ప్రాజెక్టును తీసుకున్నా వాటన్నిటి కంటే కూడా ఈ తోటపల్లి బ్యారేజ్‌కు మంచి రేషియో ఉంది. అటువంటి ప్రాజెక్టు ఇది. కాబట్టి దీనిని డిలే చేయకుండా ప్రభుత్వం అన్ని క్లియరెన్సులూ తెప్పించి, ఫైనాన్స్ క్లియరెన్సు ఇప్పించి, ఎంత త్వరగా పూర్తి చేస్తే అంత మేలు ఈ ప్రాంత ప్రజలకు చేకూరుతుందని, ఆ విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుకుంటున్నాను.

నా ప్రాంతానికి సంబంధించి, మీటింగు జరిగినపుడు పార్వతీపురం ఎమ్మెల్యే గారు కూడా సహకరించారు. ప్రాజెక్టులో ఎక్కువమందికి లబ్ధి చేకూరాలన్న ఉద్దేశంతో దానికి అడ్డు చెప్పకూడదని, అక్కడున్న ప్రజలందరినీ ఒప్పించడం జరిగింది. మద్దువలస విషయంలో ఎమ్మెల్యే బాధలు తెలుసు. అదే విధంగా వారు కూడా తెలియజేయడం జరిగింది. మునిగిపోయిన 6-7 గ్రామాల వారికి ఇప్పుడున్న కొత్త పద్ధతిలో కాంపెన్సేషను ఇచ్చి, వారికి ఏ ఇబ్బందీ లేకుండా ప్రభుత్వం చేయాల్సిన అవసరం ఉంది. మద్దువలస ప్రాంతానికి సంబంధించి ట్రాన్స్‌పోర్టు సమస్యలున్నాయి. పూర్తిగా మునిగిపోయిన గ్రామాలు, సగం మునిగిపోయిన గ్రామాలు ఉన్న పరిస్థితి ఉంది. ఎంతో భూమి కోల్పోయిన పరిస్థితి ఉంది. మేజర్ ఇరిగేషన్ మంత్రి గారికి మనవి చేసేది, వారి సమస్యలు కూడా పరిష్కరించి, తోటపల్లి బ్యారేజీని పూర్తి చేయాలని వారు జవాబు చెప్పాలని ప్రత్యేకంగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, తోటపల్లి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి, ఆలస్యం కావడానికి అనేక కారణాలున్నాయి. ప్రధానంగా తోటపల్లి బ్యారేజీకి దిగువన నారాయణపురం ఆనకట్ట ఉంది. ఈ నారాయణపురం కింద ఉన్న ఆయకట్టు కు ఈ బ్యారేజీ నిర్మాణం వల్ల ఇబ్బంది వస్తుందని అక్కడి రైతులు ఆందోళన చేస్తున్నారు. పార్వతీపురం నియోజకవర్గంలో తోటపల్లి బ్యారేజీ నిర్మాణం చేయాలనుకునేది, దీని వల్ల 5 వేల ఎకరాల సబ్‌మెర్జ్ అవుతుంది. ఆ భూములు సారవంతమైనవి. పంటలు బాగా పండుతాయి. అందువల్ల ఆ రైతుల నుంచి వ్యతిరేకత వచ్చింది. కొన్ని రాజకీయ కారణాల వల్ల

కూడా ఈ తోటపల్లి బ్యారేజీ పనులు అనుకున్నంత వేగంగా ముందుకు తీసుకుపోలేకపోయాం. నేను మేజర్ ఇరిగేషను మంత్రిగా పదవీ బాధ్యతలు తీసుకున్నాక ఈ గ్రామాలన్నీ తిరగడం జరిగింది. తోటపల్లి, జంఝావతి, మద్దువలస, వంశధార ప్రాంతాలను స్థానిక ఎమ్మెల్యేతో కలిసి తిరిగాము. ఆ పరిస్థితిని సమీక్షించడం జరిగింది. నారాయణపురం ఆనకట్ట కింద ఉన్న రైతులు తోటపల్లి బ్యారేజీ నిర్మాణం వల్ల ముంపుకు గురి అవుతున్నందున ఆ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నారాయణపురం ఆయకట్టును స్టెబిలైజు చేయడానికి ప్రస్తుతం ఉన్న ఆనకట్ట స్థానంలో ఒక చిన్న బ్యారేజీ నిర్మాణం చేయాలని, సిస్టం మోడర్నయిజు చేయాలని అనుకుంటున్నాం. తోటపల్లి బ్యారేజీ నిర్మాణం ద్వారా ముంపుకు గురి అయ్యే గ్రామాల భూములు గాని, మద్దువలస ప్రాజెక్టు కింద రైతులకు ఏ రకంగా జిల్లా కలెక్టరు గారి అధ్యక్షతన ఒక కమిటీ వేసి, ఆర్ అండ్ ఆర్‌లో ఫైనలైజు చేశామో అదే విధంగా తోటపల్లి బ్యారేజీ నిర్మాణం విషయంలో కూడా కలెక్టరు గారి ఆధ్వర్యంలో రిలీఫ్ అండ్ రిహేబిలిటేషన్ కమిటీ వేసి, ముంపుకు గురి అవుతున్న రైతులకు నష్టం కలగకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

ఉ 11 . 50

ఎందుకంటే ల్యాండ్ ఎక్విజిషన్ ప్రాసెస్ కన్సెంట్ ఆవార్డు ద్వారా చేయాలన్నారు . రైతులను ఒప్పించి మాత్రమే ఈ కార్యక్రమంలో ముందుకు వెళ్లాలని ఆలోచిస్తున్నామని మీద్వారా తెలియజేస్తున్నాను . గౌరవసభ్యులు శివున్నాయుడు, అపల సూర్య నారాయణ, గద్దె బాబూరావు, గణపతి రావు, నర్సింహయ్య గార్లకు తెలియజేస్తున్నాను . ప్రధానంగా ఏ గ్రామాలలో అయితే రైతులు భూములు కోల్పోయారో వారికి భూమి లేదు కాబట్టి ఆ గ్రామాలలో ఉన్నం త మాత్రాన ఏ రకంగా బ్రతుకుతారు అనే అంశం వచ్చింది . ఆ గ్రామాలను తీసుకుంటే బాగుంటుంది అని గౌరవసభ్యులు ప్రస్తావించారు . దానిని కూడా తప్పకుండా పరిశీలించుతాము . ఎల్ ఐ స్కీములు టేకప్ చేయడానికి ఏ మాత్రం అవకాశం ఉన్నా టేకప్ చేస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . జంఝావతికి సంబంధించిన విషయం అడిగారు . దీని విషయంలో కూడా రాష్ట్రప్రభుత్వం అనేక పర్యాయాలు ఒరిస్సా ప్రభుత్వంతో మాట్లాడడం జరిగింది . నేను స్వయంగా భువనేశ్వర్ వెళ్లి ముఖ్యమంత్రిగారిని, ఇరిగేషన్ శాఖా మంత్రిగారిని కలిశాను . త్వరలో కన్సెంట్ వస్తుందని అనుకుంటున్నాను . దానికి ఎదురు చూడకుండా పనులు ప్రారంభించామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను, జంఝావతి నిర్మాణానికి కట్టుబడి ఉన్నాము . ఇంతకుముందు శివున్నాయుడు గారు చెప్పారు . 1970 లో వీటి నిర్మాణానికి ఆలోచన చేశాము . శంకుస్థాపన చేశామనీ, పనులు చేశామనీ అన్నారు . వాస్తవంగా జంఝావతి, ఆంధ్ర, మద్దివలస, వంశధార, వెంగళరాయ సాగర్ ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ మధ్య నదీజలాల పంపిణీ సెటిల్‌మెంట్ జరిగిన తరువాత ఆలోచన చేశారు, శంకుస్థాపన చేశారు గానీ పనులు వేగంగా చేపట్టాలనే ప్రయత్నం చేయలేదు, ఆలోచన చేయలేదని తెలియజేస్తున్నాను . 80 శాతం అప్పుడు చేస్తే 20 శాతం ఇప్పుడు చేశారని అన్నారు . అది వాస్తవం కాదు 20 శాతం అప్పుడు చేస్తే 80 శాతం ఇప్పుడు నిధులు సమీకరించుకుని పూర్తిచేయడం జరిగింది . ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించి తోటపల్లి బ్యారేజ్‌విషయంలో మాట్లాడిన సభ్యులు చిన్న చిన్న అపోహలు, రైతుల సంక్షేమానికి సంబంధించిన విషయాలు భూ సేకరణ విషయాలు చెప్పారు తప్ప ఏకగ్రీవంగా తోటపల్లి బ్యారేజ్ నిర్మాణం చేపట్టాలనే కోరుతున్నారు . ఇది సంతోషకరమైన పరిణామం . గతంలో ఇటువంటి ఏకాభిప్రాయం రాలేదని తెలియజేస్తున్నాను . తోటపల్లి బ్యారేజికి సంబంధించి తప్పకుండా ఆలోచించి కాస్ట్ పరంగా, ఆయకట్టు పరంగా హైడ్రాలజీ పరంగా తోటపల్లి బ్యారేజీ నిర్మాణం చాలా అవసరం, ఆవశ్యకమైందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాజెక్టు ఈ సంవత్సరం చేపట్టాలనే ఆలోచనతో రు 4 కోట్లు బడ్జెట్‌లో పెట్టాము . దీనితో హెడ్ వర్క్, ల్యాండ్ ఎక్విజిషన్ పూర్తిచేసి, సి డబ్ల్యు సి క్లియరెన్స్ , ఎన్విరానమెంట్ క్లియరెన్స్ తీసుకుని, మే నెల నాటికి జి బి ఐ సి ద్వారా లేక ఇతర ఫైనాన్సియల్ ఇనిస్టిట్యూషన్స్ ద్వారా టై అప్ చేసుకుని తోటపల్లి బ్యారేజ్ వచ్చే రెండు సంవత్సరాలలో పూర్తిచేయాలనే ఆలోచనతో ఈ రాష్ట్రప్రభుత్వ ం ఉందని తెలియజేస్తున్నాను . జంఝావతి, నారాయణపూర్ ఆనకట్ట మోడరనైజేషన్ తప్పకుండా టేకప్ చేస్తాము . ఎవరికీ ఏ రకమైన అనుమానం ఉండాల్సిన అవసరం లేదు . మంచి ప్రాజెక్టు, ఉత్తరాంధ్ర వెనుకబడిన ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టు కనుక దయచేసి రాష్ట్రప్రభుత్వానికి సహకరించవలసిందిగా మీద్వారా కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను .

అధ్యక్షా, శివున్నాయుడుగారు రెండు విషయాలు రెయిజ్ చేశారు .  ఎల్ ఐ స్కీముల ద్వారా సప్లిమెంటేషన్ ఇవ్వడానికి అవకాశం ఉంది పరిశీలించుతారా  అని అడిగారు .  ముంపుకు గురౌతున్న రైతులకు  ఇప్పుడు  ఉన్న రేటు గిట్టుబాటు కాదు . ఎక్కువ రేటు ఇవ్వాలని  అడిగారు .  మూడవది  కొన్ని గ్రామాలకు సంబంధించిన రైతులు భూములు కోల్పోతున్నారు కాబట్టి వారికి  ఏ రకమైన పని లభించదు .   ఆ గ్రామాలు ఎక్వయిర్ చేసుకోవాలని అన్నారు .   ఈ మూడు అంశాలు తప్పకుండా పరిశీలిస్తాము .  స్థానిక ఎంఎల్ఏలతో, మంత్రులతో మాట్లాడి  వర్క్ గ్రౌండ్ చేసేప్పుడు  మీ అందరి అభిప్రాయాలు తీసుకుని చేస్తాము .  రైతులకు నష్టం జరుగకుండా ప్రభుత్వం చర్య తీసుకుంటుదని  తెలియజేస్తున్నాను .

CHAIRMAN : Now, Hon'ble Minister's reply on the Non-Official Resolution moved by Sri M. Budda Prasad.

శ్రీ మండవ వెంకటేశ్వర రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు  మండలి బుద్ధప్రసాద్‌గారు మూవ్ చేసిన  అనధికార  తీర్మానం, మన రాష్ట్రంలో  ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ తెలుగు మాధ్యమంలో ఖచ్చితంగా  జరపాలని  ప్రవేశపెట్టారు . అలాగే ప్రభుత్వం కూడా ఆ దిశలోనే  మాతృభాషను ప్రోత్సహించాలనే నిర్ణయంతోనే  ఉన్నాము .  ప్రత్యేకంగా మన రాష్ట్రంలో  త్రిభాషా సూత్రం అమలులో ఉంది .   దాని ప్రకారం  బోధన మాతృ భాషలోను, ఇంగ్లీషులోనూ, మరొక భాషలో  ఉండాలనే నిబంధన ఉంది .  అంతే కాకుండా 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు  మాతృభాష మొదటి భాషగా ఉండాలనే నియమం మన  రాష్ట్రంలో ఉంది .  ఎందుకంటే మాతృభాష ప్రాముఖ్యత గౌరవసభ్యులు  చెప్పినట్లు ఈ రోజు ఇంత ఉందని నేను వేరే చెప్పాల్సిన అవసరం లేదు .   మాత్రభాష, మాతృమూర్తి తరువాత మనం సంబంధాలు ఏర్పాటుచేసుకోడానికి భాష, అందులో మాతృభాష ప్రధానమయిన అంశంగా  మీకు చెప్పాల్సిన అవసరం లేదు .   అందులోనే విద్యాభ్యాసం జరిగితే  బాగా అవగాహన ఉంటుంది  అని ఇది  మన రాష్ట్రంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా  అందరికీ ఉన్న  నమ్మకం .   మాతృభాషలో విద్యా బోధన జరగాలనేదానికి ప్రభుత్వం కూడా  కట్టుబడి ఉందనే మాట  తెలియజేస్తున్నాను,  అందులో తెలుగుభాషపై చెప్పారు .  దేశభాషలందు తెలుగు లెస్స అనే మాట  ఈనాటిది కాదు . రాయల కాలం నుండి  ఉన్నా, అమలులో మాత్రం  పూర్తిగా చేయలేకపోతున్నాము  అని బాధపడుతూ,  దీనిని  విద్యావిధానంలో పూర్తిగా చేయాలని  ఆవేదనతో వారు చెప్పారు .   దీనిని బట్టి ప్రభుత్వం సోర్స్ తీసుకుని అమలుచేయడం జరుగుతుంది .  1 . 1 . 1994  లో జివో ఎంఎస్ నెం . 1  ద్వారా  ఖచ్చితంగా పాఠశాలల్లో  విధిగా  తెలుగు చెప్పాలని ఆదేశాలు  రాష్ట్రంలో వున్నాయి . అయినప్పటికీ అమలులో మాత్రం ఖచ్చితంగా  జరగడంలేదనే విషయం  మీకు తెలియజేస్తూ, రాష్ట్రంలో మొదటిభాష ఏదయితే ఉందో 1 నుండి 10 తరగవతి వరకు  ఖచ్చితంగా  మాతృభాష మొదటి లాంగ్వేజి,  తెలుగులో  తెలుగుమీడియంలో జరపాలని ఆదేశాలు ఉన్నాయి .

మ. 12.00

అట్లాగే రెండవ భాషగా హిందీని 6వ తరగతి నుంచీ మనం నేర్పుతున్నాము. ఇంగ్లీష్‌ను  5వ తరగతి నుంచీ రాష్ట్రంలో నేర్పుతున్నా, దానికి గల ప్రాముఖ్యత, నేర్చుకోవాలనే  కుతూహలం చూసి, 3వ తరగతి నుంచీ హ్యాండ్ బుక్స్ సప్లయ్ చేసి నేర్పుతున్నాము.  ఈ విధానాలు కొనసాగుతున్న సందర్భంలో 84,283 పాఠశాలలు రాష్ట్రంలో ఉంటే, తెలుగు మీడియం పాఠశాలలు 76,295 పాఠశాలలు ఉన్నాయి. 6,20,000 మంది దాకా విద్యార్థులు చదువుతున్నారు. అట్లాగే మన రాష్ట్రంలో మిగతా భాషలలో కూడా పాఠశాలలు ఉన్నాయి.  ఎందుకంటే, మన రాష్ట్రానికి పక్కన గల బార్డర్ రాష్ట్రాలయిన తమిళనాడు, కర్నాటక, ఒరిస్సా, మహారాష్ట్రలు, ఈ రాష్ట్రంలో మొదటి నుంచీ ఉన్న బెంగాలీలు,గుజరాతీలు ఉన్న సందర్భంలో, ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ 4,189తో పాటు ఉర్దూ మీడియం రెండవ భాష కనుక 2034 పాఠశాలలతో పాటు, మిగతా భాషల పాఠశాలలు కూడా ఉన్నాయి. 23 వేల మంది సుమారుగా వాటిలో చదువుతున్నారు. ఎంత ఖచ్చితమైన ఆదేశాలు ఉన్నప్పటికీ, మూడవ భాషలో ఫ్లెక్సిబిలిటీ ఇచ్చిన సందర్భంలో కొందరు ఇంగ్లీష్‌ను స్పెషల్ లాంగ్వేజిగా తీసుకుని, తెలుగు మీడియమే కాదు, తెలుగు భాషను కూడా తీసుకోకుండా

చదువుతున్నారు. ప్రభుత్వం గత సంవత్సరమే ఒక నిర్ణయం తీసుకుని, ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. కాబట్టి వారు ఖచ్చితంగా ఫస్ట్ ఆర్ సెకెండ్ లాంగ్వేజ్ కింద తెలుగు నేర్చుకోవాలని ఆదేశాలిచ్చాము. అయితే చదవడంలో కొన్ని ఇబ్బందులున్నాయి. ఎగ్జామ్స్‌కు లింక్ అయినందు వల్ల ఇమీడియెటగా ఏమీ చెయ్యలేము. ఇది లెక్కలోకి తీసుకుని ఫైనల్‌గా ఈ రోజు ఇచ్చిన గైడ్‌లైన్స్ ను ఇంప్లిమెంట్ అయ్యే విధంగా, 10 వ తరగతి, 7వ తరగతికి అమలు జరిగే విధంగా ఆదేశాలివ్వడం జరుగుతుంది. ఈ సంవత్సరం ఖచ్చితంగా అమలు చెయ్యడం జరుగుతుంది. 23 వేల మంది ఇప్పటికే రాష్ట్రంలో తెలుగు చదవకుండా, చదువుతున్న వారున్నారు. మిగతా వారిని దీనిలోకి తెస్తూ, ఇతర రాష్ట్రాలలో చదువుకున్న ఇతర భాషల వారుంటే, స్కూల్స్‌గా కాకుండా విద్యార్థుల లెక్కలో పర్మిషన్ ఇచ్చి, రాష్ట్రంలో విధిగా తెలుగు నేర్పించాలని కృత నిశ్చయంతో ఉన్నాము. ఖచ్చితంగా తెలుగు మీడియంలోనే చదువుకోవాలని ఇంపోజ్ చెయ్యడం కరెక్ట్ కాదు. 1వ తరగతి నుంచీ 10 వ తరగతి వరకు తెలుగు భాషను నేర్చుకునే విధంగా ఆచరణకు తీసుకురావడం జరుగుతుంది కనుక ప్రభుత్వమే చర్యలు తీసుకుంటోంది కనుక తీర్మానాన్ని ఉపసంహరించుకుని, ప్రభుత్వం చేసే కార్యక్రమాలలో సలహాలిచ్చి, మెరుగుపరచాలని కోరుతున్నాను.

డా. కె. లక్ష్మణ్ః అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ దేశ భాషలలో తెలుగు లెస్స అనే నానుడి వేల సంవత్సరాల కాలం నుంచీ ఉందన్నారు. ప్రస్తుత కాలంలో దేశ భాషలలో తెలుగు లెస్‌గా మారడం బాధాకరంగా ఉంది. 1 వ తరగతి నుంచీ 10వ తరగతి వరకూ విధిగా తెలుగు భాషను నేర్పడానికి సంబంధించిన పాఠశాలలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అవి ఎక్కడా కూడా అమలు కావడం లేదు. ఈ రోజు మాతృ భాష తెలుగు అయినా, ప్రైవేటు పాఠశాలలలో ఇతర సబ్జెక్ట్స్‌ను ఆప్ట్ చేసుకునే విధంగా విద్యావిధానం కొనసాగుతోంది. ఇక మాతృభాష కాని వారి గురించి చెప్పనక్కర లేదు. మిగతా భాషలు ఆప్షన్స్‌గా తీసుకుని, కనీసం తెలుగు అక్షరం చదవకుండానే డిగ్రీ వరకూ పోయే అవకాశాలు, తెలుగు దేశంలోను, తెలుగు రాష్ట్రంలోను కొనసాగడం బాధాకరం. తెలుగు భాషను 1వ తరగతని నుండి 10వ తరగతి వరకూ తెలుగు నేర్చుకున్న వారికి గ్రేస్ మార్క్స్ ఇచ్చే విధానం ప్రవేశపెట్టడానికి ఆలోచిస్తారా? కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్రలలో మాతృ భాష కాని వారు విధిగా మాతృభాష లో చదువుకుంటే, 15 మార్కులు గ్రేస్ మార్కులుగా ఇచ్చే విధానం ఉంది. అటువంటి విధానం ఇక్కడ ప్రవేశపెట్టేందుకు ఆలోచిస్తారా? చాలా వరకూ శిశువిహార్‌లు, శిశు మందిరాలు నడుస్తున్నాయి. వాటిలో తెలుగు బోధనా భాషగా ప్రవేశపెట్టిన ప్రభుత్వం నుంచి సరైన ఆర్థిక సహకారం, ఇతరత్రా సహకారం లేకపోవడం వల్ల చాలా వరకూ ఈ పాఠశాలలు మూతపడుతున్నాయి. ఆ దిశలో ప్రభుత్వం ఆలోచించి, అటువంటి పాఠశాలలకు ఆర్థికంగా, ఇతరత్రా సహాయం చేసే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా? విధిగా 1వ తరగతి నుండి 10వ తరగతి వరకూ ఫస్ట్ లాంగ్వేజిలో కానీ తెలుగేతరులకు సెకెండ్ ఆర్ థర్డ్ లాంగ్వేజిలో కానీ తెలుగులో చదువుకునేలా చర్యలు తీసుకోడానికి స్పష్టంగా తీసుకునే చర్యలేమిటి?

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మంత్రిగారు తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలనేది ఒక భాగం. ఉపసంహరించుకోవాలని మేమూ చెబుతాము. మంత్రిగారు కేటగారికల్‌గా ఒక విషయం చెప్పాలి. తెలుగు దేశం ప్రభుత్వం, తెలుగు భాష, భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడిన తరువాత తెలుగుకు సంబంధించిన హర్డిల్స్ గురించి చెప్పారు. తెలుగు పేరుతో వచ్చిన పార్టీకి 21 సంవత్సరాలు వచ్చి, యుక్త వయసు వచ్చింది. కానీ బాధాకరం, మంత్రులు ఇస్తున్న రిపోర్టులు కానీ మిగతావి కానీ ముందు ఇంగ్లీషులో వచ్చిన తరువాతే తెలుగులో వస్తున్నాయి. అనేక సార్లు ఇక్కడ సభలో నుంచి చెప్పాము. తెలుగులో ఇవ్వమంటే అధికారులకు అంత కష్టమేమిటి? తెలుగు రాకపోవడానికి వారు వరల్డ్ బ్యాంక్ నుంచి దిగి వచ్చారా? ఉత్తరాది రాష్ట్రాలలో హిందీలోనే ప్రొసీడింగ్స్ ఉన్నాయి. ఆఖరికి, కోర్టులలో తీర్పులు కూడా వస్తున్నాయి. ఏమిటి? రోజు రోజుకూ తెలుగు, తెలుగు అనే పేరుతో, ఇంతితై, యుక్త వయసు వచ్చినా, ఇప్పుడు కూడా రాకపోతే అవమానం కాదా?ఎప్పటి వరకూ చేస్తారు? 294 మంది మెంబర్స్‌లో తెలుగు రాని వారు నలుగురో, అయిదుగురో ఉండవచ్చును. కానీ ప్రాధాన్యత ఇవ్వకుండా, ఇంగ్లీష్‌లో రిపోర్ట్స్ ఇవ్వడానికి కారణమేమిటి? ప్రపంచ బ్యాంకు చెప్పిందనా? చెప్పండి.ఇప్పటికయినా సరే, నిన్న మొన్న కూడా చెప్పాను,

తెలుగుకు సంబంధించి మాటలకు, చేతలకు పొంతన లేదు. ఇప్పటికయినా అట్లా కాకుండా ప్రయత్నం చెయ్యండి. విద్యార్థులకు బోధించేది ఒకటిగా, ఇక్కడ అమలు చేసేది మరొకటిగా ఉండరాదు.
ను.12.10

శ్రీ కోట శ్రీనివాసరావు (విజయవాడ):- అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల రాష్ట్రంలో తెలుగు భాష పరిస్థితి మొన్నటిదాకా అందరూ దేశభాషలందు తెలుగు లెస్స అని పైకి ఎత్తాము . ఇప్పుడు దేశభాషలందు తెలుగు లెస్ అని కిందికి దించాము . తెలుగు దేశం ప్రభుత్వంలో వున్న తెలుగు అనేదానికి తెగులు పట్టకుండా తెలుగు మాట్లాడాలి అనేదానికి రెండు,మూడు కారణాలు చెబుతాను . ఈరోజు అమ్మ జనరేషన్ పోయింది . మీ నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ అధికారులు .....

(అంతరాయం )

ఈరోజు అమ్మ జనరేషన్ పోయింది . మమ్మీ జనరేషన్ వచ్చింది . 5 – 7 తరగతి విద్యార్థులకు ఈరోజు ఒక సుమతి శతకం , ఒక వేమన శతకంలోని పద్యాలను చూసుకుంటె, వారిలో సంఘంలో చైతన్యం కలిగించే పద్యాలు వున్నాయి. ఉప్పుకప్పురంబు ఒక్క పోలికనుండు, చూడ చూడ రుచుల జాడ వేరయా విశ్వదాభిరామ వినురవేమ .... 6-7 తరగుల్లో చదివే విద్యార్థులకు ప్రపంచజ్ఞానం తెలుస్తుంది . బయట ప్రపంచం ఇలా వుంటుందని తెలుస్తుంది . అందరూ తెల్ల చొక్కాలు ధరించినా ఒకే పార్టీకి సంబంధించిన వారు కాదు . పచ్చ చొక్కాలు ధరించినా, ఎర్రచొక్కాలు ధరించినా మనుషులు వేరుగా వుంటారు నాయనా . ఒక సోషల్ అవేర్‌నెస్ చెప్పే ఒక చక్కటి పద్యం . అక్కరకు రాని చుట్టం మ్రొక్కిన వరమీయని వేల్పు, మోహరమున తానెక్కిన బారని గుర్రము, గ్రక్కున విడువంగ వలయు గదరా సుమతీ ........ పనికిరాని వస్తువును విడిచి పెట్టాలని , నచ్చిన వాటిని వుంచుకోవాలని, ఒక సాంఘిక చైతన్యం కలిగిస్తుంది ఆ పద్యం . తెలుగు భాషలో ఒక రమ్యాన్ని పోగొట్టి, ఈరోజు ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల కొన్ని పాఠశాలల్లో రైమ్స్ పెట్టి, స్టమకేక్, స్టమకేక్ కాల్ ది డాక్టర్ ..... అని నేర్పిస్తున్నారు . అమ్మ జనరేషన్ పోయింది అధ్యక్షా . ఇప్పుడు రానురాను అలా తయారైంది . ఇళ్లల్లో కూడా సిగ్గుపడేవిధంగా తెలుగు భాష వెనుక్కు వెళ్లిపోయింది . పనివారుకూడా ఇదివరకు అమ్మా, అయ్యా అనేవారు . రానురాను ఇళ్లలో ఇంటి యజమానురాలును, అయ్యను, అంకుల్ , ఆంటి అని పిపలుస్తున్నారు . కాబట్టి, ఇబ్బంధి వస్తుందని ఆలోచించుకోండి . పక్కవారు అంకుల్, ఆంటి అని అంటున్నారు . ఒక బాలునికి, ఒక శిశువుకు తల్లి పాలు ఎంత ముఖ్యమో మానవుని వికాసానికి భాష అంతే అవసరం వుంటుంది . ఇది కాస్త కలిగించాలి . కంపల్‌సరిగా చెప్పండి- మాతృభాష వుండాలి . పరరాష్ట్రాలకు వెళ్లండి ఎంత ఇదిగా వుంటుందో....రానురాను ఎలా వెళ్లిపోతోంది. ఈ జనరేషన్‌లో రామారావుగారి వల్ల తెలుగు కొంత అమలు చేయడం జరిగింది . నిజజీవతంలో ఇబ్బంధి పడుతున్నారు . అమ్మ రోజులు పోయాయి . మమ్మీల జనరేషన్ వచ్చింది . పప్పు చేతితో రుబ్బేది, ఇప్పుడు గ్రైండరు వచ్చింది . ఇప్పుడు వున్న చరిత్రను ,నిజజీవితంలో వుండే సంస్కృతిని మారుస్తున్న పరిస్థితుల్లో ప్రభుత్వం తగిన చర్యలు తీసకుని పిల్లలకు ప్రపంచజ్ఞానం వచ్చే పరిస్థితుల్లో బోధన తెలుగు మాతృభాషలో జరగడం వల్ల మానసికంగా వికాసం వస్తుంది . మాతృభాషయొక్క గొప్పతనం తెలుస్తుంది . తెలుగు, తెలుగు, తెలుగు అని పోరాడి, పోరాడి తెలుగు భాష ప్రధానంగా మన తెలుగు రాష్ట్రాన్ని తెచ్చుకున్నాము . ఈ రాష్ట్రం నందమూరి తారకరామారావు తెలుగు, తెలుగు, తెలుగు అని, ఈరోజు తెలుగు దేశం పార్టీని పెట్టి చరిత్రను మార్చి రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడ్డారు . ఈ తెలుగు దేశంలో, ఈ తెలుగు రాష్ట్రంలో తెలుగుకు ప్రాధాన్యత లేకపోవడం అనేది చాలా విచారకరమైన విషయమని మరొక్కసారి మనవిచేస్తున్నాను . ప్రభుత్వ యంత్రాంగం ఎక్కువ కాన్‌సెంట్రేషన్ చెసి , తెలుగు పాఠ్యాంశాలకు ప్రాధాన్యత ఇచ్చి తెలుగును పోషించాలని మంత్రిగారికి విన్నవించుకుంటున్నాను .

డా . ఎం .వి . మైసూరారెడ్డి ః- అధ్యక్షా, శ్రీ శ్రీనివాసరావుగారు అంతా బాగానే మాట్లాడారు . జనరేషన్, కరెక్టు అనిచెప్పారు . శ్రీ బాబూ మోహన్‌గారు దానికి వివరణ ఇస్తే బాగుంటుంది .

శ్రీ జి . రామకృష్ణారెడ్డి(పెదపల్లి)ః- ఈసభలో గమనిస్తున్నది ఏమిటంటె, అధ్యక్షా, ఇంగ్లిషు మాట్లాడేవారు, అనర్గళంగా మాట్లాడేవారు చాలా గొప్పవారు అనుకుంటారు . అన్నిటికి అతీతులమనే భావన వుంది . కాని, ఈ రాష్ట్రంలో వున్న 7 కోట్ల 35 లక్షల మంది జనాభాలో ఎంత మంది ఇంగ్లీషు మాట్లాడుతున్నారు . తెలుగు రాని పరిస్థితుల్లో, అక్షరాస్యతను పెంచాలని అనేకరకాలుగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది . అక్షరాస్యత శాతాన్ని 50 ఏళ్ల స్వాతంత్ర్యం తరువాత 50 శాతానికి తీసుకువచ్చాము . ఇంగ్లిషు ఎంతమందికి వస్తుంది . నాకు అయితే ఇంగిషు రాదు . కాని ఎంఎల్ఏ అయ్యాను . ఇంగ్లిషు రాకుంటే, ఏమ చట్టాలు చేస్తున్నారో, ఏమి జరుగుతూ వుందో తెలియదు . తెలుసుకోవలసిన అవసరం, ప్రజలకు చెప్పవలసిన అవసరం వుంది . రాష్ట్ర అభివృద్ధిలో నేను భాగస్వామిని కావాలని, చర్చలో పాల్గొనాలని వుంది . ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇంగ్లిషులో వుంటుంది . మీరుకూడా శాసనం చేసేటప్పుడు ఇంగేషులో చదువుతారు . బిల్లును మూవ్‌చేస్తే ఇంగ్లిషులో చేస్తారు . ఇది తెలుగు రాష్ట్రం అధ్యక్షా .... తెలుగునే మర్చిపోతె ఎట్లా? .... వారు ఇంగ్లీషులో చేస్తుంటె, ఇబ్బంధి పడుతున్నారు . పాయింటు ఆఫ్ ఆర్డర్ తెలయక ఇబ్బంధి పడుతున్నాము . నేను నవ్వడం కాదు, ఆవేధన పడుతున్నాను . మంత్రి ద్వారా తెలుసుకోగోరుతున్నాను . తెలుగు ప్రజానీకం కోసం రాష్ట్ర శాసనసభలో, ప్రభుత్వం ఏమి చేస్తున్నదో తెలుసుకోగోరుతున్నారు . అందరికి అర్థమయ్యే భాషలో మాట్లాడండి, వచ్చి రాని భాషలో మాట్లాడడం బాగా లేదు . నిన్న మా ఇంటిలో పనిచేసే వారి పిల్లాడు వున్నాడు . ఏడుస్తున్నాడు . ఎందుకు ఏడుస్తున్నావు, పాపం అని అడిగాను . అమ్మ కొట్టింది అన్నాడు . తల్లిని అడిగితే, నన్ను మమ్మి అని పిలుస్తలేడు కాబట్టి కొట్టాను అంది . అలాంటి సంస్కృతి వుంది . ఇది సరైన విధానం కాదు . తమరు అయినా కుర్చీలో కూర్చున్నప్పుడు తెలుగులో మాట్లాడాలి .

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి ః- తమద్వారా ప్రభుత్వా న్ని కోరేది ఏమిటంటె, కర్నాటకలో కన్నడను ఖచ్చితంగా ప్రతి చోటా అమలు పర్చాలని ప్రయత్నం జరుగుతున్నది . కిందిస్థాయిలో జరుగుతున్నది . అక్కడ సెక్రటేరియట్‌లో, గవర్న మెంటు ఆఫీసులలో అమలు చేయాలని ఉత్తర్వులు వున్నాయి . మంత్రులు ఎండార్సుమెంట్సు, లెటర్సుగాని, నోట్‌గాని ప్రతీది కూడా కన్నడలో వుంటుంది . మీరు ఫస్టు నిర్ణయం తీసుకోండి . మన సెక్రటేరియట్‌లో, ప్రతి ఉత్తర్వుగాని, సంప్రదింపులు గాని తెలుగులో వుండాలి . శ్రీ అశోకగజపతిగారికి మినహాయింపు అనుకోండి . అతను ఇప్పుడు నేర్చుకోవడం కష్టం . కాబట్టి, తెలుగుదేశం నుంచి వచ్చిన వారు మీరు ప్రారంభించండి.

మ.12.20

మీరు ప్రారంభిస్తే మంచి సంకేతాలు పంపినట్లౌతుంది. అలాగే, మీరు అక్కడ నుండి ప్రారంభించండి. ఆది అమలు పరుస్తున్నామన్న కన్వెన్షన్ తీసుకోండి.

శ్రీ సి. కృష్ణయాదవ్ :- అధ్యక్షా, రామకృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ, ' మా ఇంట్లో పనిచేసే పని పిల్లవాడు' అన్నారు. విద్యాశాఖ మంత్రి గార్కి విజ్ఞప్తి చేసేదేమంటే, 14 సంవత్సరాల లోపు వయసున్న పిల్లలను పనిలో పెట్టుకోరాదని చట్టం మనం చేశాము. కాబట్టి రామకృష్ణారెడ్డి గారి ఇంట్లో చిన్న పిల్ల వాడు పనిచేస్తుంటే ఆ చట్టం ప్రకారంగా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(అంతరాయం)

ఈ రోజు సమాజంలో తెలుగు భాషకి అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఏదైనా ఫంక్షన్‌కి వెళ్లినా ' మమ్మీ – డాడీ' అనకుండా ఉంటే సమామాజంలో తప్పు పట్టే పరిస్థితులు ఉన్నాయి. మీరు మిమ్మల్ని అమ్మా నాన్నా ఎందుకంటున్నారని, కూడా కొంత మంది అంటున్నారు. ఆ విధంగా ఫ్యాన్సీగా ఈ సమాజం తయారైపోయింది. తెలుగు భాషకు సంబంధించి, అధికార భాషా సంఘం ఉంది. గతంలో అధికార భాషా సంఘం వారు చేసిన సిఫార్సులను, పరిగణన లోకి తీసుకొని తప్పకుండా తెలుగు భాషను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జి.రామకృష్ణారెడ్డి :– అధ్యక్షా,బాలా కార్మికులను ఇళ్లలో పని వాళ్లుగా పెట్టుకోరాదని, చట్టం తెచ్చినట్లుగా, కృష్ణయాదవ్ గారు చెపుతున్నారు. దానికి భిన్నంగా ఎవరైనా ఎట్లా వ్యవహరిస్తారు? మా ఇంటిలో పనిచేసే, పని మనిషి పిల్లవాడు ఏడుస్తుంటే, ఎందుకు ఏడుస్తున్నావని నేను అడిగాను. వాడు దానికి మా 'అమ్మ' ని ' మమ్మీ' అని పిలవలేదని కొట్టిందని చెప్పాడని చెప్పాను. అంతే కానీ మా ఇంటిలో పిల్ల వాడు పనిచేస్తున్నాడని చెప్పలేదు. హైదరాబాద్ వారికి మా భాష తెలియదు. అందుకే మా వారు ఏమన్నారంటే, ''అన్య భాషలనభ్యసించి ఆంధ్రంబు రాదంటూ సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా ' అని కాళోజీ నారాయణ రావు గారు చెప్పారు.

(అంతరాయం )

శ్రీ మండవ వెంకటేశ్వరరావు :– రామకృష్ణారెడ్డి గారు, మీ క్లారిఫికేషన్‌తో స్యాటిస్‌ఫై అయ్యాము. మీ పైన కేసు తో ప్రొసీడ్ కాము. అధ్యక్షా, గౌరవ సభ్యుల ఆవేదనను చూశాను. కోట శ్రీనివాసరావు గారు తెలుగు భాషకి ఉన్నటువంటి 'పవర్' (పవర్ అంటే మళ్లీ ఇంగ్లీష్ పదమౌతుంది, ) శక్తి ఈ రాష్ట్రంలో అందరికీ తెలుసు. ప్రత్యేకంగా, ఈ సీట్లలో కూర్చొన్న మేమందరం కూడా ఆ పేరు మీదే గెలిచి యధేచ్ఛగా 20 సంవత్సరాలుగా ఇక్కడ ఉన్న మాటని గుర్తు చేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు):– ' యధేచ్ఛ 'గా ఉన్న మాట వాస్తవం.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు:– ఈ రోజు బుద్ధప్రసాద్ గారు ఒక అంశాన్ని లేవనెత్తారు. కనీసం 5వ తరగతి వరకు ఖచ్చితంగా తెలుగు మాధ్యమంలో పాఠాలు చెప్పాలని అన్నారు. ఈ విషయమై వారిని అభినందిస్తున్నాను. ఇన్ని సంవత్సరాల తరువాతైనా పునాది గట్టిగా ఉండాలి. 5వ తరగతి వరకు తెలుగు చదివితేనే, పదవ తరగతి, ఇంకొకటి చదువుతారనే వాస్తవాన్ని వారికి మిగతా వారికి కలిగింది. వారి ( బుద్ధప్రసాద్) తండ్రి గారు కూడా విద్యాశాఖ మంత్రి గా పనిచేశారు. తెలుగు భాషకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెప్పించడానికి కృషి చేశారు. ప్రాధమిక విద్యలో ఫలానా 'మీడియం' లో......

Shri P.Govardhan Reddy : You are a Convent student.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు:– గోవర్ధనరెడ్డి గారు గుర్తు చేస్తున్నారు. మంచి పనులు చేసిన వారిని గుర్తు చేసుకొని మరీ చెపుతున్నాను. 50 సంవత్సరాలు ఎవరు పరిపాలించారో ఆలోచించాలి. నోముల నర్సింహయ్య గారు చక్కగా మాట్లాడారు, కానీ, మీ స్థానంలో గత 25 సంవత్సరాలుగా ఉన్నటువంటి నర్రా రాఘవరెడ్డి గారు, తెలుగు భాషలో సభా కార్యక్రమాలు జరపాలని, తెలుగులో సమాధానాలు చెప్పండి మహాప్రభో అని ఘోషించే వారు. అయినప్పటికి, ఆ రోజుల్లో పట్టించుకొనే నాథుడే లేడు. మేము అప్పుడు అధికార పక్షంలోనూ, ప్రతిపక్షంలోనూ ఉండి విన్నాము. ఇది మనం ఒక్కరం చేసింది కాదు. నేడు తెలుగు కావాలని చెపుతున్నాము. మాట్లాడిన ప్రతి ఒక్కరి ప్రసంగంలో ఒకటో రెండో ఇంగ్లీష్ పదాలు దొర్లుతున్నాయి. ఇంగ్లీష్‌లో మాట్లాడితే, తెలుగు మాటలు రావడం, తెలుగులో మాట్లాడితే ఇంగ్లీష్ మాట లు గుర్తుకు రావడం జరుగుతుంటుంది. ఇంగ్లీష్ ఫ్లూయంట్‌గా మాట్లాడలేము. ఈ ఇబ్బంది అందరూ పడుతున్నారు. ఈ ఇబ్బంది పడే పరిస్థితి పోవాలని వారు మాట్లాడేది

స్పష్టంగా రావాలని , స్పష్టంగా తెలుగు ఉండాలని ఇప్పుడు అందరం ఏకీభవిస్తున్నాము. ప్రాథమిక విద్యలో ఈ రకంగా చేస్తున్నాము. భయపడాల్సిన పరిస్థితి లేదని నేను అనుకొన్నాను. కానీ ఆ విధంగా లేదు. రాష్ట్రంలో 84,283 ప్రాథమిక పాఠశాలలు ఉంటే, 76,295 పాఠశాలలు తెలుగు మీడియంకి సంబంధించినవి. నేను ఇచ్చే ఫిగర్స్ అన్ని సరైనవి. పదవ తరగతి పరీక్షల్లో ఆరు లక్షల నలభై వేల పైచిలుకు విద్యార్థులు పరీక్షలు వ్రాస్తే వారిలో తెలుగు భాషని నేర్చుకొని పరీక్షలు వ్రాసిన వారు 6లక్షల20వేల మంది ఉన్నారు. మిగిలిన వారు సుమారు 23వేల మంది విద్యార్థులు తెలుగు అంటే తెలియకుండా, రాకుండా పరీక్షలు వ్రాశారు. దీంట్లో 20 వేల మంది స్పెషల్ ఇంగ్లీష్ తో పరీక్షలు వ్రాస్తున్నారు. మీరు చెప్పిన వ్యామోహం వల్ల కానీయండి లేక వేరే రాష్ట్రాల నుండి వచ్చిన వారు కానీ, పబ్లిక్ స్కూల్స్‌లో చదివేవారు కానీ, లేక రాష్ట్రంలో ఉద్యోగ రీత్యా వచ్చిన వారు కానీయండి, తెలుగు నేర్చుకోకుండా తప్పించుకొన్నారు. గత సంవత్సరం జూలై మాసంలో ఆదేశాలు ఇచ్చారని చెప్పాము. ఆదేశాలు ఇచ్చాము, ఖచ్చితంగా అమలు కావాలంటే కాదు. పదవ తరగతి పరీక్ష పాస్ కావాలంటే, తెలుగు భాష రావాలంటే, 5వ తరగతి నుండే తెలుగు భాషని నేర్చుకోవడం మొదలు పెట్టాలి. 7వ తరగతి వరకు కావాలని నిర్ణయం తీసుకొని, ఈ సంవత్సరం నుండి ఖచ్చితంగా చిత్తశుద్ధితో ఈ రాష్ట్రంలో చదివిన ప్రతి విద్యార్థి తెలుగు నేర్చుకోవాలన్న సంకల్పముతో ఆచరణలోకి తేబోతున్నాము. ఇతర రాష్ట్రాల నుండి ఉద్యోగ రీత్యా వచ్చిన వారి పిల్లలు 8,9వ తరగతికి వస్తే వారిని ఇబ్బంది పెట్టడం న్యాయం కాదు. కాబట్టి, వారికి అనుమతి ఇచ్చి వారికి పదవ తరగతి పరీక్షలు వ్రాసుకోడానికి అవకాశం కల్పిస్తున్నాము. తెలుగుభాష భోదన ప్రాథమిక స్థాయిలో పెట్టాల్సిన అవసరం ఉందని గుర్తించాము. మాట్లాడిన పెద్దలందరూ, వాడుక భాషగా అసెంబ్లీలో పెట్టాలని కోరారు. అది ఎవరో చెపితే వచ్చేది కాదు. ఎవరికి వారు అలవాటు చేసుకొని మాట్లాడితే, జిల్లాపరిషత్‌లో గానీ, అక్కడ జరిగే డి.డి.ఆర్.సి. లో ఖచ్చితంగా అజెండా అడుగుతున్నాము. హౌజ్‌లో కుడా అడిగితే గతంలో ఇచ్చేవారు కాదు. ఈ రోజు తెలుగులో ప్రతి అంశంపైన శాసనసభ్యులకు వివిధ అంశాల ప్రతులను ఇస్తోంది. గత ప్రభుత్వాల సంగతి తెలియదు కానీ, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి ఒక్క అంశాన్ని తెలుగులో కంపల్సరీ చేశారు. ఉర్దూని రెండవ భాషగా అనుమతినిచ్చి ఇస్తున్నాము. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. మూడవ తరగతి నుండే పెట్టాము. ఇతర మీడియంలలో ఉన్న స్కూల్స్‌లో తెలుగు రెండవ భాషగా ముడవ తరగతి నుండి తప్పనిసరి చేసి అమలుపరచ డానికి చర్యలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను.

మ. 12.30

బుద్ధ ప్రసాద్ గారిని ఇప్పటికైనా వచ్చి దీనిని బలపరచవలసిందిగా కోరుతున్నాను. ఒక మాట చెబుతున్నాను. తెలుగు భాష మీద మనం మీటింగులు పెడితే దానిలో హాజరయ్యే మన గౌరవ సభ్యుల సంఖ్య ఇందాక చెప్పినట్లుగా '' లెస్సగా కాదు, ఇంగ్లీషులో లెస్ '' అయింది. కాబట్టి ఆ విధంగా కాకుండా మళ్లీ ఈ తెలుగులో లెస్సగా మీరందరూ పాల్గొంటే తప్ప, ఇది కాదు కాబట్టి ఆ విధంగా చేస్తారని, తీర్మానం ఉపసంహరించుకోవడానికి సహకరిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎమ్.బుద్ధ ప్రసాద్ (అవనిగడ్డ):- అధ్యక్షా, అసలు ఈ తీర్మానం ఎందుకు ప్రవేశ పెట్టవలసివచ్చిందంటే ఇటీవల యునెస్కో వారు యావత్ప్రపంచంలో దాదాపు 6 వేల భాషలు ఉన్నాయని అందులో సగానికి పైగా భాషలు త్వరలోనే కనుమరుగయ్యే పరిస్థితి ఉందని వారు చెప్పడం జరిగింది. దానికి వారు నిర్దేశించిందేమంటే 30 శాతం మంది పిల్లలు తమ సొంత భాషను నేర్చుకోకపోతే ఆ భాష ప్రమాదంలో పడినట్లేనని యునెస్కో నిర్వచించడం జరిగింది. అందువల్ల ఈ రోజు మనం చూస్తే ఇంగ్లీషు బడులు పట్టణాలలో విజృంభించాయి. అంతటితో అవి ఆగకుండా పల్లెలకు కూడా ప్రాకడం జరిగింది. అక్కడ తెలుగు అన్నది బోధన చేయని పరిస్థితులలోకి మారింది. ఈ సందర్భంలో ఈ విషయంలో ఒక సమగ్రమైన చర్చ ఈ శాసన సభలో జరగాలన్న ఉద్దేశ్యంతో ఈ తీర్మానం ఇక్కడ ప్రవేశపెట్టడం జరిగింది. నేను ఆశించిన విధంగా చర్చ ఇక్కడ జరుగకపోయినప్పటికీ , కొంతమంది మిత్రులు లక్ష్మణ్ గారు, శ్రీనివాస రావు గారు , రామకృష్ణా రెడ్డి గారు కొంత వరకు ఈ

సమస్యను గ్రహించి మాట్లాడినందుకు వారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రత్యేకించి ఈ రోజు టిడిపి ప్రభుత్వం మీద ప్రధానమైన బాధ్యత ఉందని చెప్పడం జరిగింది.

ఇందాక మండవ వెంకటేశ్వర రావు గారు చెప్పారు. ఆ పేరుతో మేము అధికారంలోకి వచ్చామని చెప్పారు. తెలుగు వారి ఆత్మగౌరవం, తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణ కోసం ఎన్.టి.రామారావు గారు ఈ తెలుగుదేశం పార్టీని ప్రవేశ పెట్టడం జరిగింది. అయితే దురదృష్టం ఏమిటంటే, ఈ రోజు నేతిబీరకాయలో నేయిలాగా టిడిపి ప్రభుత్వంలో తెలుగు పరిస్థితి వచ్చింది. ఆ పరిస్థితులను మార్చవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. నేను విమర్శించడానికి చెప్పడం లేదు. ఈ విషయాలను మంత్రి గారు కూడా అంగీకరించారు. ఇప్పటి నుంచి అయినా శ్రద్ధ వహించి చిత్తశుద్ధితో చేస్తామనిచెప్పారు. వారి మీద నాకు చాలా గౌరవం ఉంది. వారికి కూడా తెలుగు మీద చాలా అభిమానం ఉంది. చాలా సహకారం ఇస్తున్నారు. అయితే వారికి మనం అందరం, సభ అంతా కూడా , అంటే యావన్మందిమీ మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉంది. కాబట్టి ఈ తీర్మానాన్ని మీరందరూ ఏకగ్రీవంగా ఆమోదిస్తే, నిజంగా మంత్రి గారి చేతులను బలపరచిన వారు అవుతారు.

తెలుగు అజంత భాష. ఏ భాషా పదాన్నయినా కలుపుకోగల శక్తి ఆ భాషకు ఉంది. ఇతర భాషలకు ఆ అవకాశం లేదు. అందుచేత కొన్ని పరభాషా పదాలు దొర్లినా పొరపాటు కాదని అనుకుంటున్నాను. అన్ని రకాల, అన్ని భాషల పదాలను కలుపుకొనే విధంగా మిళితమైన భాష మనది.

ఏది ఏమైనా ఈరోజు ఒకసారి మనమంతా దీని గురించి ఆలోచించవలసిందిగా మరొకసారి కోరుతున్నాను. రాజకీయాలకు అతీతంగా మనం దీని గురించి ఆలోచించాలి. మన భాష ఎప్పుడైతే నశిస్తుందో అప్పుడు జాతి కూడా నశిస్తుంది. అందుచేత ఈ రోజు ఆ విధంగా జరగకుండా , అలాంటి దారుణమైన స్థితి రాకుండా ఉండాలంటే కనీసం పిల్లలకు 5 వ తరగతి వరకు అయినా తెలుగు నేర్పాలన్న ఉద్దేశ్యంతో ఈ తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది. ఈ తీర్మానాన్ని అంగీకరించడానికి ప్రభుత్వానికి ఏమైనా ఇబ్బందులు ఉంటే తప్ప , చిత్తశుద్ధితో దీనిని అమలు చేస్తామని అన్నారు కాబట్టి దీనిని ఉపసంహరించుకోవడానికి నాకు అభ్యంతరం లేదు. కానీ దీనిని గురించి మీరు తప్పకుండా ఆలోచన చేయవలసి ఉంది. ఎన్ని అడ్డంకులు ఎదురైనా సరే 5 వ తరగతి వరకు పిల్లలకు తెలుగు భాషను నేర్పే విధంగా చర్యలు తీసుకోవాలి. అధికార భాష అమలుకు ఈవేళ ఈ కార్యక్రమం చేయవలసిన అవసరం ఉందని తెలియజేస్తూ నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఛైర్మన్ :- బుద్ధ ప్రసాద్ గారూ మీరు విత్ డ్రా చేసుకున్నారా?

శ్రీ ఎమ్. బుద్ధ ప్రసాద్ :- ఇది అందరికీ సంబంధించిన సమస్య. కాబట్టి తీర్మానం చేస్తే మంచిదే. లేదంటే నేను విత్ డ్రా చేసుకోమంటే చేసుకోవడానికి నాకు అభ్యంతరం లేదని ముందే చెప్పాను.

శ్రీ మండవ వెంకటేశ్వర రావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పారు. తెలుగు దేశం ప్రభుత్వం ఇంగ్లీషును తీసివేయడం కూడా చేయడం లేదనే మాట భావ్యం కాదు. పునాది అలా వేశారు. కాబట్టి మీ నోటి నుంచి కూడా ఆ పదాలు వచ్చాయన్న సత్యాన్ని గ్రహించాలి. పునాదులను మార్చి మంచి చేయాలని మా సంకల్పం . ఎందుకంటే నేను కూడా చూశాను. అంత గట్టిగా మాట్లాడిన ఎన్టి రామారావు గారు కూడ స్పష్టంగా మొదటి ప్రమాణ స్వీకారంలో సంతకం తెలుగులో చక్కగా చేయడం జరిగింది. ఆ విధంగా ఆయన సంతకం పెట్టిన దానిని మీకు గుర్తు చేస్తున్నాను. ఆటువంటి రామారావు గారే ఈ పరిపాలనా విధానంలో చిక్కులు, పద్మవ్యూహంలో ఉండి చేయలేకపోయాననే ఆవేదనతో ఎప్పుడూ మాట్లాడేవారు. కాబట్టి ఆ పద్మవ్యూహం

ఛేదించాలంటే, మనందరం ఒకటి కావాలి. కాబట్టి మీరందరూ సహకరిస్తే ఇందాకా నేను చెప్పినట్లు బయట నుంచి వచ్చిన వారికి కూడా ఇబ్బంది కలగకుండా ఉండేట్లుగా ఒక క్లాజులో పెట్టుకుని, వారిని ప్రొటెక్టు చేస్తూ, ఈ రాష్ట్రంలో ప్రతి విద్యార్థి తెలుగు భాషను ఖచ్చితంగా చదివేటట్లు, అందరికీ కంపల్సరీ మీడియం చేయలేము కాబట్టి మన ప్రభుత్వంలోనివి , ఎయిడెడ్ స్కూల్సులోనూ కూడా ఖచ్చితంగా తెలుగులో స్కూల్సును నడుపుతూ భాషకు, అలాగే వాళ్ల విజ్ఞానానికి మిగతా దానిలో కలిగించడం జరుగుతుంది. వారు విత్‌డ్రా చేసుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

CHAIRMAN: Now, let us go to second 304 regarding "Implementation of Prime Minister's Grameena Sadak Youjana scheme in the State."

## 2. రాష్ట్రంలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం అమలు గురించి

శ్రీ జి. రామకృష్ణారెడ్డి :- అధ్యక్షా, ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన ఈ భారత దేశంలో 50 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో లక్షలాది గ్రామాలలో రోడ్లకు నోచుకునే పరిస్థితులు, ఎడ్ల బండ్లు నడవలేని పరిస్థితులు, హీన స్థితిలో ఉన్న గ్రామాలన్నింటికీ కూడా ఈ రోదు 2002 డిసెంబరు 25వ తేదీన దేశ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజపేయి గారి జన్మదిన సందర్భంగా రోడ్లను వేయాలనే మంచి మహత్తరమైన కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. గ్రామీణులకు ఆర్థిక స్వావలంబన తీసుకవచ్చే పరిస్థితులు, గ్రామీణ ప్రధానమంత్రి సడక్ యోజన కార్యక్రమంగా దీనిని తీసుకురావడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన 50 సంవత్సరాలలో దేశంలో అనేక ప్రభుత్వాలు పని చేశాయి. రోడ్ల నిర్మాణం కొరకు అనేక రకాలుగా డబ్బు ఖర్చు పెట్టినప్పటికీ అవి ఏ విధంగా ఖర్చయ్యాయో మనం గమనించాలి. వేసిన రోడ్లను తిరిగి 15 రోజుల తర్వాత చూస్తే, రోడ్ల మీద నడిస్తే రోడ్లు మాయమయ్యే పరిస్థితులు రోడ్ల నిర్మాణంలో జరుగుతున్నది. డబ్బులు ఖర్చు అవుతున్నప్పటికీ, వ్యయం అవుతున్నప్పటికీ ఉన్న పరిస్థితులు ఇవి. అవి ఎక్కడ మాయం అవుతున్నాయో తెలియడం లేదు. కంకర ఎవరు బొక్కుతున్నారు? మొరం ఎవరు బొక్కుతున్నారు? సిమెంటు ఎవరు తింటున్నారు? ఈ విధంగా ఆ కార్యక్రమాలు జరుగుతున్నాయి. వీట న్నింటికీ అన్ని కాలాలకు అనుగుణంగా రోడ్ల నిర్మాణం జరగాలన్న ఆలోచనతో భారత ప్రభుత్వం ఈరోజు ఈ మంచి కార్యక్రమం తీసుకుని, ముందుకు పోతున్నది. ఈ సందర్భంలో భారత దేశంలో ఉన్నటువంటి ఆరున్నర లక్షల గ్రామాల నుంచి 9 లక్షలు వాటికి అనుబంధంగా ఉన్న హేమ్లెట్స్‌కి ఈ రోడ్ల కార్యక్రమం ఏర్పాటు చేయాలని జనాభా ప్రాతిపదికన వెయ్యి మంది ఉన్న గ్రామాలకు 500 జనావాసాలున్న కొండ ప్రాంతాలు, 250 జనావాసాలున్న గిరిజన ప్రాంతాలకు రోడ్ల నిర్మాణం 2003 సంవత్సరం వరకూ పూర్తి చేయాలన్న ఆలోచనతో దీనిని తీసుకోవడం జరిగింది. మంచి ఆశయంతో ఈ కార్యక్రమం చేస్తున్నారు. ఈ కార్యక్రమం కొరకు ఈరోజు 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరుగుతోంది. దాని ద్వారా అన్ని గ్రామాలకు రోడ్ల నిర్మాణం చేయాలని ఆలోచిస్తు న్న కార్యక్రమం ఇది. ఇక్కడున్న సభ్యులందరికీ ఏ విధంగా ఈ కార్యక్రమం కొనసాగుతున్నదో తెలుసు. ఆ విధంగా చూసినపుడు ఈ రోడ్ల నిర్మాణం చూస్తున్నపుడు అనేక విధాలుగా అనుమానాలు వచ్చాయి.
మ.12.40

ఈ రోడ్ల నిర్మాణానికి ఆర్ఆర్ఎం, ఎంఎన్‌బి గ్రాంట్సు అనేక రకాలైన గ్రాంట్సు ఉన్నాయి. ఆ గ్రాంట్లు అన్నీ ఖర్చు చేసిన పద్ధతులు వేసిన రోడ్ల నిర్మాణం చూసినప్పుడు ఈ ఊరు నుంచి ఆ వూరికి, ఆవూరు నుంచి ఈ వూరికి మళ్లీ ఈవూరు నుంచి ఆ ఊరికి 50 సంవత్సరాల కాలం ఒకే రోడ్డు మీద నిర్వహించిన కార్యక్రమాలు ఉన్నాయి. ఈ రోడ్ల మీద కొంతమందికి

ఉపాధి హామీ కార్యక్రమాలుగా మారిపోయాయి. రోడ్ల నిర్మాణం సరైన పద్ధతిలో జరగక గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలు గ్రామీణ ప్రాంతాలో పుట్టడమే తప్పా అని ఆలోచన చేసే విధానాలు ఉన్నాయి. వాజ్‌పేయిగారి ప్రభుత్వం చాలా చక్కని ప్రయత్నాలు చేసి 6 నెలలకు ఒక దశ కార్యక్రమాన్ని తీసుకొని 10 దశలలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలనే ఆలోచనతోనే ముందుకుపోతుంది. ఈ దేశంలో స్వాతంత్ర్యం కేవలం పట్టణ ప్రాంతాలకు పరిమితం అయిపోయినది . స్వాతంత్ర్యంయొక్క స్వేచ్ఛ 6 1/2లక్షల గ్రామాల్లో నివశించే ప్రజలు ఆ స్వేచ్చను అనుభవించినప్పుడే ఈ దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వస్తుందని ఆ నాడు గాంధీజీ చెప్పారు. ఆ గాంధీజీ పేరు చెప్పుకొని పరిపాలించిన పార్టీలు దానిని ఆలోచించకుండా మూలకు వేశారు. అటల్‌బిహారీ వాజ్‌పేయిగారు గాంధీజీ ఇచ్చిన నినాదం , గ్రామీణ స్వాలంబన రావాలి, గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికంగా స్వయం పరిపాలనతో ముందుకు పోవాలి అనేకరకమైన వసతులు ఏర్పాటుచేసి గ్రామాలకు రోడ్లు వేయాలనే ఆలోచనతో చక్కటి కార్యక్రమాలు తీసుకున్నారు. కాంగ్రెస్ వాళ్ల ఆంధోళన చెందవలసిన అవసరం లేదు, డబ్బులు పుష్కలంగా ఉన్నాయి. రోడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కొన్ని మార్గదర్శక సూత్రాలు ఇచ్చారు. వెయ్యి జనాభా ఉన్న జనవాసాలకు రోడ్ల నిర్మాణం చేయాలనే ఆలోచన ప్రక్కకు పోయింది. రాజకీయ జోక్యంతో కొన్ని రాజకీయమైన ఆలోచనలతో నినాదం ప్రక్కకు పోయి ఎటో,ఎటో వెళ్లిపోయింది. మొదటిదశలో అనుకూలమైన రోడ్ల నిర్మాణం జరగాలన్నాప్పుడు ఆ పద్ధతి కూడా ప్రక్కకు పోయింది. రెండవ దశలో కొంతమేరకు పోయింది. మూడవ దశ కూడా బ్రహ్మాండంగా నడుస్తావుంది, మార్గదర్శక సూత్రాలను అమలు చేయడంలో అధికార యంత్రాంగం విఫలం అయిపోయింది, ఆ విధంగా అన్నిటిని ఆలోచించాల్సిన అవసరం వుంది. స్థానికంగా ఉన్న అధికారులను ఏమి చేస్తున్నారండీ అని మేము అడిగితే ఢిల్లీ నుండి ఆదేశాలు వచ్చాయి హడావుడిగా మా సిఇ గారు అందరిని పిల్చారు,మమ్ములను హడావుడిగా ఏదో ఒకటి ఇవ్వమంటే టిక్ పెట్టి వచ్చామని చెబుతున్నారు. ఈ విధానం సరైనటువంటిది కాదని చెప్పి మనవిచేస్తున్నాను. డిసెంబరు, 25, 2000 సంవత్సరంలో మార్గదర్శక సూత్రాలు వచ్చాయి. ఆ మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా ఏ గ్రామంలో రోడ్డు సౌకర్యం లేదో, వెయ్యికి మించిన జనాభా వున్నచోట అక్కడ రోడ్డు సౌకర్యం లేదా? 500 మంది జనాభా వున్న చోట రోడ్డు సౌకర్యం లేదా, వీటిని దశల వారిగా పెట్టుకొని ప్రాముఖ్యత ఇచ్చి వాటిని తీసుకోవలసిన అవసరం వుంది. యంత్రాగం వుండి ఎన్నో రకాలైన పరిస్థితులు ఉన్నప్పుడు అప్పటికప్పుడు తొందరపడి అక్కడి అధికారి మీదకు రాగానే రాత్రికి రాత్రే కూర్చొని చేయడంవల్ల తప్పిదాలు జరుగుతున్నాయి. ఆ తప్పిదాలు జరగకుండా మనం ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. మొదటి దశ, రెండవ దశ కార్యక్రమ చూసినప్పుడు కొన్ని రోడ్ల కార్యక్రమం ముందుకుపోలేదు. టెండర్లు పిలవడం ఆలశ్యం జరిగిందా?రోడ్లను ఎంపిక చేయడంలో ఆలశ్యం జరిగిందా? రోడ్ల నిర్మాణం చేపట్టక ఆలశ్యం జరిగిందా? ఎందుకు జరిగింది?మొదటి దశ,రెండవ దశ కేటాయింపులు చూస్తే మొదటి దశలో 224కోట్ల 85 లక్షల రూపాయలు విడుదల అయితే , రెండవ దశలో 380 కోట్ల రూపాయలు విడుదల చేశారు, మొత్తం 664 కోట్ల 79 లక్షల రూపాయలు ఎస్టిమేట్ కాస్టు . మొదటి సంవత్సరం 1479 పనులు తీసుకున్నారు, 418 కోట్ల రూపాయలతో 1639 పనులు తీసుకున్నారు. ఎచీవ్‌మెంటు రెండవ సంవత్సరం 131 పనులు మాత్రమే చూపించినారు. మొదటి సంవత్సరం 1349 పనులు పూర్తి చేశారు. దానిలో కూడా పూర్తిగా చేయలేదు. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి కేటాయింపు 190 కోట్ల రూపాయలకు పడిపోయింది, సగానికి సగం పడిపోయింది. మొదటి విడుత, రెండవ విడత శాంక్షన్ అయిన పనులు అన్నీ కూడా సరైన సమయంలో పూర్తి చేయనందుకు కారణంగా మూడవ విడత నిధులు తగ్గించారు. దీని వలన రాష్ట్రంలో ఉన్న పల్లెలు అన్ని కూడా నష్టపోయే అవకాశాలు ఉన్నాయి. ఈ సంవత్సరం 190 కోట్ల రూపాయలకు తగ్గిన దానిని 300, 400 కోట్ల రూపాయలకు తీసుకురావడానికి మంత్రిగారు ప్రయత్నం చేయాలని తగ్గినటువంటి నిధులను పూర్తి చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మా జిల్లా ఉదాహరణగా చెబుతున్నాను. గత సంవత్సరం 22 కోట్ల రూపాయలు కేటాయించారు, ఈ సంవత్సరం 8 కోట్ల రూపాయలు కేటాయించారు, ఈ విధంగా 14 కోట్ల రూపాయలు నష్టపోవడం జరిగింది. అధికారులు చేస్తున్న అలసత్వానికి, నిర్లక్ష్యానికి కారణం పనులను కాంట్రాక్టర్లు నడిపిస్తున్నారు. రాష్ట్రంలో కాంట్రాక్టర్లు అధికారులను నడిపించే వ్యవస్థ నడవడం , బండిని ఎద్దు గుంజాలి కాని, ఎద్దును బండి గుంజితే నడవదు. ఆ పద్ధతిలో వారి వ్యవహారం నడుస్తావున్నది. ఇతర రాష్ట్రాలలో నాల్గవ విడత ప్రధానమంత్రి గ్రామీణ సడక్‌యోజన కార్యక్రమం జరుగుతున్నది. మన రాష్ట్రంలో

మూడవ విడత దశకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. ఈ జాప్యాన్ని తొందరగా పూర్తి చేసుకోవాలి. ఒక గ్రామానికి పిడబ్ల్యుడి, నేషనల్ హైవే రోడ్డు వేయాలనుకున్నప్పుడు దానికి లింక్ రోడ్డు కలపాలనుకున్నప్పుడు ఊరు మొత్తానికి రోడ్డు ఇవ్వాలని మార్గదర్శక సూత్రాలలో ఇచ్చారు, ఒక ఊరికి 3 కిలోమీటర్ల రోడ్డు పొడవు వుంటే 2 1/2కిలోమీటర్లే చేస్తున్నారు. వెనుకకు తిరుపతికిపోతే మంగలి ఒక ప్రక్కనే గొరిగి వాడు ఎక్కడకి పోకుండా చేసే వాడు. అట్లాగే రోడ్లు పూర్తిగా వేయకుండా 2 1/2కిలోమీటర్లు వేయడంవల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆ ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉన్నాయి. రోడ్డు పొడవు పూర్తి చేసే దానికి హడావుడి కార్యక్రమాలు లేకుండా మనం పంపే ప్రతిపాదనలకు నెల రోజులు ముందు నుంచే అంచనాలు తయారు చేసుకొని విధివిధానలు తయారు చేసుకొని స్పష్టంగా ఎన్ని కిలోమీటర్లు ఇవ్వగల్గుతాము, ఏ రోడ్డు ఇవ్వగల్గుతాము చెప్పాలి. కార్యదర్శి, మంత్రిగారు చెబుతారు, మీరు కిలోమీటర్ల గురించి ఆలోచించకండీ , ఎన్ని ఊర్లు, జనాభా ఎంత? ఏ రోడ్లతో లింక్ కలపాలి అన్న విషాయలు స్పష్టం చేస్తూవుంటారు. మళ్లీ తప్పుడు విధానాలతో, తప్పుడు అంచనాలతో ఈ యొక్క అంచనాలు తయారు చేయడంవల్ల అనేక ఇబ్బందుల పాలౌతున్నారు.

మ. 12.50

అనేక ప్రాంతాలలో కొన్ని రోడ్లు వేశారు. అవి ఇంకా పూర్తి కాలేదు. వాటిని ఫుడ్ ఫర్ వర్క్, లేబర్ కాంపోనెంట్‌లో లింకప్ చేసి , ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనలో పూర్తి కాని రోడ్లను పూర్తి చేయాలని కోరుతున్నాను. రెండు రకాలైన పద్ధతుల వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. ఈ ప్రతిపాదనలు ఎవరు పంపాలనేది ఇబ్బంది అవుతుంది. గతంలో ఎమ్.ఎల్.ఎ.లను, ఎమ్‌పిలను అడిగారు. కాని ఈసారి ఎమ్‌పిలను అడగాలన్నారు. మా ప్రతిపాదనలను కూడా దృష్టిలో పెట్టుకొని వీటిని కూడా అనుమతించాలని కోరుతున్నాను. మార్గద ర్శక సూత్రాలకు అనుగుణంగా చేస్తే ఎవరికీ ఇబ్బంది రాదు. ఎమ్.ఎల్.ఎ.లు, ఎమ్‌పిలు ఇచ్చినా స్వలాభాపేక్ష లేకుండా, రాజకీయ విధి విధానాలను దృష్టిలో పెట్టుకొని తేడాలు రాకుండా చేస్తే బాగుంటుంది. వెయ్యి జనాభా కలిగిన గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని మార్గదర్శక సూత్రాలలో ఉంది. వాటికనుగుణంగా కార్యక్రమాలు చేపట్టాలి. గతంలో ఏమి పొరపాట్లు జరిగాయో వాటిని సవరించుకొని ముందుకుపోవాలి. కొన్ని నియోజక వర్గాలు చాలా రకాలుగా అభివృద్ధి చెందాయి. కొన్ని నియోజక వర్గాలు నిరాదరణకు గురై, రోడ్డు సౌకర్యం లేకుండా ఉన్నాయి. నియోజక వర్గానికి ఇన్ని లక్షలు, మండలానికి ఇన్ని లక్షలు ఇస్తామంటే కుదరదు. వెయ్యికి పై బడిన జనభా ఉన్న గ్రామాలకు ప్రాధాన్యత ఇచ్చి నట్లయితే రోడ్లు సమకూరే అవకాశం ఉంటుంది. ఏ ప్రభుత్వం సాహసించలేని పరిస్థితిలో ఎన్‌డిఏ ప్రభుత్వం అటల్ బిహారి వాజ్‌పేయిగారు చేపట్టిన కార్యక్రమాన్ని తీసుకుని ముందుకు పోతున్నాము. నేను సిఇగారిని, మంత్రిగారిని కలిసి మాట్లాడాను. మా దగ్గర కొన్ని రోడ్లు లేవు. ఢిల్లీకి వెళ్లి ధరఖాస్తు పెట్టుకొని వస్తే , అది ఇక్కడే పెట్టారు. ఆ విధంగా చేయడం అన్యాయం కదా. నాలుగైదు గ్రామాలకు పదివేల జనాభా ఉన్న గ్రామాలకు రోడ్లు లేని పరిస్థితి ఉంది. నియోజక వర్గానికి ఇచ్చే అరవై లక్షలలో చూడమంటే ఎలా? ఈ విధంగా అయితే అరవై సంవత్సరాలైనా రోడ్సు పూర్తి కావు. రు.70వేల కోట్లతో వాజ్‌పేయిగారు మహత్తరమైన సంకల్పంతో గ్రామీణ ప్రాంతాలకు ఆర్థిక స్వావలంబన తీసుకురావాలని, గ్రామీణ ప్రాంతాలకు స్వయం పరిపాలన అమలు కానిదే ఈ భారత దేశం బాగుపడదని ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చారు. ఇవన్నీ సానుకూలమైనప్పుడే ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుంది. కార్యక్రమానికి అనుగుణంగా మంత్రిగారు మాకున్న ఇబ్బందులను తొలగించాలని, ఆ రకమైన ప్రతిపాదనలు పంపించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డా.ఎన్.జనార్థన్ రెడ్డి: అధ్యక్షా, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కార్యక్రమాన్ని 2000 సంవత్సరంలో ప్రారంభించడమైంది. డిసెంబర్ 25 వాజ్‌పేయిగారి జన్మదినం సందర్భంగా ఒక మంచి కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. 2007 నాటికి మైదాన ప్రాంతాల్లో 500 మంది జనాభా, గిరిజన ప్రాంతాల్లో 250 మంది జనాభా గల అన్ని జనావాసాలకు అన్ని కాలాలకు అనువైన రోడ్లను వేయాలన్నదే ఈ కార్యక్రమ ఉద్దేశం . వెయ్యి అంతకు పైబడిన జనాభా గల జనావాసాలన్నింటిని 2003 నాటికి కలపాలని ప్రతిపాదించడమైంది.

ఈనాటి వరకు కేంద్ర ప్రభుత్వం రు.664.79 కోట్లు ఖర్చు కాగల 3118 రోడ్డు పనులను రెండు దశలలో మంజూరు చేసింది. వీటిలో 1479 పనులను రు.449.61 కోట్ల వ్యయంతో పూర్తి చేయడమైంది. ఒకటవ దశలో 3384 కి.మీ.ల పొడవు గల 1479 పనులను, రెండవ దశలో 3497 కి.మీ.ల పొడవు గల 1639 పనులను చే పట్టడం జరిగింది. మొదటి దశ పనులు చాలామటుకు పూర్తి అయ్యాయి. రెండవ దశ పనులు జరుగుతున్నాయి. అవి 2003 మే నాటికి పూర్తి కాగలవు. రెండవ దశ ప్రతిపాదనను ఖరారు చేసిన దరిమిలా, యావత్ రాష్ట్రానికి రోడ్ల కోర్ నెట్‌వర్క్‌ను కేంద్ర ప్రభుత్వ మార్గద ర్శక సూత్రాల ప్రకారం రూపొందించడమైంది. ప్రతి జనావాసానికి కనీస రోడ్లు సదుపాయాన్ని కల్పించాలని కోర్ నెట్‌వర్క్‌ను ఉద్దేశిస్తున్నది. మరోలా చెప్పాలంటే ప్రతి జనావాసానికి అన్ని కాలాలకు అనువైన సింగిల్ రోడ్డు సదుపాయాన్ని సమకూర్చాలి. జనావాసాన్ని కలుపుతూ అనేక రోడ్లు ఉన్నట్లయితే, మార్కెట్ సెంటర్లు, పాఠశాలలు, కార్యాలయాలు మొదలైన మౌలిక సదుపాయాలకు ఇచ్చిన ప్రాధాన్యత ఆధారంగా, అంతేకాక రోడ్ ఇండెక్స్, యుటిలిటీ వాల్యూమ్‌ను పరిగణనలోనికి తీసుకుంటూ రోడ్డును ఎంపిక చేయాలి. రోడ్ల కోర్ నెట్ వర్క్‌ను కేంద్ర ప్రభుత్వానికి ఇదివరకే సమర్పించడమైంది. మొత్తం హాబిటేషన్సు 56,076 రోడ్లు కనెక్టివిటీ ఉన్నవి 53986 అని మనవి చేస్తునాను. అన్‌కనెక్టెడ్ హాబిటేషన్సు 2090 ఉన్నాయి. దీనిలో వెయ్యికి పై బడిన జనాభా కలవి 54, ఐదువందలు నుండి 999 వరకు ఉన్నవి 152, గిరిజన ప్రాంతాలలో 250 నుండి 499 వరకు ఉన్నవి 568, 250 కంటే తక్కువ ఉన్నవి 1316 ఉన్నాయి. ఈ రాష్ట్రంలో మొత్తం రోడ్లు లేనివి 1,11,107.08 కిలోమీటర్లు. అన్ కనెక్టెడ్ లెంగ్త్ 6137.10 కి.మీ. రామకృష్ణా రెడ్డిగారు చెప్పినట్లు ఫేజ్-1లో 224.65 రిలీజ్ అయితే ఇంతవరకు రు.259.70 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఫేజ్-2లో రు.380కోట్లు రిలీజ్ అయితే రు.189.91కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఫేజ్-3లో 761 పనులకు గాను ప్రపోజల్సు 205.43కోట్లు పంపించడం జరిగింది.

మ.1.00

అధ్యక్షా, గౌ.సభ్యులు రామకృష్ణా రెడ్డి గారు చెప్పినట్లు RRM grant ను ప్రతి సంవత్సరం ఖర్చు పెడుతున్నాము. ఆవిధంగా గ్రామ ప్రాంతాలలోని రోడ్లను నిర్వహించడం జరుగుతున్నది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నబార్డు ద్వారా కూడా అప్పులు తెచ్చి రోడ్లను నిర్మించడం జరుగుతున్నది. అదేవిధంగా వరల్డ్ బ్యాంకు ద్వారా అప్పులు తీసుకొచ్చి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాదు జిల్లాలలో ఒక్కొక్క జిల్లాకు వంద కోట్ల రూపాయలు ఖర్చు చేసి రోడ్లను జీర్ఘుఇటౌర్ఫిర్ఘ్లుు చేయ డం జరుగుతున్నది. గౌ.సభ్యులు మాట్లాడుతూ మొదటి దశ పక్కదారి పట్టిందన్నారు. అది వాస్తవం కాదు. నిర్దేశించిన మార్గదర్శక సూత్రాలకు వ్యతిరేకంగా ఏదీ చేయలేదు. అన్నింటినీ జిల్లా పరిషత్‌లో చర్చించి అప్రూవల్ తీసుకున్న తరువాతనే వాటిని కేంద్రప్రభుత్వానికి పంపించడం జరిగింది. కొంతమంది తొందర పడ్డారని అన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, జిల్లా పరిషత్‌లతో చర్చించిన తరువాతనే కోర్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసి జిల్లాపరిషత్ అప్రూవల్ తీసుకుని చేయడం జరిగింది. కొంతమంది రిలీజెస్‌కు, వ్యయానికి తేడా వుందని, తక్కువ ఖర్చు చేశారని అన్నారు. అలాంటిదేమీ లేదు. చాలా చురుగ్గా పనులు జరుగుతున్నాయి. రు.380 కోట్లకు గాను రు.190 కోట్లు మాత్రమే అయ్యిందని అందువల్ల రు.190 కోట్లు తగ్గిందన్నారు. ఆనాడు కేంద్రంలో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా వున్న శ్రీ వెంకయ్యనాయుడు గారు మన రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. కొన్ని రాష్ట్రాల వారైతే మోరం రోడ్లను కూడా all weather roads గా చూపించారు. కాని మనం మాత్రం as per guidelines అన్నీ చక్కగా పాటించాము.అందువల్ల కొన్ని ఇతర రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో గ్రామాలు తక్కువగా వున్నాయని కేంద్రం భావించడం వల్ల ఆవిధంగా జరిగింది. అందుకే కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి శ్రీ కృష్ణం రాజు గారు ఇటీవల సెక్రటేరియట్‌లో నిర్వహించిన సమావేశంలో ఈ విషయాలు చెప్పడం జరిగింది. వరల్డ్ బ్యాంకు అసిస్టెన్స్ ఏర్పాటు చేయడంలో గతంలో వెంకయ్య నాయుడు గారు అనుసరించిన విధానాలను కంటిన్యూ చేయమని కూడా వారిని కోరడం జరిగింది. అదేవిధంగా కొంతమంది సభ్యులు ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి మధ్యనున్న మూడు కిలోమీటర్ల రోడ్డుకు గాను కేవలం రెండున్నర కిలోమీటర్లు మాత్రమే వేయడం జరిగిందని చెప్పారు. అలాంటివి నా దృష్టికి తీసుకువస్తే ఖఖనుండి కాని ఇతరత్రావాటి నుండి కాని

నిధులు సమకూర్చి వాటిని పూర్తి చేయడానికిఅవసరమయిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా కోర్ నెట్‌వర్క్ గురించి ఎవరూ అనుమానపడవలసిన అవసరం లేదు. ప్రతి జిల్లా పరిషత్ ముందు వాటిని వుంచడం జరుగుతుంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు అందరితో సంప్రదించిన అనంతరమే ప్రతిపాదనలు పంపించడం జరిగింది. రామకృష్ణా రెడ్డి గారు కొన్ని నియోజకవర్గాలు బాగా డెవలప్ అయ్యాయి. కొన్ని కాలేదు అన్నారు. వాటిని కూడా దృష్టిలో పెట్టుకుంటాము. డెవలప్ కాని నియోజకవర్గాలతో పాటు డెవలప్ అయిన వారు కూడా అడుగుతున్నారు. ఈ విధంగా అందరూ అడుగుతున్నారు. కాబట్టి అందరు మెంబర్స్‌ను అడగడం జరుగుతుంది. కొంతమంది నేరుగా ప్రతిపాదనలు పంపించామన్నారు. వారి ఆవేదనను అర్థం చేసుకొని ఖచ్చితంగా వాటిని కూడా వెంటనే ఢిల్లీకి పంపించడంకోసం తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రెగ్యులర్ నిధులే కాకుండా నబార్డు, వరల్డ్ బ్యాంకుల నుండి కూడా అప్పులు తీసుకువచ్చి రోడ్ల నిర్మాణం మరియు రోడ్లను మెరుగుపరచడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః సర్, ఈ గ్రామ సడక్ యోజన కింద నేరుగా ఢిల్లీ నుండి గ్రామీణ ప్రాంతాలలో రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు రోడ్లను ఏర్పాటు చేయడమనేది ఒక మంచి కార్యక్రమమే. కాకపోతే ఇది ఒక పద్ధతి ప్రకారం జరగడం లేదని నేను మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. మండల ప్రజా పరిషత్తులు, జిల్లా పరిషత్తులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరినీ కన్సల్ట్ చేసి ఈ రోడ్ల నిర్మాణం చేపడతామంటున్నారు. కాని ఆ విధంగా జరగడం లేదు. మండలంలో ఒక రిజల్యూషన్ చేసిన తరువాత జిల్లా పరిషత్‌లో కూడా రిజల్యూషన్ అవుతుంది. కాని ఇక్కడ హైదరాబాదుకు వచ్చేసరికి అన్నీ మారిపోతున్నాయి. జౌట ఉ్బరుఖఇజ్మా, నా నియోజకవర్గానికి సంబంధించి మండల ఇంజనీర్లు వచ్చి అడిగితే మేము ప్రతిపాదనలు ఇచ్చాము. ఆవిధంగా అవి మండలంలో కాని జిల్లా పరిషత్‌లో కాని రిజల్యూషన్స్ అయ్యాయి. కాని అవి హైదరాబాదుకు వచ్చేసరికి తారుమారయ్యాయి. కనీసం భవిష్యత్తులోనైనా ఆవిధంగా జరగకుండా చూస్తారా? ఇక మీరు మీటింగులంటున్నారు. నాకు తెలిసి ఎక్కడా మీటింగులు జరగడం లేదు. ఈ సడక్ యోజన పనులు ఏవిధంగా తీసుకోవాలన్న విషయం నిర్ణయించడానికి who is the convenor. ఇంతవరకు అటువంటి మీటింగులే జరగలేదు. కనీసం ఈ విషయాలు నిర్ణయించడానికి విధిగా అందరినీ ఇందులో జీఠౌజూఖ్చి చేస్తారా? మీరు రోడ్స్ తీసుకున్నామన్నారు. మీరు వేసిన రోడ్స్ అసలు పూర్తే కాలేదు. ఒక గ్రామానికి ఒక గ్రామానికి 4 కిలోమీటర్ల దూరం రోడ్డు వేయాలంటే మీరు కేవలం 1, 2, కిలోమీటర్లు మాత్రమే వేసి వదిలేశారు. ఆ విధంగా చేయడం వల్ల వుపయోగముండదు. కాబట్టి మీరు అర్థాంతరంగా ఆపేసిన రోడ్లను ముందుగా పూర్తి చేయాలి. ఇకమీదట వేయబోయే వాటిని ఫుల్ లెంగ్త్ వేసినట్లయితేనే ప్రయోజనముంటుంది. జనాభా వెయ్యి లేక రెండు వేలు అంటే కూడా చాలా కష్టం . ఎందుకంటే మా జిల్లాలోని కదిరి, నల్లమాడ, మడకశిర నియోజకవర్గాలలో 400 గ్రామాలు కలిపితేనే ఒక నియోజకవర్గమవుతుంది. కొన్ని గ్రామాలలో 150, 200, 300 జనాభా వుంటారు.కాబట్టి ఐదారు గ్రామాలు కలిపి ఒక యూనిట్‌గా తీసుకుంటే మీరనుకున్న విధంగా వెయ్యి జనాభా అవుతుంది. కాబట్టి ఇటువంటి విషయాలు కూడా దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

డా.ఎస్.అరుణ(గుంటూరు-2)ః రెస్పెక్టెడ్ స్పీకర్ సర్, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అమలు చేస్తున్న పథకాలలో గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు ఒక పెద్ద వరం లాంటిదని చెప్పవచ్చు. ఆరున్నర లక్షల గ్రామాలకు ఈ రోజున రోడ్డు సౌకర్యం ఏర్పడుతున్నదంటే నిజంగా ఇది చాలా గొప్ప విషయం. స్వాతంత్ర్య సమర యోధుడు, సీనియర్ పార్లమెంటేరియన్, అలాగే దేశం కోసం, దేశం యొక్క అభివృద్ధి కోసం రాజకీయాల్లో తనదైన పద్ధతిలో నిస్వార్థంగా కృషి చేస్తున్న భారత దేశ ప్రస్తుత ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ గారి మానస పుత్రిక ఈ ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. 70 వేల కోట్ల రూపాయలతో భారత దేశంలోనే మొట్టమొదటి సారిగా గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు వేయడం కోసం ఈ పథకాన్ని తీసుకురావడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోచూసినట్లయితే ప్రతి నియోజకవర్గంలో ఫేజ్డ్ మేనర్‌లో ఈ రోడ్లను నిర్మించడానికి చర్యలు తీసుకోవడం జరిగింది.ఏ పథకం కూడా దీనంత చక్కగా అమలు జరగడం లేదు. చాల చక్కగా ఈ పథకం కింద పనులు జరుగుతున్నాయి. ఆవిధంగా రు.644 కోట్ల ఖర్చుతో దాదాపు

నాలుగు వేల గ్రామాలకు  ఒకదానితో ఒకటి కలిపే విధంగా లింకేజ్ ఏర్పాటు చేయడానికి ఈ పథకం కిం చాలా గొప్ప అవకాశం కలిగింది.

మ. 1.10

ముఖ్యంగా దీంట్లో చెప్పవలసిన రెండు విషయాలున్నాయి.  250 మంది  వున్న గిరిజన గ్రామాలకు , 500 మంది జనాభా వున్న మైదాన గ్రామాలకు  ఈ రోడ్లు ఇవ్వడం వల్ల చాలా ఉపయోగకరంగా వుంది.  వెనుకబడిన ప్రాంతాలలో సరైన రోడ్లు లేకపోవడం వల్ల  ఆరోగ్యం, ఎడ్యుకేషన్, వ్యా పారం వంటి విషయాలలో గతంలో ప్రజలు ముందుకు రాలేకపోయారు.  నేడు ఈ పథకం గ్రామాలకు చాలా ఉపయోగకరంగా వుంటుంది.   అయితే ఈ వర్క్స్ సంబంధించిన విషయాలలో కొనిన ఇబ్బందులున్నాయి.  ఈ పనులను కాంట్రాక్టర్లకు అప్పజెప్పిన తర్వాత సగంలో పనిని వదలేసి వెళుతున్నారు, పట్టించుకోవడం లేదు.  వీటిని ఏవిధంగా చేపడతారో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.   ఈ పథకం క్రింద ఫేజు-1, ఫేజు-2 లలో కోటి రూపాయల చొప్పున ఇచ్చారు.  అయితే ఫేజు-3 లో మాకు కేవలం రూ. 30 లక్షలు ఇవ్వడం బాధాకరంగా వుంది.   ఈ పథకం వల్ల చిన్న చిన్న గ్రామాలలో వర్క్స్ టేకప్ చేయడానికి అవకాశం వుంది.   రూ. 30 లక్షలు నా నియోజకర్గానికి చాలా తక్కువని మంత్రిగారికి తెలియజేస్తున్నాను.  మేము ఒక ప్లాను ప్రకారం  నాలుగైదు గ్రామాలను పెట్టుకుంటున్నాం, అయితే ఒక గ్రామానికి మాత్రమే ఇచ్చారు, మరో మూడు గ్రామాలకు ఇబ్బందికరంగా వుంది, ఆ విషయాన్ని గుర్తించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఐదు సంవత్సరాలు మెయిన్‌టెనెన్స్ చేయడం వల్ల స్టాండర్డ్ చాలా బాగా వున్నాయి.  ఈరోజు అధికారులు  ఒక చోట చేపట్టే పనిని అక్కడ చేయకుండా ఇంకొక చోటికి తరలిస్తున్నారు.  ఆవిధంగా చేసిన అధికారుల మీద చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. చెప్పిన ప్రదేశంలో రోడ్లు వేయవలసిన బాధ్యత అధికారుల మీద వుంది.  చెప్పిన చోట వేయకుండా వేరే చోటికి పనులను ఎందుకు తరలిస్తున్నారో వివరణ ఇవ్వాల్సిన బాధ్యత అధికారుల మీద వుంది.    స్టాండర్డ్‌ను ముందుకు తీసుకెళ్లడానికి  జాగ్రత్తలు తీసుకోవాలి.  అటల్ బిహారీ వాజ్‌పేయిగారు గొప్ప దేశ నాయకుడు.  వారి పుట్టిన రోజున  ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారు.  2007 నాటికి దేశంలో వున్న పేదరికాన్ని, గ్రామీణ ప్రాంతంలో వుండే  వెనుకబాటు తనాన్ని పోగొట్టడానికి ప్రవేశపెట్టిన ఈ పథకానికి నా సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ,  చిన్న చిన్న మార్పులు చేయవలసిన అవసరం వుందని మంత్రిగార్కి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః  అధ్యక్షా,  ప్రైమ్ మినిస్టర్  గ్రామీణ సడక్ యోజన పథకానికి సంబంధించి మంత్రిగారిని ఒక విషయాన్ని అడగదలుచుకున్నాను.   శాంక్షన్స్  తీసుకునేటపుడు జనాభాకు సంబంధించి  కొన్ని ప్రాతిపదికలను, ప్రత్యేకమైన విషయాలను పరిగణలోకి  తీసుకోవాలని చెప్పారు.  కాని మిత్రులు రఘువీరారెడ్డిగారు చెప్పినట్లు  వాటంతట అవే వస్తున్నాయి. ఎంపి, ఎంఎల్‌ఏ లు సజెస్ట్ చేసినవి తీసుకోవడంలో  తప్పు లేదు.   ఎవరికి వారు వేరువేరుగా చేపట్టడం వల్లే నష్టం వస్తోంది. డిడిఆర్‌సి లో  ఎంపి లు, ఎంఎల్‌ఏ లుంటారు.  ప్రయారిటీకి సంబంధించి అందరూ కలెక్టివ్‌గా నిర్ణయం  తీసుకున్న వాటిని టేకప్ చేయాలి.  అలా గాకుండా  కార్యకర్తల ప్రయోజనం కోసమో, మరొకరి ప్రయోజనకోసమో చేస్తే నష్టం జరుగుతుందే తప్ప లాభం జరగదు.   ఏవైనా విషయాలుంటే ఎంపి గారికి  తెలియజేసి మంజూరు తీసుకోవడం,  రోడ్లను ఐడెంటిఫై చేసి వర్క్స్ టేకప్ చేయవలసిన అవసరం వుంది.  ఈ వర్క్స్ గత రెండు, మూడు సంవత్సరాల నుంచి నడుస్తున్నాయి.  దీంట్లో కొన్ని నాసిరకమైన పనులు వున్నాయి.  ఇదేమైనా మంత్రిగారి దృష్టికి వచ్చిందా?  దీనికి ఒక స్పెషల్ ప్యాకేజీ పెట్టి  మాస్టర్ కాంట్రాక్టర్స్‌కు ఇచ్చారు, చిన్నచిన్న వారు ఎవ్వరూ లేరు.  అయితే  వీళ్లేమో సబ్ కాంట్రాక్టర్స్‌కు ఇచ్చారు.  వారు తమ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు.  ఎవరికి వారు రాబట్టుకునే కార్యక్రమాలు చేస్తుండడం వల్ల  సబ్‌స్టాండర్డ్ పనులు జరుగుతున్నాయి.  సరైన పద్ధతుల్లో జరగడం లేదు. అది మీ దృష్టికి వచ్చిందా? వస్తే ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పాలని, భవిష్యత్తులో  మీరు తయారు చేసిన  లిస్ట్‌లో  మార్పులు లేకుండా ఏమి ప్రయత్నాలు చేస్తున్నారో చెప్పాలని  మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, ఇంత తొందరగా గ్రామీణ ప్రాంతాలలో ఈ బిటి రోడ్లు వస్తాయని ఎవ్వరూ కూడా ఊహించని పరిస్థితుల్లో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామీణ ప్రాంతాలలో బిటి రోడ్లు వస్తున్నాయి. మీద్వారా నేను గౌరవ మంత్రిగారిని మూడు క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. ఒకటి – టైమ్‌బౌండ్ లోపల రోడ్లను పూర్తి చేయాలని చెప్పి తక్కువ సమయం పెట్టడం వల్ల రోడ్లు సరిగా వుండడం లేదు. పూర్తిగా మట్టి రోడ్ల మీద మనం బిటి రోడ్లను వేస్తున్నాం, రెండు లేయర్స్ మెటల్ వేసిన తర్వాత, కొంత గ్యాప్ ఇచ్చి బిటి వేయకుండా వెంటనే వేయడం వల్ల రోడ్లు సింక్ అయి చెడిపోతున్నాయి. ఇప్పటికే మొదటి ఫేజు పూర్తి అయింది. రెండవ ఫేజులో కూడా అదే పద్ధతిని అవలంబిస్తున్నారు. రెండు లేయర్స్ మెటల్ వేసిన తర్వాత బిటి వేయడానికి కొంత వ్యవధి లేకపోతే రోడ్డు సింక్ అయి పాడవుతుంది. కాబట్టి కొంత టైమ్ ఎక్స్‌టెన్షన్ చేయవలసిన అవసరం వుంది. దీన్ని తప్పని సరిగా పరిగణలోకి తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

రెండవదేమంటే, ఐదు కిలోమీటర్ల రోడ్డుంటే పిఎంజిఎస్‌వై క్రింద రెండు కిలోమీటర్లు మాత్రమే బిటి వేస్తున్నాం . మిగతా మూడు కిలోమీటర్ల రోడ్డు నడవలేని పరిస్థితి వుంది. మొత్తం ఐదు కిలోమీటర్లు కూడా బిటి వేస్తే ఆ రోడ్డు ఉపయోగం లోకి రావడానికి అవకాశం వుంది. దీన్ని కూడా మంత్రిగారు పరిగణలోకి తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఇక మూడవది, ఈరోజు ప్యాకేజీ సిస్టం పెట్టారు. మూడు, నాలుగు నియోజకవర్గాలకు కలిపి ఒక ప్యాకేజీ పెట్టడం వల్ల కాంట్రాక్టర్ త్వరితగతిన పనులను పూర్తి చేయడానికి అవకాశాలు లేవు కాబట్టి ఏ నియోజకవర్గానికి ఆ నియోజకవర్గం ప్యాకేజీ ఇస్తే ఇంకా త్వరగా పనులు జరగడానికి అవకాశం వుంది. అదేవిధంగా ఈరోజు చాలా తక్కువ నిధులు వస్తున్నాయి. కేంద్రంలో గ్రామీణాభివృద్ధి శాఖకు సహాయ మంత్రిగా మన రాష్ట్రానికి చెందిన కృష్ణంరాజుగారున్నారు కాబట్టి దీనికి ఎక్కువ ప్రయారిటీ ఇచ్చేలా చూడాలి. ప్రజలందరూ కూడా మా గ్రామాలకు బిటి రోడ్లు వస్తున్నాయని ఎప్పుడు లేనంత సంతోషంగా వున్నారు ఇప్పుడు. కాబట్టి ఎక్కువ ఎఫర్ట్స్ పెట్టి ఎక్కువ నిధులు తెచ్చి బిటి రోడ్లు వేస్తే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి: అధ్యక్షా,గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో అన్ని గ్రామాలకు పిఎంజిఎస్‌వై స్కీము క్రింద బిటి రోడ్ల వేయడం జరుగుతుందని చెప్పారు, చాలా సంతోషం, అందుకు మా హర్షాన్ని కూడా వ్యక్తం చేస్తున్నాం . అయితే అదే సందర్భంలో గతంలో అమలులో వున్న పథకాలను నిలిపివేయడమన్నది మాత్రం సమంజసం కాదు. ఎందుకంటే గతంలో Rural Landless Employment Guarantee Programme, MNP, Jawahar Rojgar Yojana, Nehru Rojgar Yojana, Employment Assurance Scheme తదితర పథకాలు, కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాలకు కావలసిన కనీస సౌకర్యాలు కల్పించడానికి కేంద్రం నుంచి గ్రాంట్స్ విడుదల చేయడం జరిగింది. అయితే ఈరోజు ఆ కార్యక్రమాలన్నీ నిలిపివేసి పేర్లను మార్చడం జరిగింది. ఒకవేళ పేర్లను మార్చడం జరగలేదంటే మరి ఈ కార్యక్రమాలు ఏమయ్యాయి? Rural Landless Employment Guarantee Programme, MNP, Jawahar Rojgar Yojana, Nehru Rojgar Yojana, Employment Assurance Scheme ఇవన్నీ అమలు జరుగుతున్నాయా? స్వర్ణ జయంతి రోజ్‌గార్ యోజన పేరు మార్చడం జరిగింది. మనం కూడా తక్కువ తినలేదన్నట్లుగా, రాష్ట్రంలో గతంలో Rural Road Maintenance grant గా వున్న దాన్ని కోర్ నెట్‌వర్క్ క్రింద మార్చారు. ఆవిధంగా మార్చి ఆర్‌ఆర్‌ఎం క్రింద చెల్లించవలసిన బిల్లులను మరచిపోయారు. కరీంనగర్ జిల్లా, జగిత్యాల సబ్‌డివిజను కు సంబంధించి ఆర్‌ఆర్‌ఎం క్రింద ఇఎండి గాని, లెస్ పర్సేంటేజ్‌కు పోయినపుడు కాంట్రాక్టర్ డిపాజిట్ చేసిన డబ్బు గాని మొత్తం రూ. 1,70,13,743 లు ప్రభుత్వం చెల్లించవలసి వుంది.

మ. 1.20

దయచేసి పేరు మారిస్తే మార్చారు, చెల్లించవలసిన బకాయిలు మరచిపోవటం సమంజసం కాదు. ఒక్క జగిత్యాల సబ్‌డివిజన్ పరిధిలోనే కాదు రాష్ట్రమంతా ఇదే పరిస్థితి ఉంది. బకాయిలు చెల్లించేందుకు తగు చర్యలు చేపట్టాలి. రఘువీరారెడ్డిగారు చెప్పినట్లు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనక్రింద అసలు మీరు అవలంభిస్తున్న పద్ధతి ఏమిటి? ముందుగా తయారుచేసిన ప్రయారిటీ ప్రాజెక్ట్‌లు కాదని మంత్రిగారి పేషీలోనో, ఎమ్.పి.గారివద్దనో కూర్చుని వారు ఏది వ్రాసి ఇస్తే అది చేస్తామనటం సరికాదు. ఇది ప్రజల సొమ్ము , ప్రజలు ఏ కోసం వెచ్చించవలసిన డబ్బు. ప్రధానమంత్రిగారి ఖాతానుండిగాని, మీ ముఖ్యమంత్రిగారి ఖాతానుండిగాని రావటంలేదు. ఒక పద్ధతి ప్రకారం కార్యక్రమాలు చేపట్టండి. నాబార్డ్ కార్యక్రమం ఉంది. నాబార్డ్ కార్యక్రమాలు జిల్లాలలో, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ రోడ్డు సౌకర్యం అవసరం అనుకుంటే, ఎక్కడ రోడ్డు అభివృద్ధి చేయాలనుకుంటే అక్కడ చేపట్టండి. నాబార్డ్ కార్యక్రమాలు కూడా ముఖ్యమంత్రిగారు మంజూరుచేయటం ఏమిటండీ? తెలుగుదేశం కార్యకర్తలు ప్రతిపాదిస్తే మేము చేస్తాము, స్థానిక ప్రజాప్రతినిధులైన ఎమ్.ఎల్.ఎ.లకుగాని, ఎమ్.పి.పి.లకుగాని, జడ్.పి.పి.లకుగాని సంబంధం లేదంటే ఎట్లా? గౌరవ ముఖ్యమంత్రిగారిని బిల్లు చెల్లింపులగురించి, నిలిపివేయబడిన కార్యక్రమాలగురించి అడుగుతున్నాము. మీరు రోడ్ల నిర్మాణానికి అవలంభించబోయే పద్ధతులు ఖచ్చితంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. కిష్టారెడ్డి(నారాయణఖేడ్): ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన మంచి ఉద్దేశ్యంతో ప్రారంభించారు. 500 జనాభా ఉన్నటువంటి గ్రామాలకు బి.టి. రోడ్లు వేయాలనే మంచి ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం పెట్టారు. ఉద్దేశ్యం మంచిదే అయినా ఆ పథకం ఉద్దేశ్యం రాష్ట్రానికి వచ్చేసరికి నీరుకారిపోతున్నది. 2001 నుండి 2007 వరకు ఈ కార్యక్రమం తీసుకుంటున్నారు. మనం ఇప్పుడు 2003లో ఉన్నాము. గత మూడు సంవత్సరాలుగా ఈ ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనక్రింద రోడ్ల నిర్మాణం తీసుకోవలసి ఉండగా మొదటి సంవత్సరంలో ప్రతి కాన్‌స్టిట్యుయెన్సీకి కోటి రూపాయలు ఇవ్వటం జరిగింది. రెండవ సంవత్సరంలో రూ.1.50 కోట్లు ఇవ్వటం జరిగింది. కాని ఈ సంవత్సరం ఎంతవరకు వచ్చిందో మంత్రిగారికి గుర్తు ఉండే ఉంటుంది. మా మెదక్ జిల్లాలోని ఒక్కొక్క నియోజకవర్గానికి ఎంతెంత వచ్చిందో మంత్రిగారికి గుర్తు ఉండే ఉంటుంది. సంగారెడ్డికి వచ్చినప్పుడు వారి దృష్టికి తీసుకురావటం జరిగింది. ఈసారి రూ.70 లక్షలకే ప్రతిపాదనలను కుదించారు. ఏదైనా గైడ్‌లైన్స్ ప్రకారం జరిగితే బాగుంటుంది. ఆవిధంగాకాకుండా, ఇచ్చిన ప్రతిపాదనలను రాత్రికి రాత్రే మార్చి వాటిని నిర్వీర్యం చేయటం జరుగుతోంది. ''స్వజలధార'' విషయంలో కూడా అదేవిధంగా జరుగుతోంది. ఇద్దరు మంత్రులు వారి ప్రాంతానికే చేసుకున్నారు. తమరిద్వారా మంత్రిగారికి చెప్పేదేమంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారి గైడ్‌లైన్స్ పాటించాలి. ఆ గైడ్‌లైన్స్ ప్రకారమే చేయాలి. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ఉద్దేశ్యం మంచిదే. దానిని గైడ్‌లైన్స్ ప్రకారం ఇంప్లిమెంట్ చేయాలి. మెదక్ జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతం. అక్కడ కమ్యూనికేషన్ తక్కువగా ఉన్నది. కనుక అక్కడ ఎక్కువ డబ్బు కేటాయించి అభివృద్ధిచేయాలి. గైడ్‌లైన్స్ ప్రకారమే చేయాలి.

శ్రీ వై.జి. శివరామరెడ్డి(ఉరవకొండ): అధ్యక్షా, మంత్రివర్యులు దీనిని బాగా కాన్‌సన్‌ట్రేట్ చేసి వినాలి. మా ఉరవకొండ నియోజకవర్గంలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ఫస్ట్ ఫేజ్‌లో టెండర్స్ వేరే వారికి వస్తే అధికారుల అవినీతి, అన్‌నెస్సరీ డిలే చేసి క్వాలిఫై కానివారికి నామినేషన్‌పై ఇవ్వటం జరిగింది. వారు అక్కడ వర్క్స్ కూడా సరిగా చేయకపోయినప్పటికీ అధికారులు పట్టించుకోవటంలేదు, వారిపై చర్య తీసుకోవటంలేదు. దయచేసి దీనిని మంత్రివర్యులు నోట్ చేసుకోవాలి. మంత్రిగారు అసలు పట్టించుకోవటంలేదు.

డా. ఎన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ ఒక పద్ధతి ప్రకారం జరగటంలేదని చెప్పారు. మండల పరిషత్, జిల్లాపరిషత్‌ల రిజల్యూషన్స్ ప్రకారం జరగలేదని చెప్పారు. ఇది వాస్తవం కాదు. ఫస్ట్ ఫేజ్‌లో ఎమ్.పి.పి.లు రిజల్యూషన్స్ చేయటం జరిగింది. సెకండ్ ఫేజ్‌లో జడ్.పి.పి.ల రిజల్యూషన్స్ తీసుకోవటం జరిగింది. 2007 వరకు మనం రిజల్యూషన్స్

తీసుకోవటం జరిగింది. హైదరాబాద్‌కు వచ్చిన తరువాత తారుమారవుతున్నాయని వారు చెప్పారు. ఎప్పుడూ కూడా అట్లా కాదు. గౌరవ శాసనసభ, పార్లమెంట్ సభ్యులు, మంత్రులు అందరి సహకారం తీసుకుని ప్రాధాన్యతనుబట్టి ఇక్కడ సెలెక్ట్ చేసి కేంద్రప్రభుత్వానికి పంపించటం జరిగింది. మీటింగ్స్ జరగలేదని చెప్పారు. సంబంధిత అధికారులు వచ్చి సంబంధిత శాసనసభ్యులనుగాని, పార్లమెంట్ సభ్యులనుగాని కలసి వారిద్వారా ప్రపోజల్స్ తీసుకోవటం జరిగింది. 4 కిలోమీటర్స్ ఉండగా 2 కిలోమీటర్స్ వరకే వేశారని చెబుతున్నారు. అటువంటివి ఏమైనా ఉంటే వాటిని ఆర్.ఆర్.ఎమ్. నిధులద్వారాగాని, మరేరకంగానైనా నిధులు సమకూర్చి వాటిని పూర్తిచేస్తాము. మెయింటెనెన్స్ కొరకు గతంలో స్పెషల్ ఆర్.ఆర్.ఎమ్. ఉండేది. రాష్ట్రంలో అటువంటివి కొన్ని మా దృష్టిలో ఉన్నాయి. వాటికి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఇచ్చి పూర్తిచేస్తాము. కొన్ని నియోజకవర్గాలలో గ్రామాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. 200, 300 పాప్యులేషన్‌తో హేబిటేషన్స్ ఉన్నాయి, వాటన్నింటికీ ఒకటే లెంగ్త్ వస్తుందని చెబుతున్నారు. ఆ రోడ్లను కూడా పరిగణనలోకి తీసుకుంటాము.

అరుణగారు మాట్లాడుతూ ఇది అటల్ బిహారీ వాజ్‌పేయిగారు ప్రవేశపెట్టి మంచి స్కీమ్‌లలో ఒకటని అన్నారు. దేశవ్యాప్తంగా అందరూ కూడా ఒప్పుకున్న స్కీమ్ ఇది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా బి.టి. రోడ్లు వస్తే అందరు ప్రజలు హర్షిస్తారు. రోడ్స్ కనెక్టివిటీ మీదే సివిలైజేషన్ ఆధారపడి ఉంటుంది. వీటిద్వారా గ్రామీణప్రాంత ప్రజలు ఎంతో లబ్దిపొందుతున్నారు. నరసింహయ్యగారు మాట్లాడుతూ శాంక్షన్స్‌లో మార్గదర్శక సూత్రాలగురించి చెప్పారు. ప్రయారిటీస్ ఐడెంటిఫై చేయటంలోగాని, మరిదేంట్లోనైనాగాని ఖచ్చితంగా మార్గదర్శక సూత్రాలు పాటిస్తున్నాము. నాశిరకం పనులగురించి చెప్పారు. రాష్ట్రంలో 386 పనులపై క్వాలిటి కంట్రోల్ చెక్ చేయటం జరిగింది. వేరే రాష్ట్రం వారు వచ్చి మన రాష్ట్రంలో ఇన్‌స్పెక్షన్ చేస్తారు. ఆ ఇన్‌స్పెక్షన్స్‌లో 6 రోడ్లు పూర్ క్వాలిటి, 51 రోడ్లు యావరేజ్ క్వాలిటి, 72 రోడ్లు గుడ్ అండ్ శాటిస్‌ఫాక్టరీ, 205 రోడ్లు గుడ్, 3 రోడ్లు వెరీగుడ్ అని గుర్తించటం జరిగింది. ఇంకా కొన్ని ఎక్కువ చేయటానికి ప్రయత్నిస్తున్నాము. శాటిస్‌ఫాక్టరీ కూడా గుడ్ క్రిందకు రావాలి. అందరూ సహకరించాలి. మాస్టర్ కాంట్రాక్టర్స్ ఎవరైనా తప్పుచేస్తే వారెవ్వరినీ వదిలిపెట్టము. అచ్చంనాయుడుగారు మాట్లాడుతూ టైమ్ చాలా తక్కువ ఉందని చెప్పారు. కేంద్రప్రభుత్వం నిర్ణయించిన టైమ్ ప్రకారం చేస్తున్నాము. అయిదు సంవత్సరాలు మెయింటైన్ చేయాలి కాబట్టి రోడ్డు స్ట్రాంగ్‌గా ఉండాలి. దానిని దృష్టిలో పెట్టుకుని క్వాలిటి పెంచటానికి ప్రయత్నిస్తున్నాము. గతంలో ఉన్న స్కీమ్స్ మారుస్తున్నామని జీవన్‌రెడ్డిగారు చెప్పారు. ఇది వాస్తవం కాదు. ఆర్.ఎల్.ఇ.జి.పి., ఇ.ఎ.ఎస్.లు అన్నీ పేరు మార్చి ఎస్.జె.ఆర్.వై. క్రింద తీసుకోవటం జరిగింది. హైస్పీడ్ డీజిల్ మీద సెస్‌లో 50% ఈ ప్రోగ్రామ్ కోసం వినియోగించుకోవటం జరుగుతోంది. ఇది కేంద్రప్రభుత్వం గ్రామీణప్రాంతాలకు ఇచ్చే వరం. సమయం లేనందువల్ల అన్ని విషయాలు చెప్పలేకపోతున్నాను. ఎక్కడైనా సరే ఆర్.ఆర్.ఎమ్. డ్యూస్ ఉంటే వాటన్నింటినీ చెల్లించటానికి ప్రయత్నం చేస్తాము.
మ 1.30

## 2003 – 2003వ సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం. | **XXIV (24)** – | అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం |
| అభ్యర్థన నెం. | **XXI (21)** – | సాంఘిక సంక్షేమం |
| అభ్యర్థన నెం. | **XVIII (18)** – | గృహ నిర్మాణం |
| అభ్యర్థన నెం. | **XXII(22)** – | గిరిజన సంక్షేమం |
| అభ్యర్థన నెం. | **XXIII(23)** – | వెనుక బడిన తరగతుల సంక్షేమం |
| అభ్యర్థన నెం. | **XXV(25)** – | మహిళ, శిశు, వికలాంగుల సంక్షేమం |
| అభ్యర్థన నెం. | **V(5)** – | రెవిన్యూ, రిజిస్ట్రేషను మరియు సహాయం |
| అభ్యర్థన నెం. | **X(10)** – | హోం శాఖ నిర్వహణ |

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. | **VI(6)** | – | ఆబ్కారీ శాఖ నిర్వహణ |
| అభ్యర్థన నెం. | **VII(7)** | – | వాణిజ్య పన్నుల శాఖ నిర్వహణ |
| అభ్యర్థన నెం. | **VIII(8)** | – | రవాణా శాఖ నిర్వహణ |
| అభ్యర్థన నెం. | **XXXI(31)** | – | పంచాయితీరాజ్ |
| అభ్యర్థన నెం. | **XXXII(32)** | – | గ్రామీణాభివృద్ధి |
| అభ్యర్థన నెం. | **XVII(17)** | – | పురపాలన, పట్టణాభివృద్ధి |
| అభ్యర్థన నెం. | **XIII(13)** | – | ఉన్నత విద్య |
| అభ్యర్థన నెం. | **XVI(16)** | – | వైద్య, ఆరోగ్యములు |
| అభ్యర్థన నెం. | **XII(12)** | – | పాఠశాల విద్య |
| అభ్యర్థన నెం. | **XIV(14)** | – | సాంకేతిక విద్య |
| అభ్యర్థన నెం. | **XV(15)** | – | క్రీడలు, యువజన సేవలు |
| అభ్యర్థన నెం. | **XXXIX(39)** | – | ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు |
| అభ్యర్థన నెం. | **XXIX(29)** | – | అడవులు, శాస్త్ర, ంసాంకేతిక విజ్ఞానములు, పర్యావరణం |
| అభ్యర్థన నెం. | **XXVI(26)** | – | మత సంబంధ దేవాదాయముల నిర్వహణ |
| అభ్యర్థన నెం. | **XXXVII(37)** | – | పర్యాటన, కళా సంస్కృతులు |
| అభ్యర్థన నెం. | **XXXVI(36)** | – | పరిశ్రమలు, వాణిజ్యం |
| అభ్యర్థన నెం. | **XL(40)** | – | ప్రభుత్వ రంగ సంస్థలు |
| అభ్యర్థన నెం. | **XX(20)** | – | కార్మిక, ఉపాధి కల్పన |
| అభ్యర్థన నెం. | **II(2)** | – | గవర్నరు మరియు మంత్రి మండలి |
| అభ్యర్థన నెం. | **IV(4)** | – | సాధారణ పరిపాలన, ఎన్నికలు |
| అభ్యర్థన నెం. | **XIX(19)** | – | సమాచార, పౌర సంబంధాలు |
| అభ్యర్థన నెం. | **III(3)** | – | న్యాయ పాలన |
| అభ్యర్థన నెం. | **I (1)** | – | శాసన మండలి |
| అభ్యర్థన నెం. | **IX(9)** | – | విత్త పాలన, ప్రణాళిక, సర్వేలు, గణాంకములు |

MADAM SPEAKER: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 38 Crores 72 Lakhs 67 Thousands under Demand No. XXIV (24) - Minority Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 807 Crores 84 Lakhs 58 Thousands under Demand No. XXI (21) - Social Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 535 Crores 7 Lakhs

56 Thousands under Demand No. XVIII (18) - Housing."

"That the Government be granted a sum not exceeding Rs. 433 Crores 50 Lakhs 32 Thousands under Demand o. XII (22) - Tribal Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 258 Crores 18 Lakhs 58 Thousands under Demand No. XXIII (23) - Backwards Classes Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 560 Crores 35 Lakhs 55 Thousands under Demand No.XXV (25) - Women, Child and Disabled Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 581 Crores 78 Lakhs 58 Thousands under Demand No. V (5) - Revenue, Registration and Relief."

"That the Government be granted a sum not exceeding Rs. 1339 Crores 50 Lakhs 66 Thousands under Demand No. X (10) - Home Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 123 Crores 67 Lakhs 81 Thousands under Demand No. VI (6) - Excise Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 198 Crores 60 Lakhs 52 Thousands under Demand No. VII (7) - Commercial Taxes Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 59 Crores 60 Lakhs 55 Thousands under Demand No. VIII (8) - Transport Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 2352 Crores 53 Lakhs 75 Thousands under Demand No. XXXI (31) - Panchayat Raj.

"That the Government be granted a sum not exceeding Rs. 775 Crores 61 Lakhs 47 Thousands under Demand No. XXXII (32) - Rural Development."

"That the Government be granted a sum not exceeding Rs. 937 Crores 53 Lakhs 76 Thousands under Demand No. XVII (17) - Municipal Administration and Urban Development."

"That the Government be granted a sum not exceeding Rs. 914 Crores 97 Lakhs 12 Thousands under Demand No. XIII (13) - Higher Education."

"That the Government be granted a sum not exceeding Rs. 1688 Crores 62 Lakhs 56 Thousands under Demand No.XVI (16) - Medical and Heatlh."

"That the Government be granted a sum not exceeding Rs. 3991 Crores 30 Lakhs 90 Thousands under Demand No. XII (12) - School Education."

"That the Government be granted a sum not exceeding Rs. 93 Crores 98 Lakhs 47 Thousands under Demand No.XIV (14) - Technical Education."

"That the Government be granted a sum not exceeding Rs. 151 Crores 49 Lakhs 7 Thousands under Demand No.XV (15) - Sports and Youth Services."

"That the Government be granted a sum not exceeding Rs. 136 Crores 13 Lakhs 79 Thousands under Demand No.XXXIX (39) - Information Technology and Communications."

"That the Government be granted a sum not exceeding Rs. 355 Crores 27 Lakhs

33 Thousands under Demand No. XXIX (29) - Forest, Science, Technology and Environment."

"That the Government be granted a sum not exceeding Rs. 16 Crores 16 Lakhs 20 Thousands under Demand No. XXVI (26) - Administration of Religious Endowments."

"That the Government be granted a sum not exceeding Rs. 59 Crores 89 Lakhs 3 Thousands under Demand No. XXXVII (37) - Tourism, Art and Culture."

"That the Government be granted a sum not exceeding Rs. 323 Crores 74 Lakhs 38 Thousands under Demand No.XXXVI (36) - Industries and Commerce."

"That the Government be granted a sum not exceeding Rs. 92 Crores 67 Lakhs 89 Thousands under Demand No. XL (40) - Public Enterprises."

"That the Government be granted a sum not exceeding Rs. 77 Crores 26 Lakhs 63 Thousands under Demand No. XX (20) - Labour and Employment."

"That the Government be granted a sum not exceeding Rs. 9 Crores 46 Lakhs 3 Thousands under Demand No. II (2) - Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs. 153 Crores 12 Lakhs 27 Thousands under Demand No. IV (4) - General Administration and Elections."

"That the Government be granted a sum not exceeding Rs. 45 Crores 72 Lakhs 25 Thousands under Demand No. XIX (19) - Information and Public Relations."

"That the Government be granted a sum not exceeding Rs. 194 Crores 70 Lakhs 6 Thousands under Demand No. III (3) - Administration of Justice."

"That the Government be granted a sum not exceeding Rs. 30 Crores 79 Lakhs 73 Thousands under Demand No. I (1) - State Legislature."

"That the Government be granted a sum not exceeding Rs. 3836 Crores 43 Lakhs 11 Thousands under Demand No. IX (9) - Fiscal Administration, Planning, Surveys and Statistics."

(Pause)

The motion was adopted and the Demands were granted.

## సభా కార్యక్రమము

(కాంగ్రెస్ సభ్యులు శ్రీ పి. గోవర్ధన రెడ్డి, డా. జి. చిన్నారెడ్డి, శ్రీ ఎం . మారెప్ప, డా.పి. శంకర్ రావు, శ్రీ డి.యస్. రెడ్యా నాయక్ మొదలైన వారు పోడియం వద్దకు వచ్చి రూల్ 74 క్రింద అనుమతించిన అంశాలపై చర్చను చేపట్టాలని నినాదాలు చేయసాగారు)

మేడమ్ స్పీకర్ ః దేనికి అన్యాయం . చెప్పండి. మీరు కోఆపరేట్ చేస్తే అయిపోతుంది. సప్లిమెంటరీస్ ఎందుకు అన్ని అడిగారు. ఒక్కొక్క 304 మీద అన్నన్ని సప్లమెంటరీస్ అడిగితే ఎలా? మీచేతుల్లో లేకుండా ఎవరి చేతుల్లో వుంటుంది? మీరు కోఆపరేట్ చెయ్యరు. అన్నీ కావాలి. అన్నీ జరగాలంటే ఎట్లా అవుతుంది? First you resume your seats.

( ఇంటరప్షన్స్)

ఇప్పటినుండి నేను పర్మిషన్ యిచ్చే క్వొశ్చన్ లేదు. 304 ఎందుకు తీసుకోలేదు? తీసుకుంటే వచ్చేది కదా. అవును, పోస్ట్ చెయ్యడం, అడ్మిట్ చెయ్యడం నా రెస్పాన్సిబిలిటీ. కోఆపరేట్ చెయ్యడం మీ బాధ్యత.

(ఇంటరప్షన్స్)

మీరు ఎందుకు కోఆపరేట్ చెయ్యడం లేదు? 304 రెండింటి పైన మీరు అంత టైం తీసుకుంటే ఎట్లా అవుతుంది? అంతా మీకు నచ్చేటట్లుగా జరుగుతుందా? First you resume your seats. కూర్చోండి. అసలు ముందు మీరు కూర్చుంటే కదా, నేను ఏమైనా మాట్లాడేది. Do not you want to back to your seats? Then, do as you like. If you back to your seats I will say. Resume your seats.

(At this juncture the Hon'ble Members of Congress-I resumed their seats.)

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన పెండింగ్ ప్రాజక్టులకు సంబంధించిన కాలింగ్ అటెన్షన్ తప్పకుండా తీసుకోవలసిన అవసరం వుంది. కారణం ఏమిటంటే, గౌరవ శాసనసభ్యులు 420 కిలోమీటర్ల పాదయాత్రలు చేశారు. అక్కడ చాలా యిబ్బందికరమైన పరిస్థితులు వున్నాయి. ఈ విషయములు అందరికీ తెలుసు. మీరు కూడా ఒప్పుకోవలసిందే . ఇప్పుడు 1.30కి హౌస్ అయిపోవాలని ఎక్కడా చట్టం లేదు. ఇంకొక గంట ఎక్సటెండ్ చేయండి. తప్పకుండా ఈ కార్యక్రమాన్ని పూర్తిచేయండి. ఇది ప్రత్యేకమైన పద్ధతులలో మీరు ఒప్పుకోవలసిన అవసరం వుంది.

MADAM SPEAKER: Every time you are telling the same thing. అరగంటలో ఫినిష్ చేస్తామని అంటున్నారు. మీరు ఒక్కరే గంటసేపు మాట్లాడుతున్నారు. మొన్నకూడా ఇదే జరిగింది. ఆ రోజు అయిపోయి వుంటే పూర్తి చేసే వాళ్లము. అక్కడ లోపల నాకు ఏమి చెప్పారు. 10 మినిట్స్‌లో ఫినిష్ చేస్తాం అని అంటారు. That is the problem with you. All Floor Leaders were there in my chambers. మీరు ఏమి చెప్పారు. 10 మినిట్స్‌లో ఫినిష్ చేస్తామని, for 35 minutes you spoke. It is not correct. Now, the Minister for Finance to move motion for passing of Supplementary Estimates.

మ. 1.40

(కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం)

## 2002 – 2003 సం.నకు వ్యయపు అనుబంధ అంచనాలు

SRI Y. RAMAKRISHNUDU: Madam, I beg to move:

> "That the Government be granted a sum not exceeding Rs. 2124 Crores 50 Lakhs 90 Thousands for further expenditure in the year 2002-2003 as per the Heads of Demands shown in the Notice dated 26th March, 2003."

MADAM SPEAKER: Minister for Finance to explain.

(Interruptions)

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, మనకు ఒక సిస్టమ్ ఉంది. రేపు బడ్జెట్ పాస్ అవ్వాలి, ఇవాళ కూడా సప్లిమెంటరీ గ్రాంట్స్ ఇప్పుడు పాస్ అవ్వాలి. ఇది పాస్ అయిన తరువాత రేపు అప్రాప్రియేషన్ బిల్ పాస్ అవ్వాలి. ఇవన్నీ గౌరవసభ్యులకు తెలుసు. ఇవన్నీ తెలిసి కూడా వారు ఈ విధంగా చేయడం ఏమి బాగాలేదు. ఇప్పుడు కనీసం కాన్స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్స్ కూడా మనం ఫుల్ఫిల్ చేసుకోలేని పరిస్థితులలో మన హౌజ్ ఉంది. మాకు ఇప్పుడే రూల్ 74 కావాలని అనడం ఎంత మాత్రం సబబు కాదు. ఫస్ట్ మనకు కాన్స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్స్ ఏవైతే ఉన్నాయో, అవి చేయమనండి తరువాత మిగతావి ఆలోచించవచ్చు.

(కాంగ్రెస్ సభ్యులు రూల్ 74ను తీసుకోవాలని పర్మిషన్ కావాలని స్పీకరు గారిని కోరారు)

మేడమ్ స్పీకర్: మీకు పర్మిషన్ ఇచ్చినది దాని కోసమే, I have given permission for that sake only.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, అదే విధంగా మనకు బిల్ కూడా ఉంది. ఈ బిల్లును గౌరవ రాష్ట్రపతి గారు ఆయన సలహాలతో రిటన్ చేయడం జరిగింది. అది కూడా మీరు పర్మిషన్ ఇస్తే, that also మూవ్ చేస్తాను. సప్లిమెంటరీస్ కూడా మనం కంప్లీట్ చేయాలి.

MADAM SPEAKER: The question is:

> "That the Government be granted a sum not exceeding Rs. 2124 Crores 50 Lakhs 90 Thousands for further expenditure in the year 2002-2003 as per the Heads of Demands shown in the Notice dated 26th March, 2003."

(Pause)

The motion was adopted and the Supplementary Estimates were granted.

## ప్రభుత్వ బిల్లు

## 2001, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంస్థల డిపాజిటర్ల రక్షణ (సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు నెం.24/2001)

(శాసనసభ ఆమోదించిన రూపంలో)

SRI Y. RAMAKRISHNUDU: Madam, I beg to move:

> "That the Andhra Pradesh Protection of Depositors of Financial Establishments (Amendment) Bill, 2001 be taken into consideration."

MADAM SPEAKER: Motion moved.

(Interruptions)

శ్రీ వై. రామకృష్ణుడు: సప్లిమెంటరీస్ కూడా మనం కంప్లీట్ చేయాలి.

(బి.జె.పి పార్టీ సభ్యుడైన రామకృష్ణా రెడ్డి చే అంతరాయం)

మేడమ్ స్పీకర్: మీరు ఏమి అభ్యంతరం చెబుతారో నాకు తెలుసు. మోషన్ మూవ్డ్.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి: అధ్యక్షా, తెలుగులో మాట్లాడమనండి.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఈ తెలుగును నేను ఏమి అగౌరవపరచడం లేదు. తెలుగును గౌరవిస్తున్నాను. అయితే గ్లోబలైజేషన్ కాన్స్‌ప్ట్‌లో ఈనాడు చాలా దేశాలలో వాళ్ల స్వంత భాషను నేర్చుకున్నప్పటికీ, ఇంగ్లీషును కూడా నేర్చుకున్న పరిస్థితులు ఉన్నాయి. దీనిలో తప్పేమి లేదు. Simultaneously, it will go in Telugu. It is not a point. Please go through our Rules.

(బి.జె.పి పార్టీ సభ్యుడైన రామకృష్ణా రెడ్డి చే అంతరాయం)

MADAM SPEAKER: What happened to you?

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, వారిని రూల్స్ చూడమనండి. First let us read the rules.

(కాంగ్రెస్ సభ్యుడైన గోవర్ధన రెడ్డి చే అంతరాయం)

మేడమ్ స్పీకర్: గోవర్ధన రెడ్డి గారు మీది రావాలా వద్దా?

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యకా, Andhra Pradesh Protection of Depositors of Financial Establishments Billను పాస్ చేసుకున్నాము. ఈ బిల్లును మనం పాస్ చేసుకున్న తరువాత ప్రెసిడెంటు గారి అసెంట్‌కి వెళ్లింది. ప్రెసిడెంటు గారు వారి యొక్క సలహాలతో ఈ బిల్లును రిటర్న్ చేశారు. Individual అనే పదం person అని, అదే విధంగా group of individuals కి association అని వారు సజెస్ట్ చేసి మనకు పంపించడం జరిగింది. అందుచేత, we have to honour and respect the advice of his Excellency, the President of India. I request the House to pass it.

MADAM SPEAKER: The question is:

> "That the Andhra Pradesh Protection of Depositors of Financial Establishments (Amendment) Bill, 2001 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSE 2

SRI Y. RAMAKRISHNUDU: Madam, I beg to move:

> "That for Clause 2 (c) substitute the following:-
>
> "(c) 'Financial Establishments' means any person or group of individuals accepting deposit under any scheme or arrangement or in any other manner but does not include a corporation or a co-operative society owned or controlled by any State Government or the Central Government or a banking company as defined under clause (c) of Section 5 of the Banking Regulation Act, 1949."

Central Act 10 of 1949

MADAM SPEAKER: Motion moved. The question is:

"That for Clause 2 (c) substitute the following:-

"(c) 'Financial Establishments' means any person or group of individuals accepting deposit under any scheme or arrangement or in any other manner but does not include a corporation or a co-operative society owned or controlled by any State Government or the Central Government or a banking company as defined under clause (c) of Section 5 of the Banking Regulation Act, 1949."

Central Act 10 of 1949

(Pause)

The motion was adopted and Clause 2 was amended.

MADAM SPEAKER: The question is:

"That Clause 2, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2, as amended, was added to the Bill.

CLAUSE 1

SRI Y. RAMAKRISHNUDU: Madam, I beg to move:

"That in Clause 1 (i) for 'the Andhra Pradesh Protection of Depositors of Financial Establishments (Amendment)) Act, 2001' substitute 'the Andhra Pradesh Protection of Depositors and Financial Establishments (Amendment) Act, 2003."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That in Clause 1 (i) for 'the Andhra Pradesh Protection of Depositors of Financial Establishments (Amendment)) Act, 2001' substitute 'the Andhra Pradesh Protection of Depositors and Financial Establishments (Amendment) Act, 2003."

(Pause)

The motion was adopted and Clause 1 was amended.

MADAM SPEAKER: The question is:

"That Clause 1, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, as amended, was added to the Bill.

ENACTING FORMULA

SRI Y. RAMAKRISHNUDU: Madam, I beg to move:

"That in Enacting Formula for 'Fifty Second Year' substitute 'Fifty Fourth Year'."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That in Enacting Formula for 'Fifty Second Year' substitute 'Fifty Fourth Year'."

(Pause)

The motion was adopted and the Enacting Formula was amended.

MADAM SPEAKER: The question is:

"That Enacting Formula, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Enacting Formula, as amended, was added to the Bill.

SRI Y. RAMAKRISHNUDU: Madam, I beg to move:

"That the Andhra Pradesh Protection of Depositors of Financial Establishments (Amendment) Bill, 2001 be passed."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Protection of Depositors of Financial Establishments (Amendment) Bill, 2001 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

MADAM SPEAKER: I want to tell one thing to the Members that actually రూల్స్, 304 మరియు 74 మేటర్స్‌ను 1.30 లోపల క్లోజ్ చేసుకోవాలి, మీరు ఎప్పుడూ కూడా రెండు 304లకి క్లారిఫికేషన్‌ని ఎక్కువ టైం తీసుకొని 1.30 వరకు చేయడం జరుగుతుంది. Atleast, now రూల్ ప్రకారం ఒక స్టేట్‌మెంట్ మినిస్టరు గారు ఇచ్చిన తరువాత ఒకరిద్దరు సభ్యులు క్లారిఫికేషన్స్ అడిగిన తరువాత రూల్ 74 కి వెళ్లినట్లయితే we can finish within 20 minutes or half-an-hour and go to the next thing. Otherwise, I will adjourn the House. Minister for Legislative Affairs.

SRI Y. RAMAKRISHNUDU: Madam, since you have taken a decision I can't say anything. One thing I can say. Exactly, it should be 20 minutes. Otherwise, the Speaker may adjourn the House.

(కాంగ్రెస్ సభ్యులచే అంతరాయం)

మేడమ్ స్పీకర్: ఇప్పుడు 304 కాదు, రూల్ 74, మీరు ఒక్కొక్కటి ఇరవై నిమిషాలు చేస్తానంటే నేను హౌజ్ అడ్‌జర్న్ చేస్తాను.

## ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయములు

### 1. వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి వద్ద థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటు గురించి.

శ్రీ కె. సుబ్బారాయుడు: సింగరేణి కాలరీసే కంపెనీ లిమిటెడుకు చెందిన భూపాలపల్లిగనుల నుండి బొగ్గు ఉత్పత్తి సంవత్సరానికి 8 లక్షల టన్నుల వరకు ఉంటుంది. 2007-2008 నుండి 2.2 మిలియను టన్నులకు స్థిరీకరించాలని ఆశించడమయింది. ఉత్పత్తిలో 40 శాతం బి, సి గ్రేడుకు చెందినది అధిక కాలొరిఫిక్ విలువగల బొగ్గు అవసరమయ్యే సిమెంటు

ఫ్యాక్టరీలు వంటి పరిశ్రమల వినియోగం కోసం ఇది ఉపయోగకరంగా ఉంటుంది. మిగతా 60 శాతం బొగ్గు ఉత్పత్తి 'ఇ' అంతకులోపు గ్రేడుకు చెందినది. ఇది విద్యుత్తు ఉత్పత్తికి తగినదిగా ఉంటుంది. ప్రస్తుత అంచనాలప్రకారం, లభ్యమవుతున్న విద్యుత్ గ్రేడు బొగ్గు 220 నుండి 250 మెగావాట్ల సామర్థ్యం గల థర్మల్ కేంద్రం అవసరాన్ని తీర్చడానికి సరిపోతుంది. రాష్ట్రం కోసం అవసరమయ్యే సామర్థ్యానికి లోబడి, భూపాలపల్లిలో థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పే అవకాశాలు, సాధ్యా సాధ్యతలు పరిశీలనలో ఉన్నాయి.

మ.1.50

శ్రీ ఎం . ధర్మారావు ః- అధ్యక్షా, సింగరేణి కాలరీస్‌లో భాగమైన భూపాలపల్లి బొగ్గుగనిలో ఉత్పత్తి అవుతున్నది . మంత్రిగారి సమాధానంలో 40 శాతం విద్యుత్ ఉత్పత్తికి కాకుండా ఇ . గ్రేడ్ వుంటుందని చెప్పడం జరిగింది . 60 శాతం ఉత్పత్తి అయిన బొగ్గు ఎక్కడికి పోతున్నది ? ఏ అవసరాలకు ఉపయోగిస్తున్నారు? అనేక సంవత్సరాలుగా వరంగల్లు జిల్లా- తెలంగాణా ప్రాంతంలో బొగ్గు ఉత్పత్తి జరుగుతుంటే , అనేక ప్రాంతాలకు ఇక్కడ నుంచి తీసుకెళ్లడం ద్వారా రవాణా వ్యయం ఎక్కువ అవుతోంది . వాస్తవమా? ఇ . గ్రేడు కోల్ చాలా చీప్ అనే విషయం వాస్తవమా? భూపాల పల్లి విద్యుత్ ఉత్పత్తి జరిగితే వరంగల్లు, చుట్టుప్రకల జల్లాల్లో ఇండస్ట్రీస్ వచ్చే అవకాశం వుంది . వరంగల్లు జిల్లాలో ప్రభుత్వ యాజమాన్యంలోగాని, ప్రైవేటు యాజమాన్యంలోగాని ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయడానికి అవకాశం ఉన్నప్పటికి అనేక మంది ప్రైవేటు యజమానులు వచ్చారు, స్టీలు ఇండస్ట్రీ వారు, సిమెంటు ఇండ్రస్ట్రి వారు వచ్చి, వాపసు పోయిన విషయం వాస్తవమా? వారికి కావలసిన విద్యుత్ లభించకపోవడం వల్ల జరిగిందని మీ దృష్టికి వచ్చిందా?

శ్రీ కె . సుబ్బారాయుడు ః- అధ్యక్షా, భూపాలపల్లి లో ప్రస్తుతం ఉత్పత్తి అయ్యే బొగ్గు అతి తక్కువ గ్రేడు . ఆజో ్ఘఛిఙౌజూౌఞకి ఉపయోగపడుతుంది . ప్రస్తుతం 2012 వరకు కోల్ లింకేజి వుంది . దాని ములంగా అవకాశం రాలేదు . గౌరవసభ్యులు కోరినట్లుగా ఆ జిల్లాకు చెందిన మంత్రిగారు శ్రీ కడియం శ్రీహరి, మిగతా శాసనసభ్యులు, ఎంపిలు, కోరినమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ఇక్కడ ఇంకా అధికంగా బొగ్గుఉత్పత్తి చేసి ఒక పవర్ ప్రాజెక్టును పెట్టడానికి అవకాశం వుందో లేదో వెరిఫై చేయాలని చెప్పారు . 19.9.2001న జెన్‌కో సిఎండి . గారిని పరిశీలన చేయాలని చెప్పారు . పరిశీలన చేసిన తరువాత భూపాలపల్లి లో జనరల్‌గా 5 అండర్ గ్రౌండ్ మైన్లు పని చేయాలి . 8 లక్షల మిలియన్ టన్నులు బొగ్గు ఉత్పత్తి వుంది . కనుక అక్కడ పవర్ ప్రాజెక్టు పెట్టాలంటే , ఈ బొగ్గు సరిపోదు . క్వాలిటి సరిపోదు . కనుక 2003 నాటికి ఇంకా మూడు అండర్‌మైన్‌లను ఒపెన్ చేయాలి . మనం చేసే ప్రయత్నం వల్ల 22 లక్షల టన్నులు వచ్చే ఏర్పాటు చేస్తున్నాము . దాని మూలంగా వచ్చిన బొగ్గు 60 శాతం మనం పవర్ జనరేషన్‌కు ఉపయోగించే క్వాలిటి వస్తుంది . 220 మె . వా . నుంచి 250 మె . వా . ప్రాజెక్టు నిర్మాణం చేయడానికి అవకాశాలు వున్నాయి . అన్ని రకాలుగా పరిశీలన చేసి దానిని ఏర్పాటు చేయడానికి మేము పరిశీలనచేస్తున్నామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను .

శ్రీ ఎం . ధర్మారావు ః- వారు కొత్తగా ఏమిచెప్పలేదు . స్ట్రెయిట్‌గా రెండు ప్రశ్నలు అడుగుతున్నాను . వారే చెప్పుతున్నారు . 220 మె .వా . నుంచి 250 మె . వా . లకు సరిపోయే బొగ్గు లేదు, తియ్యడానికి అవకాశం వుందని చెప్పుతున్నారు . రాబోయె 2008 సంవత్సరానికి 2.2 మిల్లియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం వుందన్నారు . అవసరం వుంది . ఒప్పుకుంటున్నాను . తెలంగాణాలో వున్న భూపాలపల్లిలో విద్యుత్ ఉత్పత్తి అవసరం వుంది . ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నమాట వాస్తవమా? రవాణా చేసినప్పుడు ఈ రవాణా ఛార్జీలు ఎవరు భరించాలి? మీరు చెప్పుతున్నారు . థర్మల్ విద్యుత్ కేంద్రం ఫిజిబిలిటి విషయంలో ..... Feasibility and viability of setting up a thermal power station at Bhupalpally subject to the requirement of capacity for the State. ఇది అవసరం కాదా?

శ్రీ కె . సుబ్బారాయుడు ః– అధ్యక్షా, జనరల్‌గా సింగరేణికాలరీస్‌లో బొగ్గుఉత్పత్తి చేసేటప్పుడు డిమాండును బట్టి ఉత్పత్తి చేయడం జరుగుతుంది . ఇప్పుడు ఆల్‌రెడి వున్న బొగ్గు ఎన్‌టిపిసి, రామగుండం,మహారాష్ట్రలో పాల్‌రాచూర్, కర్నాటకకు ఆల్‌రెడి అంతకు ముందు టై అప్ చేయడం జరిగింది . 2003 వరకు టై అప్ చేసి, ఆ విధంగా సరఫరా చేస్తున్నారు . స్థానికంగా వున్న ప్రజానీకం, ప్రజాప్రతినిధులు గౌరవ ముఖ్యమంత్రగారికి రిప్రజెంటేషన్స్ ఇవ్వడం వల్ల 2001లో లెటరు వ్రాసి, ఇక్కడ ప్రాజెక్టు పెట్టడానికి కావలసిన ఏర్పాట్లు, బొగ్గు అందుబాటులో వుందా లేదా అని జెన్‌కోను అడగడం జరిగింది . అక్కడ ప్రాజెక్టు పెట్టాలంటె, బొగ్గు క్వాలిటి సరిపోదు . వయెబిలిటి రావాలి . 50 – 100 మె . వా . ప్రాజెక్ట్ పెట్టడానికి వయబిలిటి లేదు కనుక 250 మె .వా . సామర్థ్యంతో చేయాలంటె, దాని గురించి క్లియర్‌గా చెప్పాను . ఈరోజుకు 8 లక్షల టన్నులు బొగ్గు మాత్రమే లభించే అవకాశం వుంది . ఈనాడు మేము చేసే ప్రయత్నాలు మూలగా 22 లక్షల టన్నులు వచ్చే విధంగా ఏర్పాటుచేస్తున్నాము. వచ్చిన తరువాత 60 శాతం బొగ్గు ఈ పవర్ జనరేషన్‌కు ఉపయోగించి 250 మె .వా . ప్రాజెక్టును పెట్టడానికి అన్నిరకాలుగా పరిశీలన చేసి తగిన చర్యలు తీసుకుంటామని మీద్వారా మనవి చేస్తున్నాను .

శ్రీ ఎం . ధర్మారా వు ః– దయచేసి, 60 శాతం బొగ్గు వుందని మీరు ఒప్పుకుంటున్నారు . ఈ బొగ్గు ఉత్పత్తికి పనికి వస్తుందని చెప్పారు . దీనిని వాడడంలో ప్రభుత్వానికి వచ్చే ఇబ్బంధి ఏమిటి? అక్కడ థర్మల్ ప్లాంటును ఏర్పాటు చేయడానికి ఇబ్బంది ఏమిటి అని సూటిగా అడుగుతున్నాను .

## 2. మహబూబ్‌నగర్ జిల్లాలో పెండింగు సాగునీటి ప్రాజెక్టుల గురించి

శ్రీ కడియం శ్రీహరి ః అధ్యక్షా,

1. భీమా ఎత్తిపోతల సాగునీటి పథకం ః– కేంద్ర జలసంఘానికి పంపిన 20.00 టిఎంసిల నీటి వినియోగంలో 2,03,000 ఎకరాల విస్తీర్ణం మేరకు సాగునీటి సదుపాయాన్ని కల్పించడానికి భీమా ఎత్తిపోతల సాగునీటి పథకపు సవివరమయిన ప్రాజెక్టు నివేదికలను ఎంఒ ఇఎఫ్. నుండి పర్యావరణ ఆమెదాన్ని పొందడానికి లోబడి ఈ నివేదికను ఆమోదించింది .

పర్యావరణ ఆమోదం పొందడం కోసం అవసరమయిన ఇఐఎ/ఇఎంపి నివేదికలను ఎంఒఇ అండ్ ఎఫ్‌కు సమర్పించడమయింది . 29.11.2002 తేదీన జరిగిన ఎ0ఒఇఅండ్ ఎఫ్ నిపుణుల సంఘం సమావేశంలో ఈ ప్రాజెక్టును పరిశీలించడం జరిగింది . ఎంఒఇ అర్ ఎఫ్ కోరిన సమాధానాలు/వివరణలను జనవరి, 2003లో ఎంఒఇ అండ్ ఎఫ్‌కు సమర్పించడమయింది . ఎంఒఇఅండ్ ఎఫ్ నుండి పర్యావరణ ఆమోదం అందవలసి వుంది .

ఈలోగా 15,000 ఎకరాలు విస్తీర్ణానికి త్వరితగతిన ప్రయోజనం చేకూర్చటానికి సంగంబండ బ్యాలెన్సింగు రిజర్వాయరు (భీమా – ఎత్తిపోతల సాగునీటి పథకంలో ప్రధాన భాగం) ను ఏర్పాటు చెసే పనినిచేపట్టడం అయింది. ఈ పనులు జరుగుతున్నాయి .

భీమా ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర ప్రణాళిక క్రింద రు . 2.50 కోట్లు బడ్జెటు కేటాయింపుతో 2003–2004 సంవత్సరంలో చేపట్టాలని ప్రణాళిక రూపొందించడమయింది .

2. నెట్టెంపాడు ఎత్తిపోతల సాగునీటి సరఫరా ః

ప్రభుత్వం, 23.12.1997 తేదీ సాగానీరు, ఆయకట్టు ప్రాంతాభివృద్ధి శాఖ ఎంఎస్ . నెం . 336 జీవొ . లో పరిపాలక ఆమోదాన్నిచ్చిన 1వ దశ క్రింద 27,000 ఎకరాల విస్తీర్ణం మేరకు సాగునీటి సదుపాయాన్ని కల్పించడానికి 2000 అక్టోబర్‌లో నెట్టెంపాడు ఎత్తిపోతల సాగునీటి పథకం సవివరమయిన ప్రాజెక్టు నివేదికను కేంద్రజల సంఘానికి సమర్పించడమయింది .

కేంద్ర జల సంఘం నుండి 6 సెట్ల వ్యాఖ్యానాలు అందాయి . అవి ప్రధానంగా హైడ్రాలజీ వ్య య అంచనాలకు, గేట్లు, డిజైన్ల విషయాలకు సంబంధించినవి. మహబూబ్‌నగర్‌లోని ఎస్‌కె ఎల్‌ఐ . సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు ఆ వ్యాఖ్యానాలను పరిశీలిస్తున్నారు .

ప్రభుత్వం 3.3.2001 తేదీగల సాగునీరు, ఆయకట్టు ప్రాంతాభివృద్ధి శాఖ ఆర్‌టి నెం . 225 జీవొ ద్వారా, ఐఐవ్దిఇఎంవి నివేదికను రూపొందించే పనిని హైదరాబాదులోని మెసర్స్ వ్యవసాయ ఆర్థిక సంస్థ లిమెడుకు అప్పగించింది . వారి నుండి నివేకలు అందవలసి వుంది .

రూ . 5.00 కోట్ల బడ్జెట్ కేటాయింపుతో 2003-04 సంవత్సరంలో నెట్టెంపాడు ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని చేపట్టాలని ప్రణాళికను రూపొందించడమైంది .
ప. 2.00

కల్వకుర్తి ఎత్తిపోతల సాగు నీటి పథకంః 50,000 ఎకరాల విస్తీర్ణం మేరకు సాగు నీటి సదుపాయాన్ని కల్పించడానికి కల్వకుర్తి ఎత్తిపోతల సాగునీటి పథకం సవివరమయిన ప్రాజెక్టు నివేదికను 2000 అక్టోబరులో కేంద్ర జల సంఘానికి సమర్పించడమయింది. కేంద్ర జల సంఘం నుండి హైడ్రాలజీ, వ్యయ అంచనాలు, డిజైను విషయాలు మున్నగు వాటి గురించి వ్యాఖ్యానాలు అందాయి. వాటిని మహబూబ్‌నగర్‌లోని ఎన్.కె.ఎల్.ఐ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ పరిశీలిస్తున్నారు. సమాధానాలు కేంద్ర జల సంఘానికి సమర్పించడమవుతున్నది. పర్యావరణ, అటవీ ఆర్ అండ్ ఆర్ పెట్టుబడి అంశాల విషయంలో ఆమోదాలు అందవలసి ఉంది.

మహబూబ్‌నగర్ జిల్లా శాసన సభ్యులతో పాటు గౌరవ భారీ, మధ్య తరహా సాగు నీటి శాఖ మంత్రితో 20-2-2002 వ తేదీన జరిగిన సమీక్షా సమావేశంలో ఎ.ఎం.ఆర్ ప్రాజెక్ట్ విషయంలో చేసిన విధంగా 3 లిఫ్టుల హైపవర్ పంపు సెట్లతో కల్వకుర్తి ఎత్తిపోత సాగునీటి పథకం కోసం ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు చేపట్టాలని భావించడమయింది.

ఆ ప్రకారంగా 2,50,000 ఎకరాల విస్తీర్ణం మేరకు సాగునీటి సదుపాయాన్ని ఉద్దేశించిన, సవరించిన ప్రతిపాదనలను పరిపాలక ఆమోదం కోసం 2002, ఆగస్టులో ప్రభుత్వానికి సమర్పించడమైంది. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

రాష్ట్ర ప్రణాళిక క్రింద రు. 25.00 కోట్ల ఎ.ఐ.బి.ఎఫ్ క్రింద రు. 15.00 కోట్ల బడ్జెటు కేటాయింపుతో 2003ఉ04 సంవత్సరంలో కల్వకుర్తి ఎత్తిపోతల సాగు నీటి పథకాన్ని చేపట్టాలని ప్రణాళికను రూపొందించడమయింది.

4. కోయిల్‌సాగర్ ఎత్తిపోతల సాగు నీటి పథకంః

మహబూబ్‌నగర్ జిల్లా శాసన సభ్యులతో పాటు గౌరవ భారీ,మధ్య తరహా సాగు నీటి శాఖ మంత్రిగారితో 20–2–2002వ తేదీన జరిగిన సమీక్షా సమావేశంలో, కోయిల్‌సాగర్ ప్రాజెక్టు క్రింద ఆయకట్టును అధికం చేసేందుకు కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకం సవివరమయిన దర్యాప్తును తక్షణమే వేగిర పరచాలని నిర్ణయించడమయింది.

రు. 134.60 కోట్లకు పరిపాలక ఆమోదాన్ని కోరుతూ కోయిల్‌సాగర్ ఎత్తిపోతల సాగునీటి పథకం సవివరమయిన ప్రాజెక్టు నివేదికను 2002, సెప్టెంబరులో ప్రభుత్వానికి సమర్పించడమయింది. సింగిల్ స్టేజ్ పంపింగ్‌కు పరిమితం చేస్తూ, ఆ ప్రతిపాదనలను తిరిగి పరిశీలించాలని ప్రభుత్వం భావించింది. ఈ విషయం పరిశీలనలో ఉంది.

డా. జి. చిన్నారెడ్డిః అధ్యక్షా, మహబూబ్ నగర్ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టుల పైన చర్చించడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. భాషా ప్రాతిపదిక మీద రాష్ట్రాలు ఏర్పడినప్పుడు, అందరి కంటే నష్టపోయింది....

మేడమ్ స్పీకర్ః క్లారిఫికేషన్స్ అడగండి. స్పీచ్ కాదు. గం.1.30 అయిన తరువాత కూడా అవకాశం ఇచ్చాను.

డా. జి. చిన్నారెడ్డిః ఒకటి, రెండు విషయాలు చెప్పవలసిన బాధ్యత నాకు ఉంది. 5 నిమిషాలలో పూర్తి చేస్తాను.

మేడమ్ స్పీకర్ః నేను ఎలవ్ చెయ్యను. స్పీచ్ కాదు. క్లారిఫికేషన్స్ అడగండి. ఆన్సర్ చెబుతారు. దయచేసి ఛైర్‌కు కోపరేట్ చెయ్యండి.

డా. జి. చిన్నారెడ్డిః ఆ నాడు హైదరాబాదు రాష్ట్రం ఉండేటప్పుడు తుంగభద్ర డ్యామ్ ఎడమ కాలువ నుంచి 20 టి.ఎం.సి నీటితో అలంపూర్, గద్వాల తాలూకాలకు 1,20,000 ఎకరాలకు నీరు ఇవ్వాలని, అప్పర్ కృష్ణా ప్రాజెక్టు – దీనిసే ఈ నాడు ఆల్‌మట్టి అంటున్నాము. దాని నుంచి 54 టి.ఎం.సిలతో 1,20,000 ఎకరాలకు నీరు ఇవ్వాలని, భీమా ప్రాజెక్టు నుంచి 100 టి.ఎం.సిలతో 4 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలనే ప్రతిపాదన ఆ నాడు ఉంది. కానీ భాషా ప్రాతిపదిక మీద రాష్ట్రాలు ఏర్పడినప్పుడు, ఇప్పుడు చెప్పిన మూడు ప్రాజెక్టులు కూడా కర్నాటకలో విలీనం చేసిన తరువాత, ఒక్క చుక్క నీరు కూడా మహబూబ్‌నగర్ జిల్లాకు రాకుండా పోయింది. మహబూబ్‌నగర్ జిల్లాలో పూర్తయిన ప్రాజెక్టు ఒకటి, ఆన్ గోయింగ్ ఒకటి, మంత్రిగారు చదివినటువంటి నాలుగు ప్రాజెక్టులు పెండింగ్ ఉన్నాయి. పూర్తయిన ఆర్.డి.ఎస్ కింద ఆయకట్టు 87,500 ఎకరాలు ఉంది. కానీ ఏ నాడూ కూడా 30, 35 వేల ఎకరాలకు మించి సాగు కావడం లేదు. కేటాయించిన నీరు 10 టి.ఎం.సిలు కానీ 8 టి.ఎం.సిలకు మించి నీరు రావడం లేదు. దీనికి ప్రధాన కారణం ఒక వైపు కర్నాటకలో ఉండే ఆయకట్టును కర్నాటక ప్రాంత రైతులు విపరీతంగా పెంచుకుంటూ పోవడం, దిగువన ఉండే కె.సి కెనాల్ రైతులు ఆ ప్రాంతానికి నీరు తీసుకుని పోవడం వల్ల, మహబూబ్‌నగర్ జిల్లాకు రాజోలి బండ ద్వారా రావలసిన నీరు రావడం లేదు. హెడ్ వర్క్స్, కెనాల్ మెయిన్‌టెనెన్స్‌కు ఇవ్వవలసిన డబ్బు కర్నాటకకు మన రాష్ట్రం బాకీ పడింది. రు. 19 కోట్లు సుమారుగా వారికి ఇవ్వాలి. ఆ రు. 19 కోట్ల డబ్బు ఎప్పుడు ఈ రాష్ట్ర ప్రభుత్వం వారికిస్తుంది? మనకు రావలసిన 16 టి.ఎం.సిల నీరు తెచ్చి, ఈ ఉండే 87 వేల ఎకరాలకు ఎప్పుడు నీరు అందిస్తారు? ఇది కాకుండా, జూరాల లింక్ కెనాల్ పేరుతో టేలెండ్‌కు నీరు ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నారు. 8 సంవత్సరాలలో 6 కి.మి కాలువను తవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. వీలయినంత త్వరగా పూర్తి చేసి 6 కి.మి కాలువ పూర్తి చేసి, రాజోలి బండ కింద గల పూర్తి ఆయకట్టుకు నీరు ఇవ్వాలని కోరుతున్నాను. జూరాల ప్రాజెక్టు 1,02,000 ఎకరాలకు నీరు ఇవ్వాలి. 18 టి.ఎం.సి నీరు కేటాయించవలసి ఉంది. ఎప్పుడో 1980లో శంఖుస్థాపన జరిగింది. 1985లో పూర్తి కావాలి. కాలేదు. ఆ నాడు దాని ఎస్టిమేషన్ రు. 73 కోట్లు మాత్రమే. 23 సంవత్సరాలు కావడం వల్ల ఆ ఎస్టిమేషన్ రు. 600 కోట్లు దాటింది. డబ్బును కేటాయించి, జూరాల నుంచి ఇస్తామన్న నీరు 1,02,000 ఎకరాలకు వీలయినంత త్వరగా నీరు ఇవ్వడానికి పూర్తి చెయ్యవలసిన అవసరం ఉంది. భీమా ఎత్తిపోతల పథకం

విషయానికి వస్తే, దీనిని భీమా అనవద్దని కోరుతున్నాను. ఇది అపోహ మాత్రమే. భీమా ద్వారా 100 టి.ఎం.సిల నీరు వస్తే, 4 లక్షల ఎకరాలకు నీరు ప్రత్యామ్నాయంగా ఇచ్చామనే మాట చెప్పారు. కానీ వాడుతున్న నీరు కృష్ణ నీరు. దయచేసి భీమ పేరు తీసివేస్తే, జిల్లా వాసులకు కొంతయినా ఉపశమనం ఉంటుంది. భీమా స్టేజ్-1, 11కు సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ ఉంది. నీటి కేటాయింపు ఉంది. ఇవన్నీ ఉన్నా కూడా, డబ్బు కేటాయించి, ఈ ప్రాజెక్టును చేపట్టలేకపోతున్నారు. మీరు ఇచ్చిన బడ్జెట్ ప్రకారం 2002-03లో రు. 152 కోట్లు ఉందని ఆ రోజు చెప్పారు.

మేడమ్ స్పీకర్ః క్లారిఫికేషన్ అడగాలి. స్పీచ్ కాదు. క్లియర్‌గా రూల్స్‌లో ఉంది.

డా. జి. చిన్నారెడ్డిః ఈ డబ్బు ఎప్పుడు కేటాయిస్తారు? ఎప్పుడు పూర్తి చేస్తారు? నల్గొండ జిల్లాలో ఉండే ఎ.ఎం.ఆర్ ప్రాజెక్టుకు ఎస్.ఎల్.బి.సి మోడల్‌లో పోతే, లిఫ్ట్స్ తక్కువగా వస్తాయి. కరెంటు ఖర్చు తగ్గుతుంది. ఎస్టిమేట్స్ తగ్గుతాయి. ఆ ప్రకారం వీలయినంత వరకూ చెయ్యాలి. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ఉంది. ఇది దాదాపు నాలుగు నియోజక వర్గాలకు నీరు అందించే ప్రాజెక్టు. ఇటువంటి ప్రాజెక్టుకి 25 టి.ఎం.సిల నీరు కేటాయింపు కావాలి.
మ.2.10

కానీ కేవలం 5 టి.ఎమ్‌సిలు మాత్రమే కేటాయించి 50 వేల ఎకరాలకు నీరు ఇచ్చి తరువాత జీ.ఓ కూడా ఇవ్వడం జరిగింది. బడ్జెటు కేటాయింపులు చేశాము అన్న మాట చెప్పారు. కాని ఈ ప్రాజెక్టుకు కావలసిన 25 టి.ఎమ్.సి ల నీరు ఏమాదిరిగా చేస్తారు? ఎలా నిర్ణయం చేస్తారు? ఏ.ఎమ్. ఆర్ ప్రాజెక్టు పద్ధతిలో, ఎస్.ఎల్.బి.సి పద్ధతిలో ఈ ప్రాజెక్టు కనుక టేకప్ చేయగలిగితే మూడు లిఫ్టుల ద్వారా హై కాంకర్ ఉంది. గుడిపల్లిమెట్ట దగ్గర నీరు ఇవ్వగలిగితే 4 4క్షల ఎకరాలకు నీరు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. అది నెట్టంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ఒక టి.ఎమ్.సి నీరు కేటాయింపు చూపించారు కానీ దీనికి 20 టి.ఎమ్.సిల నీరు కావాలి. అదే విధంగా రెండు లక్షల ఎకరాలకు నీరు ఇచ్చే ప్రాజెక్టు అన్న విషయం మర్చిపోకూడదు. జూరాల ప్రాజెక్టును ఆర్‌డిఎస్ ప్రాజెక్ట్ క్రింద కవర్ కాని ఏరియాకు ఈ ప్రాజెక్టు ద్వారా ఉపయోగపడుతుంది అని మనవి చేస్తున్నాను. కోయిల్‌సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ కూడా నీళ్ల కేటాయింపు ఉంది. బడ్జెట్ కూడా ఈ సంవత్సరం కొంత కేటాయించామని చెబుతున్నారు. కానీ కేవలం కోటి రూపాయలు మాత్రమే కేటాయించారు. రు.134 కోట్లు ప్రతిపాదన ఉన్న ప్రాజెక్టు. వీటికి బడ్జెట్ కేటాయింపులు చేయవలసిన అవసరం ఉంది. ఈ నాడు లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఎలక్ట్రిసిటీ కావాలి. అలాంటి ఎలక్ట్రిసిటీ ప్రొడ్యూస్ చేసే అవకాశం మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంది. జూరాల ప్రాజెక్టు క్రింద 260 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదనా అవకాశం ఉంది. అదే మాదిరిగా జూరాల ప్రాజెక్టు క్రింద గుండాల జలపాతం దగ్గర 160 మెగావాట్లు జల విద్యుత్ ఉత్పాదనకు అవకాశం ఉంది. వాటిని అన్నిటినీ పూర్తి చేయాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

డా.పి. శంకర రావు(షాద్‌నగర్):- అధ్యక్షా, మీరు నాకు సమయం ఇచ్చినవందుకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లా మీకు తెలుసు. ముఖ్యమంత్రి గారు అడాప్ట్ చేసుకున్న జిల్లా.

మేడమ్ స్పీకర్:- సీక్వెన్స్ లేకుండా మాట్లాడకండి. క్లారిఫికేషన్ అడిగితే అడగండి. లేదంటే మినిస్టర్ గారిని రిప్లయ్ ఇవ్వమని చెబుతాను.

డా.పి. శంకర రావు:- టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ తీసుకుని చేయమని మా రిక్వెస్ట్. పెండింగ్ ప్రాజెక్టులు ఎప్పటిలోగా కంప్లీట్ చేస్తారు? ఫండ్స్ ఎక్కువ ప్రొవైడ్ చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జె. కృష్ణారావు(కొల్లాపూర్):- అధ్యక్షా, మంత్రి గారు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాని, భీమా కాని నెట్టంపాడు గురించి మనం ఒకటి అర్థం చేసుకోవాలి. 100 సంవత్సరాల క్రితం నైజామ్ కాలంలో ఆనాడు పెద్ద పెద్ద చెరువులు కట్టడం జరిగింది. స్వతంత్రం వచ్చిన తరువాత గడచిన 50 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క ప్రాజెక్టు జూరాల తప్ప చేయలేదు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ 1989 లో సర్వే చేయడం ప్రారంభించారు. 10 సంవత్సరాలు గడచినా ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం లేదు. ఇంకా ప్రతిపాదన దగ్గరే ఉంది. క్లియరెన్స్ తెచ్చే దగ్గర ఉంది.

శ్రీ గుర్నాధరెడ్డి(కొడంగల్):- అధ్యక్షా, మంత్రి గారికి ఒక సబ్మిషన్. భీమాప్రాజెక్ట్ అని మంత్రి గారు చెప్పారు. ఆ భీమా ప్రాజెక్ట్ ఒక చుక్క నీరు కూడా ఆంధ్ర రాష్ట్రానికి రాదు. ఎందుకంటే భీమా ప్రాజెక్టులో ప్రతి 5 కి.మీకు ఒక చెక్ డ్యామ్ కట్టారు. ఫ్లో వాటర్ కు అక్కడ ప్రైవేట్ వారు లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టుకుని వేలాది ఎకరాలు ఈ రోజు సాగు చేస్తున్నారు. మనం లిఫ్ట్ పెట్టుకున్నా ఒక్క చుక్క నీరు రాదు. చిన్నా రెడ్డి గారు చెప్పినట్లు కృష్ణా పైన పంచదేవపాడు దగ్గర లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టాలి. ఎందుకంటే అది సక్సెస్‌వుతుంది.

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి(మనుగోడ్):- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి దగ్గర ఒక మీటింగ్ జరిగింది. ఆల్‌పార్టీ మీటింగ్ జరిగాక కాంగ్రెస్ శాసన సభ్యులను పిలిచారు. ఆ రోజు ముఖ్యమంత్రి గారు, మంత్రిగారు మేము అంతా ఒప్పుకున్నాము. కర్నాటకతో నెగోషియేట్ చేసి వాటర్ ఎలాట్‌మెంట్ విషయంలో వారితో మాట్లాడమన్నాము. మహబూబ్‌నగర్ జిల్లా పెండింగ్ ప్రాజెక్టులు, కర్నాటక ప్రాజెక్టుల విషయం ఏవైతే ఉన్నాయో ఆ ప్రాజెక్టుల ద్వారా నీళ్లు పొందాలని, దానివల్ల లాభం అవుతుందని మాట్లాడాము. నిన్న కూడా కర్నాటక సి.ఎమ్ గారు చెప్పారు. He was prepared to discuss with Andhra Pradesh with regard to water allocation as well as on disputed Projects.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి రంగానికి సంబంధించి వెనుకబడిన జిల్లా. సాగునీటి వనరులను కల్పించాలి. దానిని మహబూబ్‌నగర్ జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల ద్వారా పూర్తి చేయవలసిన అవసరం ఉంది. ఏ రకంగా చూసినా సాంఘికంగా ఆర్థికంగా వెనుకబడిన జిల్లా. కాబట్టి ఆ జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను టేకప్ చేయవలసిన అవసరం సత్వరమే పూర్తి చేయవలసిన అవసరం ఉంది. ఈ పరిస్థితికి కారణం ఏమిటి, ఎవరు కారణం అనేది అందరికీ తెలుసు. ఆ వివరాలలోకి వెళ్లను. ప్రధానంగా రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ క్రింద 87 వేల ఎకరాలు సాగునీరు అందించే ప్రాజెక్టు. దాదపు 1967-68, 1970 వరకు కూడా నీరు సరిగానే వచ్చింది. ఆ తరువాత కర్నాటక ప్రాంతంలో ఈ ఆర్‌డిఎస్ క్రింద ఎక్కువ ఆయకట్ అక్కడి రైతులు చేయడం వల్ల మనకు రావలసిన వాటర్ మనం రెగ్యులర్‌గా తెచ్చుకోలేకపోయాము. ఆ రకంగా చూసినట్లయితే యాక్ట్యుయల్ ఏలకేటెడ్ 16 టి.ఎమ్.సిలు ఉన్నా ఈ మధ్య కాలంలో 8 టి.ఎమ్.సిల కంటే ఎక్కువ వాడుకోలేకపోయాము. ఆర్‌డిఎస్ క్రింద టేలెండ్‌కి నీరు వచ్చేది. అందుకని తెలుగు దేశం ప్రభుత్వం వచ్చాక ఆర్‌డిఎస్ టేలెండ్‌కు సాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఆర్‌డిఎస్ లింక్ కెనాల్ ప్రపోజ్ చేయడం జరిగింది. ఆర్‌డిఎస్ కెనాల్ పనులు అన్నీ కూడా పూర్తి కావస్తున్నాయి. లిక్విడేషన్ వర్క్స్ పూర్తి కావస్తున్నాయి. జూన్ వరకు ఆర్‌డిఎస్ కెనాల్ పూర్తి చేసి స్ట్రక్చర్స్, లిక్విడేషన్ పనులు పూర్తి చేసుకుని టేలెండ్‌లో ఉన్న 30 వేల ఎకరాలకు జూరాల నుంచి సాగునీరు అందించబోతున్నాము. అదే విధంగా మిగిలిన 50 వేల ఎకరాలకు కూడా ఆర్‌డిఎస్ లింక్ కెనాల్స్ పైన ఉన్న 50 వేల ఎకరాలకు ఆర్‌డిఎస్ కెనాల్ స్ట్రెంగ్తనింగ్ ద్వారా చిన్న చిన్న రిపేర్స్, డీసిల్టింగ్ వర్క్ టేకప్ చేయడం వల్ల 50 వేల ఎకరాలకు నీరు ఇవ్వాలని ఆలోచన చేస్తున్నాము. అన్నిటికంటే మించి ఆర్.డి.ఎస్ చాలా ఓల్డ్ ప్రాజెక్ట్. అదీ వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంది. అందుకని నేను ఇప్పటికే ఆర్‌డిఎస్ కెనాల్‌ను నేను మినిస్టర్ అయ్యాక మూడు పర్యాయాలు ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది. ఈ సంవత్సరం ఆర్‌డిఎస్ మోడరనైజేషన్ కొరకు ప్రత్యేకంగా టేకప్ చేస్తున్నాము. అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల ప్రాజెక్టు ఉంది. ఈ జూరాల ద్వారా లక్షా రెండు వేల ఎకరాలకు మనం సాగునీరు అందించే అవకాశం ఉంది. జూరాల ప్రాజెక్టు మొన్నటి వరకు కూడా 1994-95 వరకు

నత్తనడక నడుస్తూ వచ్చింది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక జూరాల ప్రాజెక్టును ఏ.ఐ.బి.పి ద్వారా ఫైనాన్షియల్ అసిస్టెన్స్ తీసుకు వచ్చి ఆ ప్రాజెక్టు పూర్తి చేయబోతున్నాము. జులై 2003 నాటికి జూరాల రిజర్వాయర్‌లో ఇప్పుడు ఉన్న 6 టి.ఎమ్.సి ల బదులు 11 టి.ఎమ్.సి ల నీరు నిలువ చేయడమే కాకుండా లక్షా రెండు వేల ఎకరాలకు సాగు నీరు అందించబోతున్నాము. ఆ ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కింది. అదే విధంగా జూరాల 11 టి.ఎమ్.సి ల నీరు నిల్వ చేసుకోవాలంటే, కర్నాటకలో ఉన్న ల్యాండ్ ఎక్వైర్ చేయవలసిన అవసరం ఉంది. వారు రు.42 కోట్ల ప్రతిపాదనకు ఆర్ అండ్ ఆర్‌కి సంబంధించి ఇచ్చారు. రు.15 కోట్లు చెల్లించడానికి సిద్ధపడి రు.6.00 కోట్లు చెల్లించడానికి జి.ఓ విడుదల చేశారు. రు.9 కోట్ల పైప్‌లైన్స్ ఉన్నాయి. జులై 2003 నాటికి ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించిన సమస్యలు పరిష్కరించి, ఆర్ అండ్ ఆర్‌కి సబంధించిన సమస్యలను, కర్నాటకతో ఉన్న సమస్యలను పరిష్కరించి జూరాలలో తప్పనిసరిగా 11 టి.ఎమ్.సి ల నీరు నిలవ ఉండే విధంగా ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటాము అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా వెనుకబడిన మహబూబ్ నగర్ జిల్లాలోని 4 నియోజక వర్గాలలో 2.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రయత్నం చేస్తున్నాము. ముఖ్యంగా ఏదైతే డిటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారుచేశామో, ఏదైతే డిటెయిల్డ్ ఇన్వెస్టిగేషన్ తయారు చేశామో దానిని ఏఎమ్ఆర్ ప్రాజెక్ట్ తరహాలోనే ఇన్ని లిఫ్టులు కాకుండా లిఫ్టల సంఖ్య కుదించి పంప్స్ కెపాసిటీ పెంచినట్లయితే ఉపయోగంగా ఉంటుందని ఆలోచించి ఆ జిల్లాలోని మంత్రులతో, ఎమ్.ఎల్.ఏలతో మాట్లాడి మూడు లిఫ్టులకే దానిని కుదించడం జరిగింది అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మ.2.20

కల్వకుర్తి లిఫ్ట్ యిరిగేషన్‌కు సంబంధించి కెడబ్ల్యుడిటిలో ఏ విధమైన ఎలకేషన్ లేదు. సిడబ్ల్యుసి క్లియరెన్స్ రావడం కూడా చాలా కష్టమని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అందుకే కల్వకుర్తి లిఫ్ట్ యిరిగేషన్‌ను స్టేట్ ఫండ్స్‌తో టేకప్ చేయాలని ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు. 40 కోట్లు పెట్టడం జరిగింది. డిటెయిల్డ్ యిన్వెస్టిగేషన్ పూర్తయింది. డిటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ పూర్తయింది. ఏప్రిల్ చివరి వారం లేదా మే మాసంలో కల్వకుర్తి లిఫ్ట్ యిరిగేషన్ వర్క్స్ గ్రౌండ్ చేయాలని ప్రయత్నం చేస్తున్నామని తమ ద్వారా తెలియజేస్తున్నాను. మొన్న ఈ మధ్య కల్వకుర్తి లిఫ్ట్ యిరిగేషన్‌కు సంబంధించి ఏయే వర్క్స్ గ్రౌండ్ చేయడానికి వీలుంటుందో ఆలోచించడం జరిగింది. చిన్నారెడ్డిగారు చెప్పినట్లుగా ప్రణాళికను రూపొందించుకున్నాము. ఎప్పటికప్పుడు స్థానిక శాసనసభ్యులు రాములు గారు, చంద్రశేఖర్‌గారు, జయపాల్ యాదవ్ గారు, మంత్రులు కల్వకుర్తి లిఫ్ట్ యిరిగేషన్ పైన మాట్లాడుతున్నారు. అదేవిధంగా కల్వకుర్తి లిఫ్ట్ యిరిగేషన్‌కు సంబంధించి వర్క్స్‌ను ఏప్రిల్ లేదా మే మొదటి వారంలోగా గ్రౌండ్ చేస్తాము. కల్వకుర్తి లిఫ్ట్ యిరిగేషన్ పనులు చేపట్టే విషయంలో ఎవరికీ ఏ విధమైన అనుమానానికి తావు లేని విధంగా, ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తుంది. అదే విధంగా భీమా లిఫ్ట్ యిరిగేషన్ వుంది. చిన్నారెడ్డిగారు, గుర్నాథ రెడ్డిగారు దీనికి సంబంధించి కొన్ని విషయాలు చెప్పారు. భీమా నది నుండి భీమా లిఫ్ట్ యిరిగేషన్ కొరకు నీరు తీసుకునే అవకాశం లేదు. ప్లాన్‌లో భీమా లిఫ్ట్‌కు సంబంధించి ప్రియదర్శిని జూరాల ఫోర్ షోనుండి తీసుకోవాలని, ఊకచెట్టు రిజర్వాయర్ నుండి యింకొకటి తీసుకోవాలని అలోచిస్తున్నాము. పేరు మార్చడంలో యిబ్బందిలేదు. మొదటి నుండి భీమా అనే వుంది కాబట్టి అట్లాగే కంటిన్యూ చేస్తున్నాము. జూరాల ఫోర్ షో నుండి ఊకచెట్టు రిజర్వాయర్ ఫోర్ షోర్ నుండి వాటర్ లిఫ్ట్ చేస్తామని తెలియజేస్తున్నాను. 1996లో భీమాకు సిడబ్ల్యుసి క్లియరెన్స్ వచ్చింది. మొదటి దశ అయిన సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ టేకప్ చేస్తున్నాము. పనులు వేగవంతంగా జరగడం కోసం సంగంబండకు, భీమాకు కలిపి రు. 12 కోట్లు స్టేట్ బడ్జెట్‌లో పెట్టాము. సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు సంబంధించి జెబిఐసి వారు మహబూబ్‌నగర్ విజిట్ చేశారు. ఫైనాన్షియల్ అసిస్టెన్స్ వస్తున్నది. రాబోయే రెండు సంవత్సరాల్లో సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను ఫైనాన్షియల్ టై అప్‌తో పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను. భీమా సెకండ్ ఫేజ్ హెడ్ వర్క్స్‌కు సంబంధించి యిన్వెస్టిగేషన్ జరుగుతున్నది. దాన్ని టేకప్ చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. పేరు మార్పుకు సంబంధించి గౌరవ శాసనసభ్యులతో మాట్లాడతాను. వారికి సమ్మతమైతే రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యంతరం లేదని మీ

ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా నెట్టెంపాడుకు సంబంధించి డిటెయిల్డ్ యిన్వెస్టిగేషన్ చేయవలసిన అవసరం వుంది. ఈ సంవత్సరం రు. 5 కోట్లు బడ్జెట్‌లో పెట్టాము. ఎయంఆర్ తరహాలో నెట్టెంపాడు చేయాలని ఆలోచిస్తున్నాము. దాని మొదటి దశలో కొంతమేరకు ఆయకట్ తీసుకురావాలని ఆలోచిస్తున్నాము. రు.5 కోట్లతో యిన్వెస్టిగేషన్ పనులు పూర్తి చేసి నెట్టెంపాడు టేకప్ చేస్తున్నామని తెలియజేస్తున్నాను. కోయిల్‌సాగర్‌కు సంబంధించి యిన్వెస్టిగేంషన్ పూర్తయింది. యిన్వెస్టిగేషన్‌ను పరిశీలించినప్పుడు రియిన్వెస్టిగేషన్ చేయవలసిన అవసరం వుంది. రియిన్వెస్టిగేషన్ వర్క్స్ జరుగుతున్నాయి. ఒక కోటి రూపాయలు బడ్జెట్‌లో పెట్టుకోవడం జరిగింది. కోయిల్‌సాగర్‌కు కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్స్ ట్రిబ్యునల్‌లో వాటర్ ఎలకేషన్ వుంది. రియిన్వెస్టిగేషన్ పూర్తి కాగానే , నివేదిక అందగానే దానికి ఫైనాన్షియల్ టై అప్ జరుగుతుంది. కోయిల్ సాగర్ ఈ సంవత్సరమే గ్రౌండ్ చేస్తామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఈనాడు మహబూబ్‌నగర్ జిల్లాలో వున్న పెండింగ్ ప్రాజెక్టులైన కల్వకుర్తి లిఫ్ట్ యిరిగేషన్, భీమా లిఫ్ట్ యిరిగేషన్, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, నీటన్నింటిని ఈ సంవత్సరమే గ్రౌండ్ చేయాలనే చిత్తశుద్ధితో రాష్ట్రప్రభుత్వం వుంది. భీమాకు, కోయిల్ సాగర్‌కు సంబంధించి ఫైనాన్షియల్ టై అప్‌కు అవకాశం వుంది. కల్వకుర్తికి, నెట్టెంపాడుకు సంబంధించి క్లియరెన్సులు లేనందున స్టేట్ ఫండ్స్‌తో చేయవలసిన అవసరం వుంది. ఫండ్స్ మొబిలైజ్ చేసి వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల కంప్లీట్ చేస్తూనే ఈ నాలుగు ప్రాజెక్టులను టేకప్ చేయాలనే చిత్తశుద్ధితో , ఆలోచనతో ముందుకు పోతున్నామని గౌరవసభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను.

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, నీళ్ల కేటాయింపు వున్న భీమా ప్రాజెక్టుకు ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు. 2.1/2 కోట్లు కేటాయించారు. నీళ్ల కేటాయింపు లేని కల్వకుర్తికి రు. 40 కోట్లు కేటాయించారు. దీన్ని బట్టి ప్రభుత్వ చిత్తశుద్ధి తేటతెల్లం అవుతోంది. ఎలాగూ కేటాయింపులు ఖర్చు కానివాటికి డబ్బు కేటాయించారు. భీమాకు అన్ని అనుమతులు వున్నాయి కాబట్టి ఎవరితో టై అప్ పెట్టుకోదలచుకుంటే వారితో టై అప్ పెట్టుకొని , టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పమనండి. కల్వకుర్తికి, నెట్టెంపాడుకు నీటి కేటాయింపు ఏమాత్రం చేస్తారో చెప్పమనండి. అంతే కాకుండా తెలుగుగంగకు సంబంధించి శ్రీకాళహస్తిలో సిఇని పెట్టారు. వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లాలో నాలుగు ప్రాజెక్టులు పెండింగ్‌లో వున్నాయి. అక్కడ ప్రత్యేకంగా సిఇ పోస్ట్‌ను ఏర్పాటు చేస్తారా? నల్గొండ జిల్లాలో ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు త్వరగా పూర్తి కావడం కోసం ఆజిల్లా నుండి ఎలెక్ట్ కాబడిన శాసనసభ్యులతో కమిటీ వేసి స్టాట్యుటరీ పవర్స్ యిచ్చారు. ఇరిగేషన్ ఛీఫ్ సెక్రటరీ కమిటీ కన్వీనర్‌గా వున్నారు. వారి నిర్ణయం చట్టం మాదిరిగా మారింది. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి అదే విధంగా ఎలెక్టెడ్ ప్రజా ప్రతినిధులతో కమిటీ వేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా?

శ్రీ కడియం శ్రీహరి: భీమా లిఫ్ట్ యిరిగేషన్‌కు మొదటి ఫేజ్ అయిన సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను టేకప్ చేస్తున్నాము. భీమా, సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు కలిపి రు. 12 కోట్లు బడ్జెట్‌లో పెట్టాము. స్టేట్ ప్లాన్ క్రింద పెట్టడం జరిగింది. జెబిఐసి వారు యిన్‌స్పెక్షన్‌కు వచ్చారు. ఒకటి రెండు నెలల్లో కన్సెంట్ యిచ్చే అవకాశం వుంది. భీమాకు ఫైనాన్షియల్ టై అప్ కొరకు ప్రయత్నం చేస్తున్నాము. సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు రు. 140 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేయడం జరిగింది. సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను రెండు సంవత్సరాల్లో పూర్తి చేసే అవకాశం వుంది. నెట్టెంపాడు, కల్వకుర్తికి వాటర్ ఎలకేషన్స్ లేవు. అందువల్ల స్టేట్ ప్లాన్ నుండే చేయాలి. వాటర్ ఎలకేట్ చేస్తున్నారా అని అడిగారు. కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్‌కు సంబంధించి , ప్రాజెక్ట్‌వైజ్ ఎలకేషన్‌కు సంబంధించి యిస్యూ కొత్త ట్రిబ్యునల్‌కు వెళ్లింది. ట్రిబ్యునల్ వారు వాటర్ ఎలకేట్ చేసిన తరువాత , స్టేట్‌లోని ఆల్ పార్టీస్ వారు కూర్చొని , అందరం మాట్లాడుకున్న తరువాత రిఎలకేట్ చేసే అవకాశం వుందనే విషయం గుర్తు చేస్తున్నాను. ట్రిబ్యునల్ ముందు ఒక యిస్యూ పెట్టుకొని, ఇప్పుడే , యిక్కడే రిఎలకేషన్ గురించి ఆలోచిస్తే రాజకీయ పార్టీల మధ్య, ప్రాంతాల మధ్య ఏకాభిప్రాయం వచ్చే అవకాశం లేదని గుర్తు చేస్తున్నాను. కొత్త ట్రిబ్యునల్ కృష్ణ వాటర్స్‌ను రిడిస్ట్రిబ్యూట్ చేసిన తరువాత నెట్ రిజల్ట్స్‌ను బట్టి మనం ప్రాంతాలవారీగా రిఎలకేషన్ చేసుకునే

అవకాశం వుంటుంది. తప్పకుండా అప్పుడు కల్వకుర్తికి, నెట్టెంపాడ్‌కు వాటర్ ఎలకేట్ చేసే అవకాశం వుంటుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. చివరిగా చిన్నారెడ్డిగారు ఒక విషయం అడిగారు. ఎయంఆర్ ప్రాజెక్టు విషయంలో చేసిన విధంగా జిల్లా ప్రజాప్రతినిధులతో మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రాజెక్టులకు సంబంధించి కమిటీ వేయవలసిందిగా అడిగారు. మహబూబ్‌నగర్ జిల్లాలో సత్వరమే ఫైనాన్షియల్ టై అప్‌తో ప్రాజెక్టులు పూర్తి చేయాలనే తపన ప్రభుత్వానికి వుంది. త్వరలోనే జిల్లా ప్రజాప్రతినిధులతో కమిటీవేసి వారు ప్రాజెక్టులను సూపర్‌వైజ్ చేసే విధంగా , వారి ఆదేశాలు, సూచనల మేరకు ఫండ్స్ మొబిలైజ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మహబూబ్‌నగర్ జిల్లాను దత్తత తీసుకొని యిప్పటికి ఏడు సంవత్సరాలైంది. ఏడు సంవత్సరాలు పూర్తయినా యిప్పటికి ఒక్క ప్రాజెక్టును చేపట్టిన దాఖలాలు లేవు. చేపడుతున్న పరిస్థితి లేదు. ఇప్పటికైనా పూర్తి చేద్దామనే ఆలోచన వారికిలేదు. ఒకవైపు ఆత్మహత్యలు అయిపోయి,మరొకవైపు ఆకలిచావులు మొదలయినాయి.

మ.2.30

అధ్యక్షా, 14 లక్షల మంది వలస వెళ్లిన పరిస్థితి ఉంది. ఈ విషయాలన్నింటిని ప్రపంచ దృష్టికి తీసుకొని రావడానికి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొని రావడానికిగాను మా శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలతో సహా 210 కి.మీ. మేరకు పాదయాత్రలు చేస్తే, ఇప్పటికీ కూడ ప్రభుత్వం ఖచ్చితంగా ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ ఇవ్వకపోవడానికి నిరశనగా, కనీసం ఒక సి.ఇ.లెవల్ ఆఫీసర్‌ను అక్కడ నియమించే ఏర్పాటు చేసి, ఖచ్చితంగా, రెండు సంవత్సరాల్లోనో, మూడు సంవత్సరాల్లోనో ఈ జిల్లాకు సంబంధించిన నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేస్తామనే నిర్ణయానికి రాకపోవడానికి నిరశనగా మా కాంగ్రెస్ శాసనసభా పక్షం వాకౌట్ చేస్తున్నది.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు షేమ్ షేమ్ అంటూ సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ నోముల నర్సింహయ్య : మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించినదే. ఈ జిల్లాకు సంబంధించిన సమస్యలను వింటే రాళ్లు అయినా నీళ్లు కారుస్తాయి మహబూబ్‌నగర్ జిల్లా పేరు చెపితే. అందుకే ఇది తప్పదు. మంత్రిగారు డబ్బులు లేని మాటలు మాట్లాడుతున్నారు. అటువంటప్పుడు ఈ ప్రాజెక్టులను ఎప్పుడు పూర్తి చేస్తారు? మాటల్లో నీళ్లు కారుతున్నాయి, డబ్బులు మాత్రం రాలడం లేదు . అంటే మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రాజెక్టులను పూర్తి చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదు, అందుకు నిరశిస్తూ, మేము వాకౌట్ చేస్తున్నాం .

(సిపిఐ ఎం పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్): అధ్యక్షా, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి ముఖ్యమంత్రిగారు డిసెంబరు 31, 1995వ తేదీన శంకుస్థాపన చేశారు. 8 సంవత్సరాల కాలం పూర్తయింది. కాని ఒక్క ఇంచు కూడ ముందుకు పోలేదు. ఒక్క గంప మట్టి కూడ బయటకు తీయలేదు. అలాగే నెట్టంపాడు ప్రాజెక్టు పరిస్థితి........

మేడమ్ స్పీకర్ : ప్రొటెస్టు చెపుతానని, స్పీచ్ ఇస్తే ఎట్లా?

డా.ఆర్. రవీంద్రనాథరెడ్డి : 8 సంవత్సరాల తరువాత కూడ అతి త్వరలో, సత్వరంగా రెండు సంవత్సరాల కాలంలో పూర్తి చేస్తామని,అంటే రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పూర్తి చేస్తామనే పద్ధతి ఏదయితే ఉందో ,అవి కేవలం ఎన్నికలు మాటలు తప్ప .......

మేడమ్ స్పీకర్ : నో ఐ విల్ నాట్ అలౌ.

డా.ఎన్. జనార్దన రెడ్డి: అధ్యక్షా, మా జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల విషయం గురించి రాజశేఖర్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగారు దత్తత తీసుకున్న మహబూబ్‌నగర్ జిల్లాను నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నదని చెప్పారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ విషయమై మొట్టమొదట ఇన్‌వెస్టిగేషన్ చేసినపుడు 13 లిఫ్ట్స్ పెట్టవలసి వస్తుందని తేల్చారు. .....

మేడమ్ స్పీకర్ : దానిని సంబంధిత మినిస్టర్‌గారు చెపుతారు కదా ! మీరెందుకు?

డా. ఎన్. జనార్దన రెడ్డి : ఒక్క అయిదు నిమిషాలివ్వండి అధ్యక్షా ....

మేడమ్ స్పీకర్ : వాట్ ఈజ్ దిస్?

డా.ఎన్. జనార్ధన్ రెడ్డి : 13 లిఫ్ట్స్ కాకుండా, నల్గొండ జిల్లాలో ఎ.ఎం .ఆర్. ప్రాజెక్టును పుట్టంగండిలో ఏ విధంగా అయితే మూడు లిఫ్ట్స్‌తో త్వరితగతిన పూర్తి చేశారో దానిని మా జిల్లా ఎం .ఎల్.ఏ.లు అంతా చూసి వచ్చే అదే విధంగా ఇక్కడ కూడ మూడు లిఫ్ట్స్‌తో పూర్తి చేయాలని చెప్పి, త్వరితగతిన ఇన్‌వెస్టిగేషన్ పూర్తి చేయించడం జరిగింది. అధ్యక్షా, వాటర్ లేనప్పటికీ కేటాయింపులు చేశారని వారు చెపుతున్నారు.......

మేడమ్ స్పీకర్ : మీరెందుకు చెపుతారండీ, మినిస్టర్ ఫర్ మేజర్ ఇరిగేషన్ ఉన్నారు కదా? Is he not capable.?

(ఈ దశలో శ్రీ కడియం శ్రీహరి, డా.ఎన్. జనార్దన్‌రెడ్డిని కూర్చోవలసిందిగా కోరారు )

డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి : మేడమ్ నేను ప్రొటెస్టు చెప్పలేదు...

మేడమ్ స్పీకర్ : అయిపోయింది, కూర్చోండి.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టుల విషయంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నది. దానికి సంబంధించిన ఇన్‌వెస్టిగేషన్స్ అన్నీ త్వరితగతిన పూర్తి చేస్తున్నాం . ఆ జిల్లాకు సంబంధించిన ప్రజా ప్రతినిధులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ, ఇన్‌వెస్టిగేషన్స్‌లో ఏమైనా మార్పులు చేయాలన్నా, డిజైన్స్‌లో ఏవైన మార్పులు చేయాలన్నా, లేకుంటే ప్రణాళికలో మార్పులు ఏవైనా చేయాలన్నా, వారితో మాట్లాడే చేస్తున్నాం . గౌరవ సభ్యులు చెప్పిన విషయాలన్నింటికి సమాధానం చెప్పడం జరిగింది. వాళ్లు కోరినట్లుగా జిల్లా ప్రజాప్రతినిధులతో ఒక కమిటీని వేయడానికి కూడ మేము సిద్ధంగా ఉన్నాం . వాటర్ ఎలొకేషన్‌కు సంబంధించి, కొత్తగా రేపు ఏర్పాటు చేయబోయే ట్రిబ్యునల్ ఇచ్చే తీర్పు తరువాత విత్ ఇన్ ది రీజియన్స్, విత్ ఇన్ ది డిస్ట్రిక్ట్స్ కు వాటర్ రీ–అలొకేట్ చేసుకొనే అవకాశం ఉందని చాల స్పష్టంగా చెప్పడం జరిగింది. ఏ ప్రాజెక్టులకయితే వాటర్ అలొకేషన్ ఉందో, వాటికి ఫైనాన్షియల్ టై అప్ చేస్తున్నాం . ఉదాహరణకు భీమా లిఫ్ట్

ఇరిగేషన్, కోయిల్‌సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్. అదే విధంగా నేటికయితే వాటర్ అలొకేషన్ లేదో, ఉదాహరణకు కల్వకుర్తి, నెట్టంపాడు , వీటికి స్టేట్ ఫండ్స్ నుండి టేకప్ చేసే ప్రయత్నం చేస్తున్నాం . ఎన్నో సంవత్సరాలుగా వారు ప్రభుత్వంలో ఉండి, ఈ ప్రాజెక్టులన్నింటిని నిర్లక్ష్యం చేశారు . ఈనాడు ఆర్‌డిఎస్ గాని, జూరాల గాని వీటిన్నింటిని తెలుగుదేశం ప్రభుత్వం పూర్తి చేయడం జరిగింది. అదే రకంగా ఈ నాలుగు ప్రాజెక్టులకు కూడ ఫైనాన్స్ మొబిలైజ్ చేసుకొని, స్టేట్ ఫండ్స్ మొబిలైజ్ చేసుకొని, వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఈ విషయాలన్నీ విని, సంతృప్తి చెంది, రాజకీయం కొరకు మాత్రమే వాళ్లు వాకౌట్ చేసినట్లుగా నేను భావించ వలసి వస్తున్నది. అధికారంలో ఉన్నప్పుడు చిత్తశుద్ధి చూపించకుండా, అధికారంలో లేనప్పుడు మాత్రమే వీటి గురించి గుర్తుకు రావడం చాల విచారకరంగా ఉందని కూడ తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి : నేను ప్రొటెస్టు చెప్పలేదు మేడమ్.

మేడమ్ స్పీకర్ : మీరు ప్రొటెస్టు చెప్పడం లేదు. కూర్చోండి . జనార్ధనరెడ్డిగారు......

డా.ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మా జిల్లా ప్రాజెక్టులు జ్ఞాపకం రాలేదు. ఏనాడు వాళ్లు మా జిల్లా వైపు చూడలేదు. ప్రాజెక్టుల గురించి ఇన్‌వెస్టిగేషన్ చేసిన పాపాన పోలేదు. 1989 నుండి 94 వరకు వాళ్లు అధికారంలో ఉన్నారు. ఆనాడు ఎవరూ జిల్లాను పట్టించుకోలేదు. ప్రాజెక్టుల గురించి ఒక్క మాట అయినా ఎత్తలేదు. పాపులారిటీ గురించి ఈనాడు పాదయాత్రలు చేశారు తప్ప ఇంకొకటి కాదు........

మేడమ్ స్పీకర్ : కూర్చోండి.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : రెండు నిమిషాలు ఇవ్వండి మేడమ్. ఒకవైపు రాజశేఖర్‌రెడ్డిగారు రాయలసీమ ఉద్యమం అంటారు. మరోవైపు ఈనాడు వాళ్ల కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పేరుతో మరో తెలంగాణా కాంగ్రెస్ అని రాజశేఖర్‌రెడ్డిగారే సృష్టించి, తిరిగి దానిని ఏదో తానే చల్లార్చినట్లుగా, ఊరుకోమని చెప్పినట్లుగా వాళ్లు రాజకీయం చేస్తున్నారు. వాళ్లల్లో ఉన్న గ్రూపు తగాదాలు కప్పిపుచ్చుకోవడానికి, ఈనాడు రాజకీయ దురుద్దేశ్యంతో ఇదంతా చేస్తున్నారు తప్ప, ఇంకొకటి కాదు, మా జిల్లా మీద ప్రేమ ఉండి చెప్పడం లేదు.

## 3. శ్రీకాకుళం జిల్లా హరిశ్చంద్రపురం నియోజకవర్గంలోని కొత్తపల్లి, దండు గోపాలపురం గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నూతన భవనాల ఏర్పాటు గురించి

డా. కోడెల శివప్రసాదరావు : అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా హరిశ్చంద్రపురం నియోజకవర్గంలోని కోటబొమ్మాళి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 1965వ సంవత్సరం నుండి పనిచేస్తున్నది. అదే రకంగా, సంత బొమ్మాలి మండలంలోని దండుగోపాలపురం గ్రామంలో ఇంకొక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 1970 నుండి పనిచేస్తున్నది. ఈ రెండింటి భవనాలు కూడ శిథిలావస్థకు చేరుకున్నాయి. వీటిని రిపేర్ చేయడం కష్టం కాబట్టి పూర్తిగా పగులగొట్టి కొత్త భవనాలను కట్టవలసి ఉంది. ఒక్కొక్క దానికి 23 లక్షల రూ.లతో ప్రపోజల్స్ వచ్చాయి గవర్నమెంట్‌కు. డబ్బులు అందగానే కొత్త భవన నిర్మాణాలు చేపడతామని తమరి ద్వారా గౌ. సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడు : అధ్యక్షా, కోటబొమ్మాళి మండలంలోని కొత్తపల్లి గ్రామ పిహెచ్‌సి, సంతబొమ్మాలి మండలంలోని దండుగోపాలపురం గ్రామంలోని పిహెచ్‌సి భవనాలు పూర్తిగా శిథిలావస్థలో ఉన్నాయి. అవి ఏ నిమిషంలో అయినా పడిపోయి, ప్రమాదం జరిగే పరిస్థితులున్నాయి. అయితే మంత్రిగారు ఈ మధ్యనే కొన్ని భవనాలు మంజూరు చేశారు. అందులో ఈ రెండూ కూడ ఉంటాయని భావించాం కాని, తరువాత చూస్తే వాటిని చేర్చలేదు. కాబట్టి ఇప్పటికైనా ఈ రెండు పిహెచ్‌సిలకు సంబంధించిన భవనాల నిర్మాణాలను అందులో ఇన్‌క్లూడ్ చేసి, ఒక టౌమ్ బౌండ్ పెట్టి వీలైనంత తొందరగా కొత్త భవనాలు సమకూర్చాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అక్కడ అద్దె భవనాలు అయినా తీసుకునే పరిస్థితి లేదు. ఇప్పటికే రెండు మూడుసార్లు పడిపోయి, చాల మంది ప్రమాదానికి గురయ్యారు. కాబట్టి మీ ద్వారా గౌ.మంత్రిగారిని అడుగుతున్నాను కొత్తగా మంజూరు చేసిన భవనాల్లో ఈ రెండింటిని కూడ ఇన్‌క్లూడ్ చేయించి, పనులు చేపట్టాలని.

డా.కోడెల శివప్రసాదరావు : అధ్యక్షా, ఇంతకు ముందే మనవి చేశాను. బిల్డింగ్స్ డైలాపిడేటెడ్ కండిషన్‌లో ఉన్నాయి. ప్రపోజల్స్ వచ్చాయి. నిధుల లభ్యతను బట్టి నిర్మాణం చేపడతామని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

MADAM SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m., tomorrow, the 29th March, 2003.

(Then the House adjourned at 2.39 p.m., to meet at 8.30 a.m., tomorrow i.e., Saturday, the 29th March, 2003)